
పాఠకులకు,ప్రకటనకర్తలకు
శ్రేయోభిలాషులకు
తొలి ఆకాంక్ష
2026
HAPPY NEW YEAR
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
ఆకాంక్ష

తొలి ఆకాంక్ష
TGTEL/25/A1964
akankshanews.com
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :131 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ గురువారం- 01 - జనవరి - 2026

## ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ విస్తరణకు పుతిన్ ఆదేశాలు



- ఉక్రెయిన్‌కు చెందిన భూభాగాన్ని మరింత ఆక్రమించుకోవడానికి చర్యలు చేపట్టింది.
- ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ పెంచమని తమ దేశాధ్యక్షుడు పుతిన్ ఆదేశించినట్లు రష్యా జనరల్ వాలేరి గెరసిమోవ్ వెల్లడించారు.

ఢిల్లి : కొన్ని రోజులుగా ఉక్రెయిన్‌పై భారీగా విరుచుకుపడుతున్న రష్యా తాజాగా ఆ దేశంపై మరిన్ని చర్యలకు ఉపక్రమించింది.

### ‘2026లోనైనా మంచి పాలన అందించండి’

# కేంద్రంపై ఖర్గే వ్యంగ్యాస్త్రాలు

### ఖర్గే న్యూయర్ విమర్శలు- కేంద్రంపై కాంగ్రెస్ అధ్యక్షుడి ఘాటు వ్యాఖ్యలు



ఢిల్లి : కొత్త ఏడాది సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. 2025లో బీజేపీ పాలనలో దేశం అనేక సమస్యలను ఎదుర్కొందని ఆరోపించారు. నూతన సంవత్సరంలోనైనా ప్రజలకు మంచి పాలన అందించాలని కేంద్రానికి సూచించారు. బుధవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఖర్గే, “ 2026లో అందరికీ మంచిగా ఉండాలి. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. వచ్చే ఏడాదిలో ప్రభుత్వాలు నిజమైన మంచి పాలన అందించాలి” అని అన్నారు. అయితే అదే సమయంలో 2025లో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేస్తూ బీజేపీపై విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర వేడుకల ముందు రోజు ఎక్స్ వేదికగా ఖర్గే సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. అందులో ఉపాధి హామీ, ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ఎన్నికల ప్రక్రియ, అంతర్జాతీయ వ్యవహారాలు సహా మొత్తం 14 అంశాలను ప్రస్తావిస్తూ కేంద్రాన్ని విమర్శించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ 2025లో ఉద్యమించిన రెండు ప్రధాన అంశాలు- ఎంఎన్ఆర్ఈజీఏ ఎన్నికల రోల్స్ ప్రత్యేక సవరణ విషయాలను గుర్తు చేశారు.

### ఆ పెయిన్ కిల్లర్ వినియోగంపై కేంద్రం ఆంక్షలు

## 100 ఎంజీకి మించి అమ్మొద్దని ఆదేశాలు

నిమెసులైడ్ అధిక డోసుపై నిషేధం

100 ఎంజీ దాటితే డేంజర్ - కాలేయానికి ముప్పు పొంచి ఉందన్న ఐసీఎంఆర్

తయారీ, అమ్మకాలు బంద్ - తక్షణమే అమల్లోకి వచ్చిన ఆంక్షలు



ఢిల్లి : ప్రముఖ పెయిన్ కిల్లర్ ఔషధం నిమెసులైడ్ తయారీ, విక్రయాలపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. నోటి ద్వారా

## 2025 చివర్లో రాహుల్ గాంధీకి కొత్త చిక్కులు.



ఢిల్లి : ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీకి 2025 నిరాశనే మిగిల్చింది. ఢిల్లీ, బిహార్ ఎన్నికల రూపంలో ఘోరంగా దెబ్బ తిన్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే 2026 అసలైన అగ్నిపరీక్షగా మారబోతోంది. వచ్చే ఏడాది అస్సాం, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఇక్కడ సత్తా చాటడం ఇండియా కూటమికి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకంగా మారింది. కేంద్రంలో మూడో సారి కొద్దిలో గట్టెక్కిన బీజేపీ ఆపై జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని ఫలితాలు నమోదు చేసుకుంటుంటే

## కరీంనగర్ మేయర్ పీఠం మాదే.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు



రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ సహా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల్లో బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

కరీంనగర్ మేయర్ పీఠం మాదే.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ సహా తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల్లో బీజేపీ జెండా ఎగరేయడమే లక్ష్యమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

## స్కిల్స్ యూనివర్సిటీలో వెయ్యి మందికి చేరిన

# శిక్షణ పొందిన విద్యార్థులు

- పీపీపీ విధానంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణ
- రేవంత్ రెడ్డి ఛాన్స్‌లర్‌గా, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వైస్ ఛాన్స్‌లర్‌గా స్కిల్స్ యూనివర్సిటీ
- పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్‌కు ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా



2లో

హైదరాబాద్: హైదరాబాద్‌లోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన విద్యార్థుల సంఖ్య వెయ్యికి చేరుకుంది. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యాన్ని అందించే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి గత ఏడాది ఆగస్టు 1న శంకుస్థాపన చేశారు. ఈ యూనివర్సిటీని పీపీపీ విధానంలో నిర్వహిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛాన్స్‌లర్‌గా, విశ్రాంత ఐఏఎస్ అధికారి సుబ్బారావు వైస్ ఛాన్స్‌లర్‌గా ఉన్నారు.

### అధికారం పోయినా..

## అహంకారం తగ్గలేదు..

- అధికారం పోయినా కొందరు నాయకులకు అహంకారం ఇంకా తగ్గలేదని, విర్రవీగితే సహించేది లేదని రెవెన్యూ, గృహ నిర్మాణ, ఐఅండ్ పీఆర్ శాఖల మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు
- అధికారం పోయినా..అహంకారం తగ్గలేదు..



ఖమ్మం : అధికారం పోయినా కొందరు నాయకులకు అహంకారం ఇంకా తగ్గలేదని, విర్రవీగితే సహించేది లేదని రెవెన్యూ, గృహ నిర్మాణ, ఐఅండ్ పీఆర్ శాఖల మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. తమది కక్ష పూరిత ప్రభుత్వం కాదని అన్నారు. బుధవారం ఖమ్మం వైరా రోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్స్ లో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..గత ప్రభుత్వం కేవలం మాటలతో, ఊహలతో కాలక్షేపం చేసిందని, అనేక అవినీతి మరకలంటించుకుందని దుయ్యబట్టారు.

## పోలవరం'పై జలశక్తిశాఖ ప్రకటన - కేంద్ర నిధుల్లో 99.38% ఖర్చయినట్లు వెల్లడి



పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రకటన విడుదల చేసిన కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ

2014-2025 వరకు రూ.20,658.67 కోట్లు విడుదల చేయగా, అందులో రూ.20,532.38 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడి

అమరావతి : పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల్లో 99.38 శాతం ఖర్చు చేసినట్లు కేంద్ర జలశక్తి శాఖ వెల్లడించింది. కేంద్రం 2014 ఏప్రిల్ 1 నుంచి 2025 అక్టోబరు 31 వరకు రూ.20,658.67 కోట్లు విడుదల చేయగా, అందులో

## కిటకిటలాడుతున్న వనం.. ముందస్తు మొక్కుల్లో మేడారం భక్తులు!



వచ్చే నెల 28 నుంచి మహాజాతర ప్రారంభం

ఇప్పటి నుంచే పోటెత్తుతున్న భక్తులు

ఎత్తుబెల్లం, యాటలతో మొక్కులు తీర్చుకుంటున్న భక్తజనం

రూ.251 కోట్లతో మేడారంలో అభివృద్ధి పనులు

హైదరాబాద్ : ములుగు జిల్లాలోని మేడారం అప్పుడే ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వచ్చే నెల (జనవరి) 28 నుంచి నాలుగు రోజుల పాటు జరిగే సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు ముందే భక్తులు మేడారానికి క్యూ కడుతున్నారు. జాతర సమయంలో ఉండే విపరీతమైన రద్దీని దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా చిన్న పిల్లలు ఉన్నవారు, వృద్ధులు ఇప్పుడే వచ్చి వనదేవతలను దర్శించుకుంటున్నారు. మేడారానికి తరలివస్తున్న భక్తులు తమ బరువుకు

### విద్య, ఐటీ, నైపుణ్యంలో

# ఏపీ దూకుడు



రికార్డు సమయంలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ పూర్తి

అమరావతిలో క్వాంటం వ్యాలీ, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు అడుగులు

రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తున్న ఐటీ శాఖ

4 లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, 1.45 లక్షల మందికి ఉద్యోగాలు

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు.. కేంద్రం ప్రశంసలు

అంతర్జాతీయంగా ఏపీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు

## వ్యాపారితో పోలీసుల ఘర్షణపై సీఎం సీరియస్

# చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశం

- విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించిన సీఎం చంద్రబాబు
- ఇప్పటికే ఎస్ఐను వీఆర్‌కు పంపామని తెలిపిన అధికారులు



వివరాలు 2లో..

అమరావతి : ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో స్థానిక వ్యాపారికి, పోలీసులకు జరిగిన ఘర్షణపై సీఎం చంద్రబాబు విచారణకు ఆదేశించారు. స్థానిక ఎస్ఐ అకారణంగా దాడి చేశారనే వ్యాపారుల ఆరోపణపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. పొదిలి పట్టణంలో ఈ నెల 24వ తేదీన సాయంత్రం 5 గంటల సమయంలో షాప్ వద్ద లారీ నుంచి ఎరువులను అన్ లోడ్ చేసే క్రమంలో వెంటనే లారీని అక్కడ నుంచి తొలగించాలని పోలీసులు కోరిన సందర్భంలో అవినాష్ అనే వ్యాపారికి, పట్టణ ఎస్సై వేమనకు మధ్య వివాదం రేగింది. తరువాత రోజు క్రిస్మస్ పండగ సందర్భంగా రోడ్లపై రద్దీ కారణంగా ట్రాఫిక్ ను క్లియర్ చేసే క్రమంలో ఇరువురి మధ్య ఘర్షణ జరిగింది. ఈ సందర్భంలో తమపై లాఠీతో దాడి చేశారని అవినాష్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు ఎస్సైపై ఆరోపణలు చేశారు. దీనిపై వ్యాపార వర్గాలు తీవ్ర అభ్యంతరం వక్తం చేస్తూ ఆందోళన చేయడంతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాయి. ఘటనపై ప్రాథమిక విచారణ జరిపిన జిల్లా ఎస్పీ ఎస్ఐ వేమనను వీఆర్ కు పంపుతూ 2 రోజుల క్రితం ఆదేశాలు ఇచ్చారు. ఘర్షణకు కారణాలు, పోలీసుల చర్యలు, వ్యాపార వర్గాల ఆందోళనపై హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో సీఎం

### ఏపీలో ముందస్తు పింఛన్ల పండగ.. శ్రీకాకుళంలో

### 9 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల బకాయిలు అందజేత

- నూతన సంవత్సరం సందర్భంగా ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ
- రాష్ట్రవ్యాప్తంగా 63.12 లక్షల మందికి రూ.2,743 కోట్లు విడుదల
- శ్రీకాకుళం జిల్లాలో 9 మందికి రూ.18 లక్షల బకాయిలు అందజేసిన మంత్రి అచ్చెన్న
- పింఛనుదారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు



2లో

## మొదటి పేజీ తరువాయి

## ఏపీలో ముందస్తు పింఛన్ల పండగ.. శ్రీకాకుళంలో 9 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల బకాయిలు అందజేత

అమరావతి : ఏపీలో నూతన సంవత్సర కానుకగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఇవాళ పండుగ వాతావరణంలో జరిగింది. సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన జరిగే ఈ కార్యక్రమం.. రేపు (జనవరి 1వ తేదీ) సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం నుంచే వాలంటీర్లు, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నగదు పంపిణీ చేయగా, మధ్యాహ్నం 12 గంటల సమయానికి రికార్డు స్థాయిలో 87 శాతం పంపిణీ పూర్తయింది. ఈ నెలలో మొత్తం 63.12 లక్షల మంది లబ్ధిదారుల కోసం ప్రభుత్వం రూ.2,743 కోట్లు విడుదల చేసింది. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నందిగం మండలం దీనబంధుపురంలో గతంలో పింఛన్లు నిలిచిపోయిన 9 మందికి కోర్టు ఆదేశాల మేరకు బకాయిలతో సహా పింఛన్లను పునరుద్ధరించారు. నిలిపివేసిన రోజు నుంచి ఇప్పటివరకూ లెక్కించిన మొత్తం రూ.18 లక్షలను మంత్రి అచ్చెన్నాయుడు స్వయంగా ఆ 9 మంది లబ్ధిదారులకు అందజేయడం విశేషం.

పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్న చంద్రబాబు

మరోవైపు ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు పింఛన్ల కోసమే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎక్స్ వేదికగా వెల్లడించారు. పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ కార్యక్రమం తనకు ఎంతో సంత ృప్తిని ఇస్తుందని, కొత్త ఏడాదిలో అందరికీ మంచి జరగాలని సీఎం ఆకాంక్షించారు.

## పోలవరం'పై జలశక్తిశాఖ ప్రకటన కేంద్ర నిధుల్లో 99.38% ఖర్చయినట్లు వెల్లడి

రూ.20,532.38 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. 2025లో మంత్రిత్వశాఖ సాధించిన పురోగతిని వివరిస్తూ విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ ప్రాజెక్టు 2,467.50 మీటర్ల ఎర్త్ కం రాక్‌ఫిల్‌డ్యాం, 1,121.20 మీటర్ల పొడవైన స్పిల్‌వేతో ఉంటుంది. ఉమ్మడి తూర్పుగోదావరి, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, క ృషా? జిల్లాల్లోని 2.91 లక్షల హెక్టార్లకు సాగునీరు అందించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఇంక దీంతోపాటు అనేక ప్రయోజనాలు ఉంటాయి. ఈ పనులకు కేంద్ర ప్రభుత్వం 100% నిధులను సమకూరుస్తోంది. భారత ప్రభుత్వం తరఫున ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులను చేస్తోంది. రివైజ్డ్ కాస్ట్ కమిటీ ఈ ప్రాజెక్టు వ్యయాన్ని ఈఎల్ ం 45.72 మీటర్ల వరకు 2013-14 ధరల ప్రకారం రూ.29,027.95 కోట్లుగా, 2017-18 ధరల ప్రకారం రూ.47,725.74 కోట్లుగా ఆమోదించింది. ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత 2024 జూన్ వరకు నిర్మాణ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.15,605.96 కోట్లు విడుదల చేసింది. 2024 ఆగస్టు 28న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రాజెక్టు వ్యయాన్ని ఈఎల్ ం41.15 మీటర్ల వరకు నీటిని నిల్వ చేసేంత వరకు రూ.30,436.95 కోట్లుగా ఖరారు చేసింది. దాని ప్రకారం కేంద్రం ఇవ్వాల్సిన మిగిలిన గ్రాంట్లు రూ.12,157.53 కోట్ల వరకు ఉంటాయి. కేంద్ర మంత్రివర్గం ఆమోదం మేరకు జలశక్తిశాఖ మొదటిదశ పనుల కోసం 2024-25లో 2 విడతల్లో రూ.5,052.71 కోట్లు విడుదల చేసింది. దీంతో 2014 ఏప్రిల్ 1 నుంచి 2025 అక్టోబరు 31 వరకు మొత్తం రూ.20,658.67 కోట్లు విడుదల చేసినట్లు అయింది.

## స్కిల్స్ యూనివర్సిటీలో వెయ్యి మందికి చేరిన శిక్షణ పొందిన విద్యార్థులు

ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీని పర్యవేక్షిస్తోంది. పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డుకు ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో తాత్కాలిక క్యాంపస్ నిర్వహిస్తున్నారు. లాజిస్టిక్స్, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, ఫార్మా, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో స్వల్పకాలిక, సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. మైక్రోసాఫ్ట్, రెడ్డీస్ ల్యాబ్స్, ఏఐజీ, అపోలో ఆసుపత్రులు, జీఎంఆర్ కార్గో వంటి సంస్థలు యూనివర్సిటీలో భాగస్వామ్యమయ్యాయి.

### కిటకిటలాడుతున్న వనం.. ముందస్తు మొక్కుల్లో మేడారం భక్తులు!

తూగేలా 'బంగారం' (బెల్లం) తూచి గద్దెల వద్ద సమర్పిస్తున్నారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లులకు ఎదుర్కోళు ,, యాట మొక్కులతో తమ భక్తిని చాటుకుంటున్నారు. మేడారంతో పాటు చుట్టుపక్కల 40 కిలోమీటర్ల మేర ఉండే ప్రతి చెట్టు, పుట్టను అమ్మవార్ల ప్రతిరూపంగా భావించడం ఇక్కడి విశేషం. జాతర సమయంలో అడవిలోని వన్యప్రాణులు భక్తులకు ఎలాంటి హాని చేయవనేది తరతరాలుగా వస్తున్న నమ్మకం. ఈసారి జాతరను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.251 కోట్లతో భారీ అభివ ృద్ధి పనులు చేపట్టింది. గద్దెల ఆధునికీకరణ, విశాలమైన క్యూలైన్లు, రాతి కట్టడాలు, రహదారుల విస్తరణతో మేడారం సరికొత్తగా కనిపిస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తలస్నానాల కోసం జంపన్న వాగు వద్ద కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర సమయంలో మేడారం చుట్టుపక్కల ఉన్న ఊరట్టం, కన్నెపల్లి, నార్లాపూర్ వంటి గ్రామాలన్నీ కలిసి ఒక పెద్ద పట్టణంగా మారిపోతున్నాయి. ఇప్పటికే అక్కడ హోటళ్లు, బిర్యానీ సెంటర్లు వెలిశాయి. ఎడ్లబండ్ల నుంచి హెలికాప్టర్ సేవల వరకు, సామాన్యుల వినోదం నుంచి విలాసవంతమైన వస్తువుల వరకు అన్నీ మేడారంలో అందుబాటులోకి వస్తున్నాయి.

## ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ విస్తరణకు పుతిన్ ఆదేశాలు

ఉక్రెయిన్‌కు చెందిన భూభాగాన్ని మరింత ఆక్రమించుకోవడానికి చర్యలు చేపట్టింది. వచ్చే ఏడాదిలో ఉక్రెయిన్‌లో బఫర్ జోన్ పెంచమని తమ దేశాధ్యక్షుడు పుతిన్ ఆదేశించినట్లు రష్యా జనరల్ వాలేరి గెరసిమోవ్ వెల్లడించారు. దీంతో రష్యా దళాలు సుమీ, ఖర్కీవ్ ప్రాంతాల్లోని గ్రామాలను ఆక్రమించుకుంటూ మరింత ముందుకుసాగడానికి ప్రయత్నిస్తున్నాయన్నారు. ఇటీవల పుతిన్ ఇంటిపై డ్రోన్లతో దాడికి ఉక్రెయిన్ ప్రయత్నించిన వేళ ఈ ఆదేశాలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. కాగా రష్యా జనరల్ వాలేరి గెరసిమోవ్ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. సరిహద్దుల్లో ఉక్రెయిన్ చొరబాట్లకు అవకాశం ఉండటంతో సరిహద్దుల వెంబడి 'భద్రతా బఫర్ జోన్'ను ఏర్పాటుచేయాలని గతంలో పుతిన్ తమ సైన్యాన్ని ఆదేశించారు. కానీ ఆ జోన్ ఎక్కడివరకు ఉంటుందనే విషయంపై అధికారులకు స్పష్టతనివ్వలేదు. అనంతరం ఉక్రెయిన్ ఈశాన్య సుమీ ప్రాంతంలోని నాలుగు సరిహద్దు గ్రామాలను మాస్కో సీజ్ చేసింది. తాజాగా ఇచ్చిన ఆదేశాల్లో సరిహద్దుల్లోని బఫర్ జోన్‌లను మరింత విస్తరించాలని పుతిన్ సూచించడం గమనార్హం. మరోవైపు ఇరుదేశాల మధ్య శాంతిఒప్పంద చర్చలు జరుగుతున్నా కీవ్-మాస్కో దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇటీవల ఉక్రెయిన్ మొత్తం 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను రష్యాపై ప్రయోగించినట్లు ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి లవ్రోవ్ తెలిపారు.

## కరీంనగర్ మేయర్ పీఠం మాదే.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

కరీంనగర్ మేయర్ పీఠాన్ని తప్పకుండా కైవసం చేసుకుంటామని మా వ్యక్తం చేశారు. ఇవాళ పట్టణంలోని త్రిధా హోటల్‌లో కరీంనగర్ కార్పొరేషన్‌తో పాటు హుజూరాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లోని పట్టణ, జోన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. టికెట్ల విషయంలో పైరవీలు, మొహమాటాలకు తావు లేదని తేల్చి చెప్పారు. సర్వే రిపోర్టుల ఆధారంగా గెలుపు అవకాశం ఉన్న వారికే పార్టీ టికెట్లు కేటాయిస్తుందని తెలిపారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ములాఖత్ బట్టబయలైంది: ఏలేటీ మహేశ్వర్ రెడ్డి

మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ కోసం తనకు లేదా కుటుంబ సభ్యులకు ఫోన్లు చేయవద్దని.. ఒత్తిడి తెస్తే టికెట్లు రావని బండి సంజయ్ హెచ్చరించారు. టికెట్ రాని వారికి పార్టీ లేదా నామినేటెడ్ పదవుల్లో సర్దుబాటు చేస్తామని, ఎక్కువ నామినేటెడ్ పోస్టులు దక్కేలా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో గొడవలు చేసే నాయకులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా అధ్యక్షులకు సూచించారు.తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే రాబోతుందని అన్నారు. బీజేపీ గెలుపు, ప్రయోజనాలే తమకు ముఖ్యమని, బ్లాక్ మెయిల్‌కు లొంగనని పేర్కొన్నారు.

## అధికారం పోయినా..అహంకారం తగ్గలేదు..

నాయకులు ప్రజలకు దూరం కావొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకూ వివరించాలని సూచించారు. 2026 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ములాఖత్ బట్టబయలైంది: ఏలేటీ మహేశ్వర్ రెడ్డి

అభివ ృద్ధిలో కొత్త పుంతలు

కేంద్రం సాయం లేకున్నా, రాష్ట్ర ప్రభుత్వమే రూ. 22,500 కోట్లతో ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తుందని మంత్రి తెలిపారు. పాలేరుకు తొలి విడతలో 3,500 ఇళ్లు కేటాయించామని, గత 20 ఏళ్లలో జరగని అభివ ృద్ధిని ఈ రెండేళ్లలో ప్రతి గ్రామంలో కంటికి కట్టినట్లు చూపించామన్నారు. సీసీ రోడ్లు, డ్రైన్లు, బీటీ రోడ్లు, అగ్రికల్చర్ కనెక్షన్లతో గ్రామాలను అభివ ృద్ధి పథంలో నడిపిస్తున్నామని, దేశ చరిత్రలోనే తొలిసారి సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదవాడి ప్రభుత్వంగా గుర్తింపు పొందామని వివరించారు.

కరీంనగర్ మేయర్ పీఠం మాదే.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

ఈ విజయం.. ప్రజా ప్రభుత్వానికి మద్దతు

పాలేరు నియోజకవర్గంలోని 134 పంచాయతీల్లో సుమారు 70 శాతం కాంగ్రెస్ మద్దతుదారులు

## వ్యాపారితో పోలీసుల ఘర్షణపై సీఎం సీరియస్ - చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఆదేశం

### మొదటి పేజీ తరువాయి

సదరు పోలీసు సబ్ ఇన్ స్పెక్టర్ కు ముందుగా ఛార్జ్ మెమో ఇచ్చి వివరణ తీసుకున్నామని, ప్రాథమిక నివేదిక ఆధారంగా ఎస్సై వేమనను వీఆర్ కు పంపామని డీజీపీ వివరించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని సాధారణ ప్రజల పట్ల వ్యవహరించే విషయంలో జాగ్రత్తగా ఉండాలని సీఎం సూచించారు. పొదిలి ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించారు. ప్రజలు, వ్యాపారుల గౌరవానికి భంగం కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యాపారులు, ఆర్యవైశ్యులు ఆందోళన: అనం యాదాల అవినాష్, కోటేశ్వరరావులను పొదిలి ఎస్సై వేమన కొట్టడాన్ని నిరసిస్తూ సోమవారం వ్యాపారులు, ఆర్యవైశ్యులు ఆందోళన చేపట్టిన విషయం విధితమే. మధ్యాహ్నం వరకు దుకాణాలు మూసివేశారు. ముందుగా అమ్మవారిశాల వద్ద ఉన్న గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. అక్కడి నుంచి చిన్నబస్టాండ్, పెద్దబస్టాండ్



వరకు ర్యాలీ తీశారు. తరం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ షాహీదాబేగంకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అనంతరం ఒంగోలు వెళ్లి జిల్లా ఉన్నతాధికారులకు ఎస్సైపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బి. సుబ్బారావు, జి.సి. సుబ్బారావు, జి. భాస్కర్, మధుసూ దనరావు, పలు మండలాల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. బాధితులకు హోం మంత్రి అనిత పరామర్శ: యాదాల కోటేశ్వరరావు, అవినాష్ లను సోమవారం మంత్రి అనిత ఫోన్ లో పరామర్శించారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డి. రాకేష్ విజయవాడ నుంచి పొదిలి వచ్చి సంఘటన ఎలా జరిగిందని బాధిత కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చరవాణిలో మంత్రి అనిత కోటేశ్వర రావు, రాకేష్ తో మాట్లాడారు. కుటుంబాలకు అన్నివిధాల ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. వారి వెంట స్థానిక ఆర్య వైశ్య సంఘం నాయకులు జి. భాస్కర్, మధుసూదనరావు, సత్యం, వ్యాపారులు, స్థానికులు తదితరులు ఉన్నారు.

## విద్య, ఐటీ, నైపుణ్యంలో ఏపీ దూకుడు

### మొదటి పేజీ తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో ఈ మూడు కీలక శాఖల్లో అమలు చేస్తున్న సంస్కరణలు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నాయి. ఒకవైపు విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూనే, మరోవైపు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు రాష్ట్ర విద్యావ్యవస్థను దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మంత్రి లోకేశ్ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఐదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ, కేవలం 150 రోజుల రికార్డు సమయంలో 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తిచేశారు. పైరవీలకు తావులేకుండా 'టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్' ద్వారా పారదర్శకంగా బదిలీలు చేపట్టారు. విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేందుకు 'నో బ్యాగ్ డే', క్రీడలు, జీవన నైపుణ్యాలపై దృష్టి సారించారు. ఉపాధ్యాయులపై భారం మోపిన 45 యాప్‌లను తొలగించి, ఒకే యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న 'లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్' (రాజూస్తా) వంటి కార్యక్రమాలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సైతం ప్రశంసలు కురిపించారు. వీటితో పాటు, రాజకీయాలకు అతీతంగా విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర' పేరుతో విద్యా కిట్లను అందించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్‌లో భారీ పెట్టుబడులు ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతోంది. అమరావతిలో 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుకు శ్రీకారం చుట్టగా, దీని కోసం క్వాంటం కంప్యూటింగ్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. టీసీఎస్, కాగ్నిజెంట్, డైకిన్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చాయి. ముఖ్యంగా, రూ.87,520 కోట్ల భారీ పెట్టుబడితో రైడెన్ ఇన్ఫోటెక్ (గూగుల్) డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఏడాది జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఏకంగా రూ.1.22 లక్షల కోట్ల విలువైన 52 అవగాహన ఒప్పందాలు (వీశీఖ) కుదిరాయి. దీని ద్వారా 2.32 లక్షల మందికి ఉపాధి లభించనుందని అంచనా. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన విద్యా, ఐటీ రంగాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దేందుకు నైపుణ్యాభివృద్ధి శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ ఏడాది 4.10 లక్షల మంది యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇవ్వగా, వారిలో 1.45 లక్షల మందికి ఉద్యోగాలు



లభించాయి. రాష్ట్రవ్యాప్తంగా 1,483 జాబ్ మేళాలు నిర్వహించి 99,665 ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు పెంచేందుకు ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఏవీజూస్తా) ద్వారా జర్మనీ, జపాన్ వంటి దేశాలకు నర్సులు, ఇంజనీర్లను పంపే కార్యక్రమాలు విజయవంతంగా అమలవుతున్నాయి. ఐటీఐలు, పాలిటెక్నిక్‌లను ఆధునికీకరించి పరిశ్రమలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. అభ్యర్థుల నుంచి ఉపాధి కల్పన వరకు అన్ని సేవలను ఒకేచోట అందించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఏఐ-ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది.

## '2026లోనైనా మంచి పాలన అందించండి'- కేంద్రంపై ఖర్గే వ్యంగ్యాస్త్రాలు

### మొదటి పేజీ తరువాయి

కోట్లాది పేదల జీవనాధారానికి దెబ్బ!

దేశంలో పేదల పని చేసే హక్కును, ప్రజల ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం లాక్కుంటోందని ఖర్గే ఆరోపించారు. ఎంఎన్ఆర్ఈజీఏను రద్దు చేసి కొత్త చట్టం తీసుకురావడం ద్వారా కోట్లాది పేదల జీవనాధారాన్ని దెబ్బతీశారని అన్నారు. అలాగే సరైన సన్నాహాలు లేకుండా, బూత్ లెవల్ అధికారులకు శిక్షణ ఇవ్వకుండా చేపట్టిన ఎలక్టోరల్ రోల్స్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వల్ల లక్షలాది మందికి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని విమర్శించారు.

### రాష్ట్రాలపై భారం

ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వికసిత్ భారత్ %--% గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం, 2025పై కూడా ఖర్గే అభ్యంతరం తెలిపారు. ఈ చట్టం ద్వారా ఉపాధి హామీ రోజులు 100 నుంచి 125కి పెంచినప్పటికీ, మహాత్మా గాంధీ పేరు తొలగించడం, కేంద్ర- రాష్ట్రాల మధ్య 60:40 నిధుల భాగస్వామ్యం పెట్టడం రాష్ట్రాలపై భారం పెంచుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది.

### 1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం



ఆర్థిక అంశాలపై కూడా ఖర్గే తీవ్రంగా స్పందించారు. రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే చరిత్రలో తొలిసారిగా 91 మార్కును తాకిందని గుర్తు చేశారు. రూపాయిని నిలబెట్టేందుకు ఆర్బీఐ 32 బిలియన్ డాలర్లు విక్రయించినా ప్రయోజనం లేకపోయిందని అన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయని, టాప్ 1 శాతం ప్రజల వద్ద దేశ సంపదలో 40 శాతం కేంద్రీక ృతమైందని పేర్కొన్నారు. యువ నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరిందని, పేపర్ లీక్ మాఫియా ఇంకా కొనసాగుతూనే ఉందని విమర్శించారు.

### ప్రధాని మోదీ మౌనమెందుకు?

అంతర్జాతీయ అంశాలపై కూడా ప్రధాని మోదీపై ఖర్గే పరోక్షంగా వ్యంగ్యాస్త్రాలు వేశారు. భారత్- పాకిస్థాన్ ఉద్రిక్తతల సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్యవర్తిత్వం చేశానని పలుమార్లు చెప్పారని, తాజాగా చైనా కూడా అలాంటి ప్రకటనలు చేస్తోందని గుర్తు చేశారు. ఈ విషయాలపై ప్రధాని మోదీ మౌనం పాటిస్తున్నారని విమర్శించారు. మణిపూర్ పరిస్థితి, ద్రవ్యోల్బణం, జీఎస్టీ, దళితులు, గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు, ఢిల్లీతో పాటు ఉత్తర భారతంలో వాయు కాలుష్యం, పర్యావరణ నాశనం వంటి అంశాలను కూడా ఖర్గే తన ఎక్స్ పోస్టులో ప్రస్తావించారు. "2025లో కూడా బీజేపీ దోపిడీ, అవినీతి, చెడు పాలన దేశ ప్రజలపై భారంగా నిలిచాయి"అని వ్యాఖ్యానించారు.

### స్పష్టమైన సంస్కరణల ఫలితం: బీజేపీ

అయితే ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ స్పందించింది. భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి మాట్లాడుతూ, "భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది నినాదాలతో కాదు, మోదీ ప్రభుత్వం చేపట్టిన స్పష్టమైన సంస్కరణల ఫలితం. కాంగ్రెస్ పాలనలో విధాన స్థబ్దత ఉంటే, మోదీ ప్రభుత్వం విధాన అమలుతో ఫలితాలు చూపింది" అని ఖర్గే ఆరోపణలను తిప్పికొట్టారు.

## 2025 చివర్లో రాహుల్ గాంధీకి కొత్త చిక్కులు.

### మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ మాత్రం ఓటములు మూటగట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో కొత్త ఏడాది హస్తం పార్టీకి అసలైన సవాలుగా మారనుందనే చర్చ రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతోంది. ఇక ఇదిలా ఉంటే ఇండియా కూటమి విషయంలో కొత్త అనుమానాలు చర్చనీయాశంగా మారాయి. వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న తమిళనాడులో కూటమిగా ఉన్న కాంగ్రెస్, అధికార డీఎంకే మధ్య కాంగ్రెస్ కీలక నేత ట్వీట్ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారం 2025 ముంగింపు వేళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి రాబోయే కొత్త ఏడాదిలో కొత్త సమస్యలు తీసుకురాబోతోందా అనే టాక్ గుప్పుమంటోంది

ఈసారి గణతంత్ర వేడుకల వెరీ స్పెషల్.. ఫస్ట్ టైమ్ 'యానిమల్ కంటింజెంట్'

కాంగ్రెస్ వర్సెస్ డీఎంకే:

తమిళనాడులో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు డీఎంకే ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో తమిళనాడు రుణాల అంశంపై కాంగ్రెస్ పార్టీ డేటా యూనిట్ చీఫ్ ప్రవీణ్ చక్రవర్తి చేసిన ఓ ట్వీట్ ఇరు పార్టీల మధ్య రచ్చ రేపింది. ప్రవీణ్ చక్రవర్తి తన ఎక్స్ (ట్విట్టర్)లో చేసిన పోస్టులో తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల అప్పులను పోల్చారు. తమిళనాడుకే దేశంలో అత్యధిక పెండింగ్ అప్పులు ఉన్నాయని, అధిక వడ్డీ భారం, అధిక అప్పు జీడీపీ నిష్పత్తి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆందోళనకరంగా మార్చిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు కాంగ్రెస్ మధ్య కొత్త రాజకీయ దుమారానికి దారితీశాయి. ప్రవీణ్ చక్రవర్తిపై చర్యలు తీసుకోవాలంటూ డీఎంకే నేతలు రాహుల్ గాంధీని డిమాండ్ చేస్తున్నారు. ప్రవీణ్ చక్రవర్తి చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో రాజకీయంగా పట్టు సాధించాలని చూస్తున్న బీజేపీకి అవకాశం కల్పిస్తున్నాయని డీఎంకే ఎటాక్ చేస్తోంది. వెంటనే ప్రవీణ్ చక్రవర్తిపై చర్యలు తీసుకోవాలని కామెంట్స్ చేస్తున్నారు. అయితే డీఎంకే డిమాండ్?పై కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాగూర్ అంతే స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు. 'కూటమి భాగస్వాములు కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎలా నిర్వహించాలో ఆదేశించడం ఎప్పటి నుంచి మొదలుపెట్టారు? ఇలాంటి బహిరంగ వ్యాఖ్యలను వారి పార్టీల విషయాల్లో వారు అంగీకరిస్తారా?' అంటూ డీఎంకేపై రివర్స్ ఎటాక్ చేశారు. దీంతో ఇండియా కూటమిలోని ఇరుపార్టీల మధ్య డైలాగ్ వార్ ఇయర్ ఎండింగ్?లో పొలిటికల్ క్రాకర్స్ కు కేరాఫ్ గా మారింది. ఇరు పార్టీల వ్యవహారంపై బీజేపీ ప్రతినిధి సీఆర్ కేశవన్ స్పందిస్తూ తమిళనాడులో డీఎంకే%--%కాంగ్రెస్ ఇండీ కూటమి పూర్తిగా చీలిపోయిందని రోజురోజుకీ కూలిపోతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం దిశగా ఈ కూటమి వెళ్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేత ట్వీట్ తో చెలరేగిన ఈ వివాదం తమిళ రాజకీయాల్లో ఏ మలుపుకు తీసుకువెళ్తుందో చూడాలి.

2026 : నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికిన ఆక్లాండ్

రాహుల్ కు మహారాష్ట్ర సవాల్:

తమిళనాడులో ఇండియా కూటమి వ్యవహారం ఇలా ఉంటే మహారాష్ట్రలో తీరు మరింత రసవత్తరంగా మారింది. మహారాష్ట్రలో జరుగుతున్న లోకల్ బాడీ ఎన్నికల వేళ ఇండియా కూటమిలో చిత్రవిచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. ఇండియా కూటమిలో కీలకంగా ఉన్న ఉద్ధవ్ థాక్రే ఇటీవల తన సోదోరుడు రాజ్ థాక్రేతో మళ్లీ కలిసిపోయారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత థాక్రే సోదరులు మళ్లీ ఏకం కావడం మరాఠ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇండియా కూటమిలో కూలంగా ఉన్న శరద్ పవార్ మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మళ్లీ కలిసిపోయారు. శరద్ పవార్-అజిత్ పవార్ నాయకత్వాల్లోని ఎన్‌సీపీ (ఎస్పీ)-ఎన్‌సీపీ పార్టీలు పింప్రీ-చించ్వాడ్ ఎన్నికల బరిలోకి దిగనున్నాయి. ఈ విషయాన్ని మహారాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి అజిత్ పవార్ వెల్లడించారు. ఈ కొత్త కూటమికి తన బాబాయ్ శరద్ పవార్ నాయకత్వం వహిస్తారని పేర్కొన్నారు. అయితే మహారాష్ట్రలో ఇండియా కూటమిలో కీలకంగా ఉన్న ఉద్ధవ్ థాక్రే, అజిత్ పవార్ లు తిరిగి తమ కుటుంబ సభ్యులతో కలిసిపోవడం రాజకీయ వర్గాల్లో కొత్త చర్చలకు దారి తీస్తోంది. వీరి కలయికతో సానుకూల ఫలితాలు వస్తే వీరు ఇండియా కూటమిలోనే కొనసాగుతారా లేక ఇక్కడితో స్వస్తి పలికి తమ దారులు తాము వెతుక్కుంటారా అనేది సస్పెన్స్ గా మారింది. ఇప్పటికే ఆమ్ ఆద్మీ ఇండియా కూటమికి రామ్ రామ్ చెప్పింది. యూపీలో అఖిలేశ్ యాదవ్ ఇండియా కూటమితో పూర్తి స్థాయిలో కలిసిపోవడం లేదనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ఇండియా కూటమి బలంగా ఉండాలంటే 2026 రాహుల్ గాంధీకి అగ్నిపరీక్షగా మారిందని ఓ వైపు కూటమిని నిలబెట్టుకుంటూనే కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు చక్కదిద్దుకోవాలనే టాక్ వినిపిస్తోంది.

## ఆ పెయిన్ కిల్లర్ వినియోగంపై కేంద్రం ఆంక్షలు- 100 ఎంజీకి మించి అమ్మొద్దని ఆదేశాలు

### మొదటి పేజీ తరువాయి

ఎంజీకి మించి డోసు ఉండే ఔషధాల తయారీ, విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటి నుంచి 100 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ డోసు ఉన్న నిమెసులైడ్ మాత్రలను అమ్మకూడదని వాటిని తయారు చేయకూడదని స్పష్టం చేసింది. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని, ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940లోని సెక్షన్ 26%ూ% ప్రకారం ప్రభుత్వం ఈ అధికారిక నిర?యం తీసుకుంది.

ఎందుకీ ఆకస్మిక నిర?యం?

నిమెసులైడ్ అనేది ఒక నాన్ స్టెరాయిడ్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్ లాంటిది. ఇది సాధారణంగా నొప్పిని, వాపును తగ్గించడానికి వాడుతుంటారు. అయితే, 100 ఎంజీ కంటే ఎక్కువ మోతాదులో దీనిని తీసుకుంటే మనుషుల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం కలిగే అవకాశం ఉంది. దీనివల్ల సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఎక్కువని పరిశోధనల్లో తేలింది. ముఖ్యంగా దీని అధిక డోసు వల్ల కాలేయం దెబ్బతింటుందని నిపుణులు ఎప్పటి నుంచో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పెయిన్ కిల్లర్‌కు బదులుగా మార్కెట్లో ఇతర సురక్షితమైన ప్రత్యామ్నాయ



మందులు అందుబాటులో ఉన్నాయి. రోగుల ప్రాణాలతో రిస్క్ చేయడం ఇష్టంలేకే కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర?యం తీసుకుంది.

ఐసీఎంఆర్ నివేదికే ప్రామాణికం

భారత వైద్య పరిశోధన మండలి చేసిన సిఫార్సుల మేరకే కేంద్రం ప్రభుత్వం ఈ కఠిన నిర?యం తీసుకుంది. ఈ అంశంపై డ్రగ్స్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డు (డీటీఏబీ)తో కేంద్రం సుదీర్ఘంగా చర్చించింది. అధిక డోసు వల్ల కలిగే అనర్థాలను బోర్డు వివరించింది. కేంద్ర ప్రభుత్వం ఈ వాదనలతో ఏకీభవించింది. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా నిషేధం విధించడమే సరైన మార్గమని భావించింది.

ఫార్మా కంపెనీలకు షాక్

కేంద్ర ప్రభుత్వ తాజా ఆదేశాలతో దేశంలోని వివిధ ఔషధ తయారీ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. ఇప్పటివరకు మార్కెట్లోకి విడుదల చేసిన 100 ఎంజీ కంటే ఎక్కువ డోసు ఉన్న నిమెసులైడ్ మందులను వెంటనే వెనక్కి రప్పించాల్సి ఉంటుంది. మెడికల్ షాపుల నుంచి ఆ స్టాక్‌ను రీకాల్ చేయనున్నారు. ఫార్మా కంపెనీలు వెంటనే తమ ఉత్పత్తిని నిలిపివేయాలని స్పష్టమైన ఆదేశాలు అందాయి.

లో-డోసుపై నిషేధం లేదు

అయితే, ఇక్కడ ప్రజలు ఒక విషయాన్ని గమనించాలి. కేవలం 100 ఎంజీ కంటే ఎక్కువ డోసు ఉన్న మందులపైనే ఈ నిషేధం వర్తిస్తుంది. 100 ఎంజీ లేదా అంతకంటే తక్కువ డోసు ఉన్న నిమెసులైడ్ మందులు మాత్రం యథావిధిగా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. వాటిపై ఎలాంటి నిషేధం లేదు.

గతంలోనూ నిషేధం

కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నిర?యాలు తీసుకోవడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ప్రజారోగ్యానికి హాని కలిగించే అనేక ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్?డీసీ) మందులను నిషేధించింది. ఇప్పుడు నిమెసులైడ్ వంతు వచ్చింది. కాబట్టి, ఇకపై మీరు పెయిన్ కిల్లర్ తీసుకునేటప్పుడు అది ఎన్ని మిల్లీగ్రాములు ఉందో ఒక్కసారి చూసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. వైద్యుల సలహా లేకుండా అధిక మోతాదులో మందులు వాడటం ప్రమాదకరమని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.

# సంపాదకీయం

## మరో పదేళ్లకు నిశ్శబ్ద విప్లవానికి విజయమేనా

వాస్తవాలకూ భావాలకూ మధ్య సంబంధం ఎప్పుడూ సంక్లిష్టమైనదే. ఏదో కారణంతో ఎప్పుడో ఒకప్పుడు ఏర్పరచుకున్న భావాలను ఒకపట్టాన మార్చుకోలేం. వాస్తవాలు మారినప్పుడు వాటి ఆధారంగా ఏర్పడిన భావాలూ మారాలి. అదంత తేలికకాదనే సంగతి ఏ సమాజ చరిత్రను చూసినా అర్థమవుతుంది. భౌతిక, జీవ, రసాయన విజ్ఞానాల విషయంలో భావాలను మార్చుకోటానికి అందరమూ సంసిద్ధంగానే ఉంటాం. సామాజిక వాస్తవాల దగ్గరికి వచ్చేటప్పటికి అంతటి సంసిద్ధతను వ్యక్తంచేయలేం. అసలు కొన్ని సామాజిక వాస్తవాలను అంగీకరించటానికి కూడా మనం ఇష్టపడం. ప్రతిభ అనేది పూర్తిగా పుట్టుకతో రాదనీ దానికీ మనం అనుభవించే సామాజిక హెూదాలకూ, లభ్యమయ్యే వెసులుబాట్లకూ సంబంధం ఉందంటే.. కాదని చెప్పేందుకు ఆధునిక, సనాతన సిద్ధాంతాలు చాలా ఉన్నాయి. సమాజ కట్టుబాట్ల కారణంగా కొన్ని సామాజిక వర్గాలు వివిధ రంగాల్లో వెనుకబడి ఉన్నాయన్న విషయాన్ని అంగీకరించని పరిస్థితి నిన్నమొన్నటివరకూ ఉండేది. అట్లాగే కొన్ని సామాజిక వర్గాలు ఇటీవల గణనీయంగానే ముందంజ వేస్తున్నాయంటే కాదని వాదించే పరిస్థితీ ఉంది. మారుతున్న సామాజిక వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని భావాలను సరిచూసుకోవటమూ, సరిదిద్దుకోవటమూ ఎంతో సంఘర్షణతో కూడుకున్నది. కష్టమైనా, నష్టమైనా ఆ సంఘర్షణను ఎల్లకాలమూ వాయిదా వేయలేం. మారుతున్న సామాజిక వాస్తవాలు ఏదోరూపంలో బలంగా ముందుకు తోసుకువస్తూనే ఉంటాయి. అవి పెట్టే రాపిడితో పాతకాలం నాటి వాస్తవాల ఆధారంగా ఏర్పరచుకున్న భావాలను మార్చుకోక తప్పనిసరి పరిస్థితీ ఎదురవుతుంది. ఉన్నత విద్యారంగంలో అగ్రకులాలు అగ్రభాగాన ఉన్నారంటే ఎవ్వరికీ సందేహం రాదు. మన సామాజిక వాస్తవం అలాంటిది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచీ 2011%-%12 సంవత్సరం వరకూ ఇదే పరిస్థితి ఉంది. జనాభాలో పావువంతుకు కాస్త అటుఇటుగా ఉండే అగ్రకులాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యారంగంలో 57.1శాతం ఆనాటికి ఉన్నారు. ఆ తర్వాత పరిస్థితి మారింది. 2022%-%2023 సంవత్సరానికి వచ్చేటప్పటికీ మార్పు కొట్టొచ్చినట్లుగా కనపడింది. 2011%-%12 నాటికి ఉన్నత విద్యారంగంలో 42.9 శాతం మాత్రమే ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సంఖ్య 2022%-%23కు వచ్చేసరికి 60.9 శాతానికి చేరింది. దీనికి భిన్నంగా మరో విచిత్రం కూడా జరుగుతోంది. ఉన్నత విద్యారంగంలో అగ్రకుల (ఓసీలు) విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఇదొక నమ్మలేని నిజం! 2011%-%12 పోల్చితే ఆ తర్వాత 13 ఏళ్లల్లో ఉన్నత విద్యారంగం బాగా విస్తరించింది. ఈ విస్తరణతో ఓసీ విద్యార్థుల సంఖ్య మొత్తంగా ఎంతోకొంత పెరగాలి. కానీ ఆ కాలంలో 11 లక్షల మంది ఓసీ విద్యార్థులు తగ్గారు. 2010%-%11లో 1.83 కోట్ల ఓసీ విద్యార్థులు ఉన్నత విద్యారంగంలో ఉంటే 2022%-%23 నాటికి ఆ సంఖ్య 1.72 కోట్లకు పడిపోయింది. ఓసీలకు మాత్రమే లబ్ధి చేకూర్చటానికి తీసుకువచ్చిన 10శాతం ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లు కూడా ఈ తరుగుదలను ఆపలేకపోయాయి. ఉన్నత విద్యారంగంలో మార్పులు ఆషామాషీవి కావు. సమాజంలో మారుతున్న బలాబలాలకు ఉన్నత విద్యారంగం ఎప్పుడూ బలమైన సూచికగానే ఉంటుంది. విద్యారంగానికి తోడు ఉద్యోగ రంగంలో కూడా సామాజికవర్గాల వారీ ఖచ్చితమైన గణాంకాలు సేకరించినప్పుడు ఇప్పటికే వచ్చిన మార్పులూ సమీప భవిష్యత్తులో రానున్న మార్పులూ స్పష్టంగా తెలుస్తాయి. ఇప్పటికైతే ఉద్యోగాల గురించి దేశవ్యాప్త సమాచారం లేదు. ఉన్నత విద్యారంగం గురించి మాత్రం అటువంటి సమాచారమూ, దాని విశ్లేషణా అందుబాటులో ఉంది. ఉదయ్‌పూర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)కు సంబంధించిన 'సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్' విభాగం.. కేంద్ర విద్యాశాఖ ఏటా ప్రచురించే నివేదికలను విశ్లేషించి మారుతున్న సామాజిక చిత్రాన్ని మనకు అందించింది. కేంద్ర విద్యాశాఖ ప్రచురించే నివేదికలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి కాబట్టి.. ఐఐఎంకు చెందిన ముగ్గురు అధ్యాపకులు వెంకటరామన్ కృష్ణమూర్తి, త్యాగరాజన్ జయరామన్, దీనా బెనర్జీలు అంకెల విషయంలో చాలా జాగ్రత్త వహించారు. పేజీపేజీకి అధికారిక అంకెలనూ వాటి మూలాలనూ స్పష్టంగా పేర్కొన్నారు. పదమూడు ఏళ్లలో దేశంలో రిజర్వేషన్ల శాతాల్లో పెద్దగా మార్పులు రాలేదు. వాటిని పెంచటానికి వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు తీసుకువచ్చినా అవి కోర్టుల జోక్యంతో అమలుకాలేదు. ఈశాన్య ప్రాంతాలు, తమిళనాడు లాంటి ఒకటిరెండు పెద్ద రాష్ట్రాలు మినహా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 50శాతం రిజర్వేషన్లే అమలవుతున్నాయి. అంటే ఉన్నత విద్యారంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థుల ఎదుగుదలకు ఆర్థిక పరిస్థితుల్లో వచ్చిన మార్పులే ప్రధాన కారణంగా చెప్పుకోవాలి. 50శాతం రిజర్వేషన్లు పక్కాగా అమలయ్యే ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత విద్యాసంస్థలకే ఈ ఎదుగుదల పరిమితం కాలేదు. ప్రభుత్వ సహాయం లభించని ప్రైవేటురంగంలోని విద్యాసంస్థల్లోనూ అది స్పష్టంగా కనపడుతోంది. ప్రభుత్వ ఉన్నత విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సంఖ్య 62.2 శాతం ఉంటే ప్రైవేటురంగంలో అది 60శాతంగా నమోదైంది. పోనీ ఈ వర్గాల విద్యార్థులు సంప్రదాయక కోర్సులైన బీఏ, ఎంఏ, బీకాం లాంటి వాటికే పరిమితమయితే దాన్ని ఒకరకంగా వెనుకబాటుగానే పరిగణించొచ్చు. కానీ పరిస్థితి అలా లేదు. బీటెక్ (48.2శాతం), బీఈ(60.5శాతం), ఎంటెక్ (63శాతం), ఎంబీఏ (51,2శాతం), ఎంబీబీఎస్ (44.7శాతం), ఎండీ (40శాతం) లాంటి కోర్సుల్లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థుల ఎదుగుదల స్పష్టంగా కనపడుతోంది. సాంకేతిక, వైద్య, మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరికల సగటు ప్రగతిరేటు ఇతర కోర్సులతో పోల్చితే ఎక్కువగా ఉంటుంది.

## బీమాలో సంపూర్ణ ఎఫ్‌డీఐ




భారత బీమా రంగంలో విదేశీ సంస్థలు పూర్తి స్థాయిలో ప్రవేశించటానికి ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ఈ విషయంలో రెండు దశాబ్దాలుగా ఎడతెగకుండా సాగుతున్న ప్రయత్నాలు ఒక కొలిక్కివచ్చాయి. 'సబ్‌కా బీమా సబ్‌కీ రక్షా' పేరిట పార్లమెంటులో రంగప్రవేశం చేయబోతున్న బీమా చట్టాల సవరణ బిల్లు... 1938నాటి బీమా చట్టానికీ, 1956నాటి జీవితబీమా కార్పొరేషన్ చట్టానికీ, 1999 నాటి బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఐఆర్‌డీఏఐ) చట్టానికీ సమూలమైన మార్పుల్ని ప్రతిపాదిస్తోంది. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)ను ప్రస్తుతం వున్న 74 శాతం నుంచి 100 శాతానికి పెంచటానికి ఈ బిల్లు అనుమతిస్తోంది. కేంద్రంలో పాలకులెవరైనా, వారి రాజకీయ విశ్వాసాలూ, నాయకత్వం వహిస్తున్న కూటములూ ఏవైనా ఎఫ్‌డీఐను పూర్తి స్థాయిలో అనుమతించాలన్న విషయంలో అందరిదీ ఒకటే స్వరం. బీమా రంగంలో విదేశీ సంస్థలకు తలుపులు బార్లా తెరవాలని సంపన్న దేశాల నుంచి ఎప్పటినుంచో ఒత్తిళ్లు ఉన్నాయి. మన బీమా రంగంలో ప్రైవేటు సంస్థలున్నా సామాన్య పౌరులు పబ్లిక్ రంగ సంస్థ జీవిత బీమా సంస్థ(ఎల్‌ఐసీ)ను విశ్వసించిన స్థాయిలో వాటిని నమ్మరు. అందుకే మార్కెట్‌లో ఇప్పటికీ దాని భాగస్వామ్యం దాదాపు 65 శాతం. అలాగని చొరవగా దూసుకెళ్లటంలో అదింకా వెనకబడి వున్నదనీ ఆర్థిక రంగ నిపుణులంటారు. పోటీ పెరిగితే ఇది మారుతుందనీ, వినియోగదారులు లాభపడతారనీ వారి వాదన. మన జీవిత బీమా రంగం వాటా జీడీపీలో 3.2 శాతం. వాస్తవానికి ఇది 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో మరింత కిందకు పోయి 2.8 శాతం దగ్గర ఆగింది. విదేశాల్లో ఈ రంగం వాటా 6.5 శాతం. విదేశీ సంస్థలను అనుమతించటాన్ని వ్యతిరేకించేవారు అవి లాభార్జన దృష్టితో ఉంటాయని విమర్శిస్తారు. దేశీయ పొదుపు దేశాభివృద్ధికి కాక విదేశీ సంస్థలకు పోతుందని... పేదరికం ప్రబలంగా ఉన్న మనలాంటి దేశంలో సంక్షోభ కాలంలో ఆసరాగా నిలబడకపోతే ఎలా అన్నది వారి ప్రశ్న. అనుకున్నట్టు లాభాలు రాకపోతే సంస్థలు దివాలా తీసే, నిష్క్రమించే అవకాశం ఉండదా అనే సందేహాలున్నాయి. ఐఆర్‌డీఏఐ వంటి నియంత్రణ సంస్థ ఉండగా ఆ భయాలు అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుతం డేటా చౌర్యం కూడా సమస్యే! ప్రైవేటు సంస్థల్లో తగిన నియంత్రణ లేని కారణంగా ఖాతాదారుల డేటా బయటకు పోతోందని, అందువల్ల మోసగాళ్ల బెడద ఎక్కువైందని బీమా రంగాన్ని ప్రైవేటీకరించటాన్ని వ్యతిరేకించే సంస్థలు ఆరోపిస్తున్నాయి. 2047కల్లా పౌరుల్లో ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యం చేరాలన్నది ఐఆర్‌డీఏఐ లక్ష్యం. అలాగే ఆరోగ్యం, ఆస్తి తదితరాలకు సైతం బీమా చేయించుకునేలా ప్రచారం చేయాలని ఆ సంస్థ కంకణం కట్టుకుంది. విదేశీ సంస్థల్ని అనుమతించటానికి చాన్నాళ్లుగా మన ప్రభుత్వాలు హైరానా పడుతున్నాయి. తొలిసారి వాజపేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 1999లో ఐఆర్‌డీఏఐ చట్టాన్ని తీసుకొచ్చి ఆ రంగంలో 26 శాతం ఎఫ్‌డీఐలకు తొలిసారి అనుమతించింది. ఆ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్, 2004లో తన నేతృత్వంలోని యూపీఏ అధికారంలోకి రాగానే దాన్ని 49 శాతానికి పెంచే ప్రయత్నం చేసింది. అప్పట్లో యూపీఏకు బాసటగా ఉన్న వామపక్షాలు ఆ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయి. కారణం ఏమైతేనేం ఈ ప్రతిపాదన ముందుకు కదల్లేదు. వారితోపాటు విపక్షంలోఉన్న బీజేపీ సైతం గట్టిగా వ్యతిరేకించింది. కేంద్రంలో 2014లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే అధికారంలోకొచ్చిన వెంటనే పాత ప్రతిపాదన దుమ్ము దులిపింది. ఏడాదికల్లా దాన్ని 49 శాతానికి, మరో ఏడేళ్లకు 74 శాతానికి విస్తరించింది. బీమా సంస్థల్లో విదేశీ భాగస్వాముల వాటా పరిమితమే గనుక భయాందోళనలు అనవసరమని ఇన్నాళ్లూ ప్రభుత్వాలు చెబుతూవచ్చాయి. ఇప్పుడది 100 శాతానికి చేరింది గనుక తగిన జాగ్రత్తలూ, నియంత్రణలూ అవసరం. బిల్లు పార్లమెంటు పరిశీలనకొచ్చినప్పుడు, అందులోని లోటుపాట్లేమిటో, ఇంకా చేయాల్సిందేమిటో చెప్పగలిగే దిశగా ఆరోగ్యవంతమైన చర్చ జరగాలి. దేశీయ పొదుపు కాస్తా అన్యుల చేతుల్లోపడితే, వారు సక్రమంగా నిర్వహించటంలో విఫలమైతే సామాన్యులకు తీరని నష్టం కలుగుతుంది.

## ప్రగతి భారతానికి సొంత వ్యూహం



ఈ ఏడాది ప్రపంచంలోనే అత్యధిక వృద్ధిరేటు సాధించిన ఇండియా- పారిశ్రామికంగా మరింత పురోగమించేందుకు ఇటీవల 'లేబర్ కోడ్'లను అమలులోకి తెచ్చింది. కానీ, ఆర్థికాభివృద్ధికి కీలకమైన యువ జనాధిక్యతను సద్వినియోగం చేసుకోలేకపోతోంది. దాంతో యువతలో నిరుద్యోగిత పెరుగుతోంది. దాన్ని నివారించాలంటే భారత్ కేవలం వస్తుసేవల వినియోగంపైనే ఆధారపడకూడదు. సొంతంగా టెక్నాలజీని అభివృద్ధి చేసుకుని, ఎగుమతులనూ పెంచుకుంటేనే ఉపాధి అవకాశాలు విరివిగా అందివస్తాయి. కొన్నేళ్లుగా దేశంలోని బడా కంపెనీలు పెట్టుబడులు పెట్టగల సామర్థ్యముండీ కూడా ఆ పని చేయడంలేదు. పైగా ప్రభుత్వం భారీగా సబ్సిడీలు ఇస్తేనే కొత్త పరిశ్రమలు స్థాపిస్తామనీ, ఉన్నవాటిని విస్తరిస్తామనీ అంటున్నాయి. లేదంటే విదేశీ కంపెనీలు పెట్టుబడులు పెడితే వాటికి ఇక్కడ ఏజెంట్లుగా పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. మరికొన్ని కంపెనీలు అరువు తెచ్చుకున్న పాత సాంకేతికతలతో లైసెన్సుల మీద ఉత్పత్తి సాగిస్తున్నాయి. విదేశాల్లో విజయవంతమైన వ్యాపార నమూనాలను ఇక్కడ అనుసరిస్తున్నాయి. కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, రోబోటిక్స్ వంటి సృజనాత్మక సాంకేతికతలు రాజ్యమేలుతున్న ప్రపంచంలో అరువు పరిజ్ఞానాలతో పనికాదని అవి గ్రహించడం లేదు. ఇలాంటి ఆర్థిక నమూనాలు దీర్ఘకాలిక ప్రగతికి ఏమాత్రం పనికిరావు. ప్రభుత్వ ప్రోత్సాహక పథకం కింద ఇలాంటి కంపెనీల్లో అప్రెంటిస్‌లుగా చేరినవారు సైతం వీటివల్ల తమకు భవిష్యత్తు ఉండదని గ్రహించి గడువుకన్నా ముందే వైదొలుగుతున్నారు.

పరిశోధన-అభివృద్ధికి ససేమిరా...

మన కంపెనీలు పెట్టుబడి వ్యయాన్ని పెంచి సృజనాత్మకతకు పదునుపెట్టాలి. కొత్త సాంకేతికతలను సృష్టించి, వాటిపై మేధా హక్కులను సాధించడంతో పాటు అత్యాధునిక ఉత్పత్తులూ సేవలతో ముందుకుసాగాలి. అప్పుడే భారతదేశ దీర్ఘకాలిక ప్రగతికీ, ఉజ్జ్వల భవిష్యత్తుకూ భరోసా లభిస్తుంది. కానీ, ఈ వాస్తవాన్ని మన కార్పొరేట్లు గ్రహించకపోవడం విచారకరం. జాతీయ గణాంక సంస్థ నిర్వహించిన సర్వేలో 40.3శాతం కంపెనీలే 2024-25లో కీలక ఉత్పాదక ఆస్తుల సృష్టికి పెట్టుబడులు పెంచుతామని చెప్పాయి. 2025-26కి వచ్చేసరికి ఈ పెట్టుబడి వ్యయాన్ని తగ్గిస్తామని చెప్పడం వాస్తవ పరిస్థితికి నిదర్శనం. అయితే, పారిశ్రామిక రంగంలోని కొన్ని కంపెనీలు అలా చెప్పకపోవడం కారుచీకట్లో ఆశాకిరణం. సర్వేలో పాల్గొన్న కంపెనీల్లో 28.4శాతం ఉన్న వ్యాపారాన్నే మెరుగుపరచుకోవడానికీ, అదనపు విలువను జోడించడానికీ పెట్టుబడులు పెడతామన్నాయి. పరిశోధన-అభివృద్ధి ద్వారా మేధా హక్కులు సాధించడానికి మదుపు చేస్తామన్న కంపెనీలు కేవలం 5.8శాతమే! ఇక 43శాతం కంపెనీలైతే కొత్త పెట్టుబడులు పెట్టే ఉద్దేశమే లేదనేశాయి. ఇలాంటప్పుడు భారతదేశ జీడీపీలో పరిశోధన-అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ) వాటా కేవలం 0.8శాతంగానే ఉందంటే ఆశ్చర్యమేముంది? గడచిన మూడు దశాబ్దాల నుంచీ ఇదే కథ. 1994-95లో మన జీడీపీలో 19శాతంగా ఉన్న పారిశ్రామిక రంగం వాటా నేడు 12శాతానికి పడిపోయింది! ప్రైవేటు కంపెనీల లాభాలు పెరగడమనేది కార్మికుల ఉత్పాదకశక్తి పెరగడం మీద ఆధారపడి ఉంటుంది. ఉత్పాదకత పెరగడానికి రెండు మార్గాలున్నాయి. ఒకటి- ఆధునిక యంత్రాలనూ సాంకేతికతలనూ సమకూర్చుకుని, వాటికి అనుగుణంగా కార్మికుల నైపుణ్యాలను మెరుగుపరచి... తక్కువ వ్యయంతో ఎక్కువ ఉత్పత్తిని సాధించడం. కార్మికులతో ఎక్కువ గంటలు పనిచేయించుకుని అధిక ఉత్పత్తిని సాధించడం రెండోది. కొత్త సాంకేతికతల ద్వారా కార్మికుల ఉత్పాదకతనూ, తద్వారా లాభాలనూ పెంచుకోవచ్చు. అయితే, ఇందుకోసం ఆర్‌అండ్‌డీపై కాస్త ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ పని చేయడానికి చాలా భారతీయ కంపెనీలు ససేమిరా ఇష్టపడటం లేదు సరికదా, కార్మికుల నుంచి ఎక్కువగా పిండుకోవడానికే ప్రాధాన్యమిస్తున్నాయి. అందుకే కార్మికుల పనిగంటలను 8 నుంచి 12 గంటలకు పెంచాలని పట్టుబట్టాయి. వీటిలో తక్కువస్థాయి సాఫ్ట్‌వేర్ ఎగుమతులు చేసే కంపెనీలే ఎక్కువ. దురదృష్టవశాత్తూ వీటి ఒత్తిడి ఫలించింది. ఇది కార్మికుల సంక్షేమానికి చేటు చేస్తోంది. సాధారణంగా కార్మికులకు ప్రతిరోజూ నగరాలు, పట్టణాలకు దూరంగా ఉండే తమ కంపెనీలకు వెళ్లిరావడానికి 2-4 గంటల సమయం పడుతుంది. ఈ లెక్కన రోజుకు 12గంటల పని అంటే, రోజులో 14-16 గంటలు ఉద్యోగానికే సరిపోతాయి. ఇక వారికి విరామం ఎక్కడ? మేధోశ్రమనైనా సరే, ఇలా ఏకబిగిన చేయడమూ సాధ్యం కాదు. మితిమీరిన పని ఆరోగ్యానికి హానికరం కూడా. నిజానికి చాలా పరిశ్రమల్లో ఇప్పటికే ఎనిమిది గంటలకు మించి పనిచేయిస్తున్నా కార్మికశాఖ పట్టించుకోవడం లేదు. కొవిడ్ వచ్చినప్పటి నుంచి సాఫ్ట్‌వేర్ వంటి రంగాల్లో ఉద్యోగులు ఆఫీసుతోపాటు ఇంటి నుంచీ పనిచేయాల్సి వస్తోంది. ఎక్కువ పనిగంటలను డిమాండ్ చేస్తున్న కంపెనీల్లో అత్యధికం ఆధునిక సేవలు అందించేవి కాదు. తక్కువ కార్మిక వ్యయంతో నెట్టుకొస్తున్న ఇలాంటి సంస్థలకు రేపు ఏఐ, రోబోటిక్స్‌తో కాలం చెల్లనుంది. అందుకే దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న తాపత్రయంతో అవి ఎక్కువ పనిగంటల కోసం డిమాండ్ చేస్తున్నాయి.

### సరైన పరిష్కారమేదీ?

ఏఐ, రోబోటిక్స్ యుగంలో టెక్నాలజీ ఎప్పటికప్పుడు మారిపోతుంది. లాభార్జన కష్టమవుతుంది. కాబట్టి, ప్రభుత్వం నుంచి చవగ్గా భూములు, సబ్సిడీలు పొందుతూ పాతతరం పరిశ్రమలను నడిపించడం ఇక ఎన్నాళ్లో కుదరదు. నవీన సాంకేతికతలు, కొత్త ఉత్పత్తి పద్ధతులతోనే వ్యాపారాలు, పరిశ్రమలు ముందుకుసాగుతాయి. 2008 ఆర్థిక సంక్షోభం తరవాత చైనా ప్రభుత్వ మద్దతుతో అక్కడి కంపెనీలు ఏఐ, రోబోటిక్స్, 5జీ, 6జీ సాంకేతికతలపైనా, అధునాతన ఉత్పత్తి ప్రక్రియలపైనా దృష్టి కేంద్రీకరించాయి. ఇప్పుడవి ప్రపంచంలోనే మేటి కంపెనీలుగా ఎదిగాయి. భారతావని సైతం అదే బాటపట్టాలి. నిర్దిష్ట నవీన రంగాల్లో పెట్టుబడులు పెట్టేవారికి మాత్రమే ప్రభుత్వాలు సబ్సిడీలు ఇవ్వాలి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ(ఎంఎస్‌ఎంఈ)లకు అండదండలివ్వాలి. దేశ పారిశ్రామిక రంగంలో 80శాతం ఇలాంటివే కాబట్టి, వాటి ద్వారా పెద్దయెత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఎంఎస్‌ఎంఈలు అత్యాధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడానికీ ప్రభుత్వపరంగా చేయూతనివ్వాలి.

## ట్రంప్ ఆగ్రహాన్ని లెక్కచేయని దోస్తీ..

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటన విశేషమైంది. ఇది ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ మొట్టమొదటి భారత సందర్శన. ఈ కలయిక రెండు దేశాల మధ్య చరిత్రాత్మక స్నేహాన్ని మరోసారి రుజువు చేసింది. అయితే ఈ సన్నిహితత్వం పశ్చిమ దేశాలకు, ముఖ్యంగా డోనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికాకు నచ్చటం లేదు.

### చిరకాల బాంధవ్యం.. చెరగని స్నేహం

భారత్-రష్యా సంబంధాలు ఎప్పుడూ ప్రత్యేకమే. ఈ సమ్మిట్‌లో భారతదేశ అవసరాలకు రక్షణ, ఇంధనం, వాణిజ్యం, పటిష్టతలపై పదహారు కీలక ఒప్పందాలు రష్యాతో కుదుర్చుకొన్నాం. భారత్ ఇప్పటికీ తన రక్షణ ఆయుధాల్లో 60 శాతానికి పైగా రష్యా నుండే కొంటోంది. (ఎస్-400 )వ్యవస్థ తర్వాత మరిన్ని ఆధునిక ఆయుధ ఒప్పందాలు ఖరారయ్యాయి. ఇక ఈ ఒప్పందాల్లో అతి ముఖ్యమైనది ఇంధన రంగం. యుద్ధం తర్వాత భారత్ రష్యా నుండి భారీగా డిస్కౌంట్ ధరకు క్రూడాయిల్‌ను కొనుగోలు చేసింది. 2022లో 10 బిలియన్ డాలర్లున్న వాణిజ్యం 2024-25 నాటికి 68 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రతి బ్యారెల్‌కు సగటున 12 డాలర్ల ఆదా అవుతోంది. పుతిన్ 'భారతదేశ అవసరాలకు సరిపడా ఆంక్షలు లేని ఇంధనం సరఫరా'కు హామీ ఇచ్చారు. రెండు దేశాలూ 2030 నాటికి 100 బిలియన్ డాలర్ల వాణిజ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

### భారత్-రష్యా... డీ-డాలరేజేషన్ బంధం

డాలర్‌ను దాటవేసి రూపాయి-రూబుల్ లావాదేవీలు, రష్యన్ బ్యాంకులు భారత స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు. ఇవన్నీ డీ-డాలరైజేషన్ దిశగా వేగంగా వేస్తున్న చిన్న అడుగులు.. గ్లోబలైజేషన్ నియమాల ప్రకారం ఎవరు ఎవరితోనైనా అంతర్జాతీయ మార్కెట్లో ఎగుమతులు, దిగుమతులు వాళ్ల దేశ అవసరాలకు అనుగుణంగా స్వేచ్ఛగా చేసుకోవచ్చు. ఇప్పుడు భారత్‌కు రష్యా ఇచ్చే ధరకు ఏ దేశం క్రూడాయిల్ సరఫరా చేసినా కొనుగోలుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ, రష్యాతో ఈ సన్నిహితత్వం అమెరికాకు కంటగింపుగా మారింది. కానీ భారత్ తన జాతీయ ప్రయోజనాలకు అడ్డు రాకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కొనసాగిస్తోంది.

### రష్యా చమురు కొనుగోలు ఆగదు..

ట్రంప్ తన దేశాన్ని బలోపేతం చేసుకోవటం తప్పు కానప్పుడు...



అదే మార్గంలో భారత్ అనుసరిస్తే తప్పేముంది? భారత్ రష్యా నుండి ఆయిల్ కొనుగోళ్లను పూర్తిగా ఆపే అవకాశం ఏమాత్రం లేదు. ఎందుకంటే ఇంధన భద్రత, దేశంలో ధరల స్థిరత్వం కీలకం. అమెరికా నుండి కొంత ఆయిల్ కొంటూ రష్యాతోనూ సంబంధాలు కాపాడుకుంటుంది. రక్షణ ఒప్పందాలు కూడా కొనసాగుతాయి. ఎందుకంటే భారత సైన్యానికి రష్యన్ ఆయుధాల స్పేర్ పార్ట్స్, సాంకేతికత అత్యవసరం. అమెరికాతో క్వాడ్, ఐ2, యూ2 వంటి వేదికల ద్వారా సహకారం పెరుగుతూనే ఉంటుంది. రష్యా-చైనా దోస్తీ భారత్‌కు పూర్తిగా వ్యతిరేకం కాదు. బదులుగా రష్యా ఒక బ్యాలెన్సింగ్ శక్తిగా పనిచేస్తుంది.

### నూతన భారత్ తలవంచదు..

అంతిమంగా పుతిన్ ఢిల్లీ సందర్శన ఒక స్పష్టమైన సందేశం ఇచ్చింది. భారత్ ఎవరి ఒత్తిడికీ లొంగని స్వతంత్ర శక్తిగా ఎదుగుతోంది. గ్లోబల్ ఆర్డర్ మారుతోంది. బ్రిక్స్, షాంఘై కో-ఆపరేషన్ వంటి వేదికల్లో భారత్-రష్యా భాగస్వామ్యం మరింత బలపడనుంది. ఈ దోస్తీ భారత్ జాతీయ ప్రయోజ నాలకు అనుకూలంగా ఉంటూనే, ప్రపంచ రాజకీయాల్లో దాని స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తుంది. ట్రంప్ గానీ, యూరప్ గానీ, ఈ కొత్త భారత్‌ను గౌరవించక తప్పదు. ఒక దేశం మెరమెచ్చుల కోసం మన విధానాలు మారవు.

## ఉద్యమకారులకు తగిన గౌరవం
# కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది...

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి....

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో భారీ ధర్నా







మనకోండూర్,**ఆకాంక్ష డిసెంబర్ 31:** తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఒక్కొక్కరికి 250 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మనకోండూర్‌లో బుధవారం భారీ ధర్నా నిర్వహించారు. మనకోండూర్ నుంచి వరంగల్ రోడ్డులో ఉన్న మనకోండూర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన, తమిళ కాలనీ సమీపంలోని ప్రభుత్వ స్థలంలో ఈ ధర్నా చేపట్టారు.తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ ఉద్యమకారులకు తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కవిత ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేయడం అన్యాయమని, తెలంగాణ ఉద్యమకారుల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు. హామీ అమలు చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టంగా ప్రకటించారు.ధర్నాలో భాగంగా ప్రభుత్వ భూమిలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇది ఉద్యమకారుల హక్కుల కోసం సాగుతున్న పోరాటానికి సంకేతమని నేతలు తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావానికి మూలమైన ఉద్యమకారులను విస్మరించడం తగదని, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించడం న్యాయమైన హక్కు అని తెలంగాణ జాగృతి నినదించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ జాగృతి కరీంనగర్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నినాదాలతో ప్రాంగణం మార్మోగగా, ఉద్యమకారుల హక్కుల కోసం ఏకతాటిపై నిలబడి పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# చైనా మంజాపై సంపూర్ణ నిషేధం...

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే...




రాజన్న సిరిసిల్ల,**ఆకాంక్ష డిసెంబర్ 31:** రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మంజా (నైలాన్ / సింథటిక్ దారాలు) విక్రయం, వినియోగం పూర్తిగా నిషేధించబడిందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో యువత గాలిపటాలు ఎగరవేయడానికి సిద్ధమవుతున్న సమయంలో కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయిస్తున్నారని సమాచారం అందుతోందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా చైనా మంజా విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు.నైలాన్, సింథటిక్ దారాలతో తయారైన చైనా మంజా మనుషులకు, వాహనదారులకు తీవ్ర ప్రమాదం కలిగించడంతో పాటు ఎగిరే పక్షులకు ప్రాణాంతకంగా మారుతోందని, అలాగే పర్యావరణానికి కూడా తీవ్రమైన నష్టం కలిగిస్తున్నదని ఎస్పీ వివరించారు. గతంలో చైనా మంజా కారణంగా రోడ్డు ప్రమాదాలు, పక్షుల మరణాలు చోటుచేసుకున్న ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు.ఈ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) ఆదేశాల మేరకు జిల్లాలో చైనా మంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఎక్కడైనా చైనా మంజా నిల్వలు ఉన్నట్లు గుర్తించినా లేదా అక్రమ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందినా వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు.జిల్లాలో చైనా మంజా విక్రయాలు జరగకుండా నిరంతరం నిఘా కొనసాగిస్తూ, అవసరమైన చోట ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నివారించాలని కోరారు. ఎవరికీ హాని కలగని సాధారణ కాటన్ దారంతో గాలిపటాలను ఎగురవేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే ఎవరైనా చైనా మంజాను విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నా వెంటనే డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే కోరారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను నివారించి, పండుగలను సురక్షితంగా జరుపుకోవచ్చని ఆయన అన్నారు.

# నట్టల నివారణతోనే పశుసంపద ఆరోగ్యం...

జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ జ్ఞానశేఖర్...



బిజినేపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 31:** నట్టల నివారణతోనే పశువుల ఆరోగ్యం కాపాడుకోవచ్చని, ముఖ్యంగా గొర్రెలుమేకల ఎదుగుదలకు ఇది అత్యంత కీలకమని నాగర్‌కర్నూల్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞానశేఖర్ పేర్కొన్నారు.బిజినేపల్లి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సామూహిక నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పశు పోషకులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఉచితంగా నిర్వహిస్తున్న ఈ నట్టల నివారణ కార్యక్రమాన్ని పశువులు ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. నట్టల వల్ల పశువుల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బ తింటుందని, రక్తహీనత, బరువు తగ్గడం, ఎదుగుదలలో నిరసనం, పాల ఉత్పత్తి తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయని వివరించారు. ఈ కారణంగా రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని తెలిపారు.రైతు ఆర్థికాభివృద్ధిలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ జ్ఞానశేఖర్ స్పష్టం చేశారు. పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతు ఆదాయం పెరుగుతుందని, కుటుంబ స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అందువల్ల పశువుల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని సూచించారు.ముఖ్యంగా గొర్రెలు, మేకల పెంపకందారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ జీవాలకు నట్టల నివారణ మందులను తప్పనిసరిగా త్రాగించాలని ఆయన సూచించారు. నట్టల మందులు త్రాగించడం ద్వారా పశువుల శరీరంలో ఉన్న అంతర్ పరాన్నజీవులు పూర్తిగా నశించి, పశువులు ఆరోగ్యంగా మారుతాయని తెలిపారు. దీనివల్ల బరువు పెరగడం, పునరుత్పత్తి సామర్థ్యం మెరుగుపడటం, వ్యాధి నిరోధక శక్తి పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. అంటువ్యాధుల బారిన పడకుండా పశువులను రక్షించుకోవచ్చని అన్నారు. పశువుల ఆరోగ్య సంరక్షణలో నట్టల నివారణ అత్యంత కీలకమని, రైతులు నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత కాలంలో తప్పనిసరిగా నట్టల నివారణ మందులు త్రాగించాలని ఆయన సూచించారు. పశువులు ఆరోగ్యంగా ఉంటేనే రైతు జీవన ప్రమాణం మెరుగుపడుతుందని, వ్యవసాయం మరియు పశుసంవర్ధక రంగాలు పరస్పర ఆధారంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజినేపల్లి పశుసంవర్ధక శాఖ డాక్టర్ జీవిత, సహాయక సిబ్బంది అజీముద్దీన్, రామచంద్రమ్మ, రాము, మల్లేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, గొర్రెలుమేకల పెంపకందారులు పాల్గొన్నారు.ద

# అత్యుత్సాహం ప్రదర్శించి చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు....

డీజేలు, అధిక శబ్దాన్ని కలిగించే సౌండ్ సిస్టంల వినియోగం పూర్తిగా నిషేధం...

గోదావరిఖని ఒకటో పట్టణ సీఐ ఇంద్రసేనారెడ్డి...

గోదావరిఖని,**ఆకాంక్ష డిసెంబర్ 31:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ సంయమనంతో వ్యవహరించాలని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 31 రాత్రి జరిగే నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజలకు సూచనలు, హెచ్చరికలతో కూడిన పత్రిక ప్రకటనను ఆయన విడుదల చేశారు.నూతన సంవత్సర వేడుకల పేరుతో అత్యుత్సాహం ప్రదర్శించి చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ స్పష్టం చేశారు. గోదావరిఖని పట్టణ పరిధిలో డీజేలు, అధిక శబ్దాన్ని కలిగించే సౌండ్ సిస్టంల వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడరాదని సూచించారు. గతంలో ఇటువంటి నిర్లక్ష్యపు ప్రవర్తనల వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ తరహా ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి వాహనాలపై తిరుగుతూ కేకలు వేయడం, గుంపులు గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు, గొడవలు, బెదిరింపులకు పాల్పడటం నిషేధమని పేర్కొన్నారు. హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పెట్రోలింగ్, విసిబుల్ పోలిసింగ్, వాహనాల తనిఖీలు, ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడటం, ద్విచక్ర వాహనాల సైలెన్సర్ తొలగించి అధిక శబ్దాలతో వాహనాలు నడపడం, బాణాసంచా పేల్చడం వంటి చర్యల వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. ఇటువంటి చర్యల ద్వారా ప్రశాంతతకు భంగం కలిగిస్తే తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, ఈవ్ టీజింగ్‌కు పాల్పడినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సీఐ ఇంద్రసేన రెడ్డి హెచ్చరించారు.తల్లి దండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారు చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా, భద్రంగా జరుపుకునేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై తలో మాట తగదు....

చిత్తశుద్ధి ఉంటే ఎప్పుడో పూర్తయ్యేది: సిపిఐ




నాగర్‌కర్నూల్, **ఆకాంక్ష డిసెంబర్ 31:** రాష్ట్రంలోని ప్రధాన నీటిపారుదల ప్రాజెక్టుల్లో ఒకటైన పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు తలో మాట మాట్లాడుతూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ ఫయాజ్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ రెండు పార్టీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేదని వారు స్పష్టం చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయలేదని, కేవలం 60 శాతం పనులు మాత్రమే చేసి ఆగమేఘాలపై ప్రారంభోత్సవం చేసిందని విమర్శించారు. ఆ పార్టీ చేసిన తప్పులను ఎన్నికల సమయంలో పాలమూరు ప్రజలకు పదేపదే వివరించినప్పటికీ, అధికారంలోకి వస్తే నెలల వ్యవధిలోనే ప్రాజెక్టు పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు.అయితే అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు పనులను పూర్తి చేసే దిశగా ఒక్క అడుగు కూడా వేయకపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు వరప్రసాదంగా మారాల్సిన ఈ ప్రాజెక్టు పనులు గత దశాబ్ద కాలంగా నత్తనడకన సాగుతుండటంతో రైతులు, ప్రజానీకం తీవ్ర నిరాశలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికార, ప్రతిపక్ష పార్టీలన్నీ ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం మానుకుని ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని సిపిఐ డిమాండ్ చేసింది. ముఖ్యంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించి తగిన నిధులు కేటాయించి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు జిల్లాలోని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నేటికీ పూర్తి కాకపోవడం దురదృష్టకరమన్నారు. చాలా చిన్నచిన్న పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని, కొంతమేర నిధులు కేటాయిస్తే వేలాది మంది రైతులకు మేలు జరుగుతుందని, ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించాలని సూచించారు. అలాగే జిల్లాలోని మరో ప్రాజెక్టైన గోకారం రిజర్వాయర్ ముంపు బాధితుల సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలైన ఎర్రవల్లి తదితర గ్రామాల ప్రజలకు భూమికి భూమి ఇవ్వడంతో పాటు తగిన న్యాయం చేయాలని సిపిఐ డిమాండ్ చేసింది.నిత్యం ప్రాజెక్టులపై మాట్లాడే అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ కీలక ప్రాజెక్టుపై మాత్రం నోరు విప్పడం లేదని విమర్శించిన వారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలపై త్వరలోనే సిపిఐ పోరుబాట పట్టేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్ జీ, రాష్ట్ర సమితి సభ్యులు కే. కేశవులు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. విజయుడు, తన్నీరు నరసింహ, ఈర్ల చంద్రమౌళి, ఆర్. ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్‌లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు...

డీఎంహెచ్ఓ డా. రవి కుమార్ నాయక్ హెచ్చరిక...





నాగర్‌కర్నూల్ టౌన్, **ఆకాంక్ష డిసెంబర్ 31:** వ్యాక్సినేషన్ అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా, విధుల్లో అలసత్వం ప్రదర్శించినా సంబంధిత వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ రవి కుమార్ నాయక్ హెచ్చరించారు. బుధవారం ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని పాలెం, బిజినేపల్లి, లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా ఆయా పి.హెచ్.సిలలో సిబ్బంది హాజరు పట్టికలు, వైద్య సేవల నాణ్యతను నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా వ్యాక్సిన్ నిల్వలు, కోల్డ్ చైన్ నిర్వహణ విధానాలను పరిశీలిస్తూ ప్రభుత్వ మార్గ దర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం లట్టుపల్లి పరిధిలోని గంగారం, లట్టుపల్లి సబ్ సెంటర్లలో జరుగుతున్న వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా సందర్శించి, టీకాల పంపిణీ తీరును పరిశీలించారు.వ్యాక్సిన్ల సామర్థ్యం దెబ్బతినకుండా ఉండేందుకు ప్రభుత్వం నిర్దేశించిన +2డిగ్రీల నుంచి +8డిగ్రీల ఉష్ణోగ్రతను కోల్డ్ చైన్ పాయింట్లలోనే కాకుండా, వ్యాక్సిన్ సెషన్ల సమయంలో లబ్ధిదారులకు టీకా అందించే వరకూ తప్పనిసరిగా పాటించాలని వైద్య సిబ్బందిని హెచ్చరించారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రికార్డులు, ఆన్లైన్ నమోదులో పూర్తి పారదర్శకత ఉండాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా టీకాలు వేయించు కోవడానికి వచ్చిన గర్భిణులు, చిన్నారుల తల్లిదండ్రులతో డీఎంహెచ్ఓ స్వయంగా మాట్లాడారు. గర్భిణులు, చిన్నారులు ప్రాణాంతక అంటువ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు వ్యాక్సినేషన్ ఒక్కటే మార్గమని వివరించారు.టీకాలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి వారిలో నమ్మకాన్ని కలిగించాల్సిన బాధ్యత పూర్తిగా వైద్య సిబ్బందిపైనే ఉందన్నారు.ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రధాన ఆశయమని, దీనిని సాకారం చేసేందుకు ప్రతి ఉద్యోగి సమిష్టిగా, బాధ్యతా యుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. విధుల్లో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, వైద్య అధికారులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ ప్రియాంక, రాజేష్, అశోక్, గంగతో పాటు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో 49 రోజుల హుండీ లెక్కింపు పూర్తి....

రూ.1.15 కోట్లకు పైగా నగదు ఆదాయం....



కొమురవెల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 31:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి క్షేత్రంలోని ప్రసిద్ధ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో 49 రోజుల హుండీ లెక్కింపును దేవస్థాన అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ దేవస్థాన కార్య నిర్వాహణాధికారి ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తుల భక్తి శ్రద్ధలకు నిదర్శనంగా ఈసారి హుండీ ఆదాయం విశేషంగా నమోదైంది. హుండీ లెక్కింపులో మొత్తం రూ.1,15,42,056/- నగదు లభించినట్లు అధికారులు వెల్లడించారు. అదనంగా బంగారం 60 గ్రాములు, వెండి 5 కిలోల 500 గ్రాములు హుండీ ద్వారా సమకూరాయి. అలాగే విదేశీ కరెన్సీ 50 నోట్లు కూడా లభించాయి. ఈ ఆదాయం 49 రోజుల వ్యవధికి సంబంధించినదిగా దేవస్థాన అధికారులు తెలిపారు.హుండీ లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా క్రమబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలితా సేవా సమితి సేవా సభ్యులు చురుకుగా పాల్గొని సహకరించారు. భద్రతా చర్యలతో పాటు లెక్కింపును కట్టుదిట్టంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ అధికారి టి. వెంకటేష్, శ్రీమతి పి.విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ (సిద్దిపేట డివిజన్), సహాయక కార్యనిర్వాహణాధికారి బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు పాల్గొన్నారు. అలాగే ఫెస్టివల్ కమిటీ సభ్యులు గంగం నరసింహారెడ్డి, సార్ల లింగం, చిగిరి కొమరయ్య, బొచ్చు ఎల్లయ్య, గురిగే రవి, ఎన్.సత్యనారాయణ, వి. వరలక్ష్మి, నాగరాజు, ఏ. మల్లేశం, పి. మహేష్, పర్యవేక్షకులు చంద్రశేఖర్ హాజరయ్యారు.అలాగే ఆలయ అర్చకులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్వర్ణకారుడు నరసింహ చారి, ఎస్‌బీఐ బ్యాంకు సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. హుండీ ఆదాయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని, ఈ నిధులను ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు వినియోగిస్తామని దేవస్థాన అధికారులు తెలిపారు.

## ఏపీలో 3 మున్సిపాలిటీల గ్రేడ్ పెంపు.. ఆదేశాలు జారీ

ఆంధ్రప్రదేశ్ లో మూడు మున్సిపాలిటీల గ్రేడ్ ను పెంచుతూ రాష్ట్ర ఆదేశాలు జారీ చేసింది.

ఏపీలో 3 మున్సిపాలిటీల గ్రేడ్ పెంపు.. ఆదేశాలు జారీ

ఆంధ్రప్రదేశ్ లో మూడు మున్సిపాలిటీల గ్రేడ్ ను పెంచుతూ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్. సురేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి మున్సిపాలిటీ హోదా పెంచుతున్నట్లు ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటి వరకూ స్పెషల్ గ్రేడ్ లో ఉన్న కదిరి మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకుని హోదా పెంచారు. అలాగే గ్రేడ్ 1లో ఉన్న వెస్ట్ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను సెలక్షన్ గ్రేడ్ కు పెంచుతూ ఆదేశాలు జారీ అయ్యాయి. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హోదాను గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 1కు పెంచుతూ నోటిఫికేషన్ ఇచ్చింది. 2021 నుంచి ఈ మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుని హోదా పెంపు నిర్ణయం తీసుకున్నారు. మున్సిపాలిటీల గ్రేడ్ల పెంపు తక్షణమే అమల్లోకి వస్తున్నట్లు ఉత్తర్వుల్లో తెలిపింది.

## నిస్సహాయ వృద్ధులకు ఆర్థిక సహాయం..






గోదావరిఖని టౌన్,**ఆకాంక్ష డిసెంబర్ 31:** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రాంతానికి చెందిన నిస్సహాయ కుటుంబమైన గాండ్ల రాజం మల్లమ్మ దంపతులకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డా.సురభి శ్రీధర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడారు.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.సంస్థ కార్పొరేషన్ 56డివిజన్ ఆర్గనైజర్ గడవేన సదానందం సతీమణి గడవేన సునిత జన్మదినం పురస్కరించుకొని కమాన్ పూర్ ప్రాంతానికి చెందిన గాండ్ల రాజం మల్లమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరు తమ పెళ్లిరోజు పుట్టినరోజుల సందర్భంగా నిస్సహాయులకు, నిర్భాగ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు.అనంతరం నూతనంగా కమాన్ పూర్ సర్పంచ్ గా ఎన్నికైన రంగు సత్యనారాయణ గౌడ్ కు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ ఆర్గనైజర్ గడవేన సదానందం సునీత పెద్దపల్లి జిల్లా సంస్థ మహిళా విభాగం అధ్యక్షురాలు భూపెల్లి జ్యోతి,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం కమాన్ పూర్ గౌరవ అధ్యక్షులు భూపెల్లి,మల్లేష్,ఆది వరహాస్వామి ఆలయ మాజీ డైరెక్టర్ బొజ్జ నరసింహ చారి,మెడిటేషన్ నిర్వాహకులు తాళ్ళ శంకర్,జక్కుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా జూనియర్ లెక్చరర్ల సంఘం ఎన్నికలు...

జిల్లా అధ్యక్షునిగా మదన్మోహన్ రెడ్డి ఎన్నిక...



నాగర్‌కర్నూల్ టౌన్**ఆకాంక్ష డిసెంబర్ 31:** నాగర్‌కర్నూల్ జిల్లా జూనియర్ లెక్చరర్ల సంఘం ఎన్నికలు బుధవారం బిజినేపల్లిలో నిర్వహించగా పాలెం జూనియర్ ఒకేషనల్ కళాశాలకు చెందిన అధ్యాపకుడు మదన్మోహన్ రెడ్డిని జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలలకు చెందిన అధ్యాపకులు ఈ ఎన్నికల్లో పాల్గొని మదన్మోహన్ రెడ్డికి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఒకేషనల్ సీనియర్ అధ్యాపకులు ప్రసాద్, రాజి రెడ్డి, సాంబయ్య, మయూరి శీను, అఫ్జల్, శ్రీనివాస్, సతీష్, వెంకట్ రెడ్డి, చంద్రమౌళి తదితరులు మదన్మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అలాగే ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఒకేషనల్ అధ్యాపకులు కూడా ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాలెం ఒకేషనల్ కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని కూడా సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ స్వామి నరసింహ, గౌస్ గోపి,వెంకటయ్య, వినోద్, పద్మజ, ప్రవీణ్, విష్ణు తదితరులు పాల్గొని సంఘానికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. నాన్ టీచింగ్ సిబ్బంది తరఫున రామ్మోహన్ పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, జూనియర్ కళాశాలల అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని, ఒకేషనల్ విద్య బలోపేతానికి సమిష్టి ప్రయత్నాలు చేపడతామని తెలిపారు.

# మొదటి మ్యాచ్‌లోనే ముద్ర.. వార్నర్ వికెట్‌తో వార్తల్లోకెక్కాడు



ఐపీఎల్‌లో అరంగేట్రం మ్యాచ్‌లోనే అద్భుతమైన వికెట్‌తో సంచలనం సృష్టించిన తెలుగు యువ క్రికెటర్ యర్రా పృథ్వీరాజ్ గాయాలతో రెండు సీజన్ల విరామం తర్వాత పునరాగమనం చేశాడు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన సత్తాను చాటిన ఈ ఎడంచేతి ఫాస్ట్ బౌలర్‌ను తాజా ఐపీఎల్ వేలంలో గుజరాత్ టైటాన్ రూ.30 లక్షలకు దక్కించుకుంది. ఐపీఎల్ నుంచి టీమిండియాకు ఆడాలన్న కలను ఈసారి నెరవేర్చుకోవాలనే పట్టుదలతో ఉన్న ఈ యువతేజం వివరాల్లోకి వెళితే...పృథ్వీరాజ్ జన్మస్థలం తెనాలి సమీపంలోని దుగ్గిరాల. తల్లి జంపాల కృష్ణకుమారి విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్‌లో జూనియర్ అకౌంట్స్ అధికారిగా రిటైరయ్యారు. తండ్రి యర్రా శ్రీనివాసరావు సివిల్ ఇంజినీరు, ప్రభుత్వ కాంట్రాక్టరు. తల్లి ఉద్యోగరీత్యా విశాఖలో పెరిగిన పృథ్వీరాజ్ ప్రస్తుతం అక్కడే ఇంజినీరింగ్ చేశాడు. 2011 నుంచి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నుంచి జట్టుకు వివిధ విభాగాల్లో ఆడుతూ వచ్చాడు. తండ్రికి కజిన్ అయిన ఆంధ్రా యూనివర్సిటీ హెచ్ఓడీ, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్.విజయమోహన్ తొలి గురువు. క్రికెట్‌లో ఓనమాలు నేర్పారాయన. ఇప్పటికీ పృథ్వీరాజ్ శిక్షణను ఆయనే పర్యవేక్షిస్తున్నారు.

### తండ్రి వారసత్వంగా క్రికెట్‌పై ఆసక్తి...

పృథ్వీరాజ్ కు ఆట వారసత్వం అనుకోవచ్చు. తాత ప్రసాదరావు పహిల్వాన్. తండ్రి యర్రా శ్రీనివాసరావు స్వస్థలం చీరాల. బాపట్లలో ఇంజినీరింగ్ కాలేజీలో చదివేటపుడు క్రీడల్లో యాక్టివ్‌గా ఉన్నారు. రెండేళ్లు కాలేజీ చాంపియన్. 1985లో గుంటూరు జిల్లా అండర్-19 క్రికెట్ జట్టులో ఆడారు. 1986లో జావలిన్ త్రోలో బంగారు పతకం సాధించారు. ఈ నేపథ్యమే పృథ్వీరాజ్కు క్రికెట్‌పై ఆసక్తిని కలిగించింది. విజయమోహన్ వ్యక్తిగత శిక్షణలో సాధన ఆరంభించి, విజయశిఖరాలను అధిరోహిస్తూ వచ్చాడు. 2011 నుంచి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు అండర్-%14 నుంచి వివిధ వయసు విభాగాల్లో ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ స్కూల్స్ జాతీయ పోటీలకు ఆడిన జట్టుకు కెప్టెన్ గా చేశాడు.

### 19 ఏళ్లకే దేశవాళీ క్రికెట్‌లోకి...

2017 అక్టోబరులో 19 ఏళ్ల వయసులో రంజీ ట్రోఫీకి ఎంపికైన పృథ్వీరాజ్ రెండు మ్యాచ్‌ల్లో పన్నెండు వికెట్లు తీసి సత్తా చాటాడు. 2018 జులైలో బీసీసీఐ ఆధ్వర్యంలో జాతీయ క్రికెట్ అకాడమీ నిర్వహించే ఇండియన్ స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్స్ క్యాంప్‌కు ఇండియా నుంచి ఏడుగురిని ఎంపిక చేయగా, అందులో పృథ్వీరాజ్ కు అవకాశం దక్కింది. అక్కడ శిక్షణ అనంతరం ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీలో ఇండియా రెడ్ టీమ్‌కు ఆడాడు. 2018 అక్టోబరులో బీసీసీఐ విజయ్ హజారే ట్రోఫీకి నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు ఆడి, హైదరాబాద్‌పై రెండు వికెట్లు తీశాడు. 2019లో వన్‌డేలోనే ప్రొఫెసర్ ధియోధర్ ట్రోఫీకి ఆడారు. అదే ఏడాది డిసెంబరులో రంజీ ట్రోఫీలో రెండు మ్యాచ్‌లు ఆడి తొమ్మిది వికెట్లు తీశాడు.

### వార్నర్ వికెట్‌తో సంచలనం

అక్కడ్నుంచి పృథ్వీరాజ్ పయనం ప్రతిష్టాకరమైన ఐపీఎల్‌కు చేరింది. వేలంలో కేకేఆర్ యాజమాన్యం కొనుగోలు చేసినప్పటికీ తుది 11 మంది జట్టులో స్థానం కల్పించలేదు. హైదరాబాద్‌తో మ్యాచ్‌తోనే జట్టులో బెర్త్ దక్కింది. అందులో మొదటి, మూడో ఓవర్లో పృథ్వీరాజ్ బౌలింగ్‌లో రెండు క్యాచ్‌లను జారవిడిచారు. అయినప్పటికీ మెయిడెన్ వికెట్‌గా వార్నర్‌ను బౌల్డ్ చేయడంతో వార్తల్లోకెక్కాడు, అంతకుముందు ఫిబ్రవరి 28న మూలపాడులో జరిగిన బీసీసీఐ సయ్యద్ ముస్తాఫ్‌అలీ టీ20 టోర్నమెంటులో జార?ండ్‌పై నాలుగు ఓవర్లలో 28 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. ఇంగ్లండ్‌లో జరిగిన వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌కు నెట్ బౌలర్‌గా పృథ్వీరాజ్, కోల్‌కతా నుంచి ఆకాశ్‌దీప్‌ను సెలక్టర్లు ఎంపిక చేశారు. తర్వాత ఆకాశ్‌దీప్ ఇండియా జట్టుకు అన్ని ఫార్మట్లలోనూ ఆడారు. సెలక్షన్స్ టైములో గాయాల కారణంగా అవకాశం కోల్పోయాడు.

### రంజీ ట్రోఫీల్లో సత్తా


మళ్లీ గత రెండు సీజన్లలోనూ దేశవాళీ క్రికెట్‌లో రెడ్ బాల్, వైట్ బాల్‌లోనూ సత్తా చాటుతున్నాడు. 2023లో రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో మధ్యప్రదేశ్‌పై రెండు ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకున్నా, ఆంధ్ర జట్టు ఓటమి చెందింది. గతేడాది విజయ్ హజారే ట్రోఫీలో మూడు మ్యాచ్‌లు ఆడి ఏడు వికెట్లు తీశాడు. రెండు రంజీ ట్రోఫీల్లో పది వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు పృథ్వీరాజ్. 2025-26 సీజన్ తొలి దశ రంజీట్రోఫీలో మూడు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీశాడు. సయ్యద్ ముస్తాక్ ఆలీ ట్రోఫీ టీ20లో ఆంధ్ర జట్టు తరఫున ఆడిన తొమ్మిది మ్యాచ్‌లో ఏడు పరుగుల సగటుతో 12 వికెట్లు తీయటం మరో ప్రత్యేకత.

### ఎడమ చేతివాటం ఫాస్ట్ బౌలింగ్ ప్రత్యేకత

ఎడమ చేతివాటం ఫాస్ట్ బౌలింగ్ పృథ్వీరాజ్ ప్రత్యేకత. 145 150 కి.మీ. వేగంతో బౌల్ చేయటం, బంతిని రెండువైపులా స్వింగ్ చేయటం, మెరుపుల్లాంటి బౌన్సర్లు వేయగల నేర్పు ఉన్నాయి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో ప్రముఖ శిక్షకుడు సీడీ థాంప్సన్ మెలకువలు నేర్పారు. ఈ ప్రత్యేకతలతోనే గాయాలతో కొన్ని సీజన్లు వైట్‌బాల్‌కు దూరంగా ఉన్నా, మళ్లీ ఘనంగా గుజరాత్ టైటాన్‌తో పునరాగమనం చేయగలిగాడు పృథ్వీరాజ్. గుజరాత్ టైటాన్ జట్టు ఆడిన తొలి ఐపీఎల్‌లోనే కప్‌ను గెలుచుకుందనీ, ఆ జట్టులో ఆటతో టీమిండియాకు ఆడే రోజులు త్వరలోనే వస్తాయని ఆశిస్తున్నాడు.

# కిడ్నీలో రాళ్ల సమస్య రాకూడదంటే - ఈ జాగ్రత్తలు పాటించాలట!

- కొన్ని అలవాట్లు తప్పక పాటించాలంటున్న నిపుణులు - చికిత్స కన్నా నివారణే మేలని సూచన



రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల్లో కిడ్నీలో రాళ్లు ఒకటి. ఈ రాళ్లు అనేవి ఖనిజ లవణాల వల్ల ఏర్పడే గట్టి స్ఫటికాలు. ఇవి మూత్ర నాళం ద్వారా బయటకు వచ్చేటప్పుడు తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. జన్యుపరమైన కారణాలు, ఆరోగ్య సమస్యలు ఒక కారణమైతే.. మన ఆహారపు అలవాట్లు కూడా వీటి పెరుగుదలకు ప్రధాన కారకాలు అవుతాయట. ఈ క్రమంలో కొన్ని రోజువారీ అలవాట్ల మార్పుల వల్ల వీటిని నివారించవచ్చంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! ఆహారంలో మార్పులు చేసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. తగినంత నీరు తాగడం, క్యాల్షియం సమతుల్యతను పాటించడం, ఉప్పు తగ్గించడం వంటివి కిడ్నీల ఆరోగ్యానికి చాలా ముఖ్యమంటున్నారు.

### నీరు తాగాలి :

కిడ్నీలో రాళ్లను నివారించడానికి అత్యుత్తమ మార్గం ఇదేనంటున్నారు నిపుణులు. రోజూ కనీసం 2.5 నుంచి 3 లీటర్ల నీరు తాగాలని సూచిస్తున్నారు. ఇది మూత్రాన్ని పలుచబరిచి, రాళ్లు ఏర్పడే ఖనిజాల సాంద్రతను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు. నీటిలో నిమ్మరసం కలుపుకుని తాగడం వల్ల సిట్రేట్ స్థాయిలు పెరిగి, రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తాయని తెలియజేస్తున్నారు.

### ఉప్పు వినియోగాన్ని తగ్గించాలి :

ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రంలో క్యాల్షియం స్థాయిలు పెరుగుతాయంటున్నారు నిపుణులు. దీనివల్ల రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఉప్పుగా ఉండే స్నాక్స్ తగ్గించాలని సూచిస్తున్నారు. పెద్దలు రోజుకు 2000 కంటే తక్కువ సోడియం (5 రోజు ఉప్పు కంటే తక్కువ) లేదా ఒక టీస్పూన్ కంటే తక్కువ తీసుకోవాలని సిఫార్సు చేస్తుంది.

### మాంసాహార ప్రొటీన్లు పరిమితం చేయాలి :

మాంసం, చేపలు ఎక్కువగా తినడం వల్ల మూత్రంలో క్యాల్షియం, యూరిక్ యాసిడ్ పేరుకుపోతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటికి బదులుగా బీన్స్, పప్పులు, టోఫు వంటి మొక్కల ఆధారిత ప్రొటీన్లను తీసుకోవాలని సూచిస్తున్నారు.

### సరైన మోతాదులో క్యాల్షియం :

క్యాల్షియం తగ్గించడం కంటే.. ఆహారం ద్వారా సరైన మోతాదులో తీసుకోవడం వల్ల కిడ్నీ రాళ్లను నివారించవచ్చంటున్నారు నిపుణులు. ఇది ప్రేగులలోని ఆక్సలేట్‌లతో కలిసి.. అవి శరీరం గ్రహించకుండా చేస్తుందని చెబుతున్నారు. పాలు, ఆకుకూరలు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ క్రమంలో క్యాల్షియం సప్లిమెంట్లను నేరుగా వాడకుండా వైద్యుల పర్యవేక్షణలో వాడాలని సూచిస్తున్నారు. ఆహారం ద్వారా క్యాల్షియం పొందడం అన్నిటికంటే ఉత్తమం అని పేర్కొంటున్నారు. మూత్రంలో క్యాల్షియం, ఆక్సలేట్, భాస్వరం అధిక స్థాయిలో ఉండటం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయని అధ్యయనం పేర్కొంది.

#### ఆక్సలేట్ అధికంగా ఉండే ఆహారాలను తగ్గించాలి :

పాలకూర, స్విస్ చార్డ్, నేవీ బీన్స్, బీట్?రూట్, బాదం వంటి కొన్ని అధిక ఆక్సలేట్ ఆహారాలను పరిమితం చేయలని అధ్యయనం పేర్కొంది. ఇవి కాల్షియంతో కలిసి రాళ్లుగా మారతాయంటున్నారు నిపుణులు. అందుకే, వీటిని మితంగా తీసుకోవాలని చెబుతున్నారు.

### పొటాషియం అధికంగా ఉండే ఆహారం :

పొటాషియం సోడియం ప్రభావాన్ని సమతుల్యం చేస్తుంది. అధిక పొటాషియం తీసుకోవడం వల్ల రక్త నాళాలు విశ్రాంతి పొందుతాయని, రక్తపోటు తగ్గుతూ సోడియం విసర్జించబడుతుందని అధ్యయనం పేర్కొంది. అరటిపండ్లు, నారింజలు, టమాటాలు, జీడిపప్పు, బాదం వంటివి ఆహారంలో పొటాషియం ఎక్కువగా ఉంటుందని తెలిపింది.

### విటమిన్-సి సప్లిమెంట్ల విషయంలో జాగ్రత్త :

విటమిన్-సి అధిక మోతాదులో తీసుకుంటే, అది శరీరంలో ఆక్సలేట్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల రాళ్ల ముప్పు పెరుగుతుందంటున్నారు. కాబట్టి, సంబంధిత డాక్టర్ సలహా మేరకే సప్లిమెంట్లు వాడాలని వివరిస్తున్నారు. అధిక మోతాదులో విటమిన్ సి సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల కొంతమందిలో కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయని అధ్యయనం పేర్కొంది.

### ఆరోగ్యకరమైన బరువును నిర్వహించాలి :


ఒబెసిటీ వల్ల కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందంటున్నారు నిపుణులు. సరైన ఆహారం, వ్యాయామం ద్వారా బరువును నియంత్రణలో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

### చక్కెర పానీయాలకు దూరంగా ఉండాలి :

చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలు కిడ్నీలో రాళ్ల ముప్పును పెంచుతాయంటున్నారు నిపుణులు. వీటికి బదులుగా నీరు లేదా హెర్బల్? టీ లాంటివి ఎంచుకోవాలని తెలియజేస్తున్నారు. కూల్?డ్రింక్స్?లో షుగర్?, కార్బోనేటేడ్ వాటర్? అధిక మొత్తంలో ఉంటాయని, ముఖ్యంగా కోలా వంటి ఫాస్పోరిక్ ఆమ్లం అధికంగా ఉండే పానీయాలు మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతాయని ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# రక్త మార్పిడితో ముప్పు! - మార్గదర్శకాలు ఇవే!

- రక్తదాతల్లో అప్పటికే ఉన్న వైరస్? ను గుర్తించడంలో సమస్య - రక్త సేకరణ, నిల్వ విషయాల్లో ప్రధాన శత్రువుగా నిర్లక్ష్యం! - తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ




రక్తదానం ప్రాణదానంతో సమానం. ఇందుకు తక్షణమే స్పందించే మనస్తత్వం.. నిండు ప్రాణాల్ని నిలబెడుతుంది. ఒకరు చేసే రక్తదానం మూడు ప్రాణాలను కాపాడుతుంది. రోడ్డు ప్రమాదాల బాధితులు మొదలు.. శస్త్రచికిత్సలు చేయించుకునేవారి వరకు ఇలా ఎంతో మందికి రక్తం అవసరం పడుతోంది. జనాలు కూడా ఈ విషయాన్ని అర్థం చేసుకుంటూ ఉండడతో దాతల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. అయితే.. నిర్వాహకుల నిర్లక్ష్యం, ఇతర కారణాల వల్ల అనేక మంది బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో రక్తదానం చేస్తే దాతకు ఎలాంటి మేలు జరుగుతుంది? రక్త మార్పిడి వల్ల హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం!

### వేలాది మంది పిల్లలు :

మనదేశంలో ఏడాదికి దాదాపు 44 వేల మంది చిన్నారులు సికిల్?సెల్ అనీమియాతో (కొడవలి కణాలు), 15 వేల మంది పిల్లలు తీవ్రస్థాయి థలసీమియాతో జన్మిస్తున్నారని అధికారుల అంచనా. ఈ క్రమంలో తమ ఆయుర్దాయాన్ని పొడిగించుకోవాలంటే.. తరచూ రక్తమార్పిడి సేవలు పొందక తప్పదు. ఇలాంటి వారికోసం రక్తదానం ఎంతో అవసరమని నిపుణులు చెబుతున్నారు.

### ఆరోగ్య ప్రయోజనాలు :

రక్తదానం ఎదుటి వ్యక్తుల ప్రాణాల్ని కాపాడటమే కాదు.. అది దాతల ఆరోగ్యానికీ మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు రక్తాన్ని దానం చేయడం ద్వారా శరీరంలో ఐరన్ లోడ్ తగ్గుతుందని పేర్కొంటున్నారు. గుండె జబ్బుల ముప్పుని తగ్గించడంతోపాటు బరువును నియంత్రించడంలోనూ సహాయపడుతుందని తెలియజేస్తున్నారు. రక్తదానం ద్వారా ఇతరులకు సహాయం చేయడమే కాదు, గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని అధ్యయనం పేర్కొంది.

### నిర్వహణ లోపాలే శత్రువులు :

రక్తదానం చేసే ముందు దాతకు అన్నిరకాల ఆరోగ్య పరీక్షలూ చేస్తారు. రక్తపోటు, హిమోగ్లోబిన్ స్థాయిలతోపాటు మొత్తంగా ఆరోగ్య స్థితిని తనిఖీ చేస్తారు. కానీ, కొన్నిసార్లు సాంకేతిక లోపం, మానవ తప్పిందాల వల్ల %ఎ×ఎ% సోకిన వ్యక్తుల రక్తాన్ని సేకరిస్తున్నారు. ఇటీవల మధ్యప్రదేశ్?లో సత్నాలో.. తలసీమియాతో బాధపడుతున్న ఆరుగురు చిన్నారులకు రక్త మార్పిడి కారణంగా హెచ్?ఐవీ సోకింది. ఇలాంటి దారుణమైన సంఘటనలు అనేకం బయటపడ్డాయి. ఇలాంటి నిర్వహణ లోపాలు ఎంతో మందికి ప్రాణసంకటాలవుతున్నాయి.

కలుషిత రక్తం: హెచ్ఐవీ సోకిన వ్యక్తి రక్తాన్ని ఆరోగ్యవంతులైన వారికి ఎక్కించినప్పుడు, ఆ వైరస్ నేరుగా రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తుందని %ఔనూ% అధ్యయనం పేర్కొంది. విండో పీరియడ్ : ఒక వ్యక్తికి వైరస్ సోకిన కొత్తలో, వారి రక్త పరీక్షల్లో హెచ్ఐవీ వెంటనే బయటపడకపోవచ్చు. ఈ కాలాన్ని 'విండో పీరియడ్' అంటారు. ఈ సమయంలో హెచ్?ఐవీ సోకిన దాత రక్తాన్ని పరీక్షించినా నెగటివ్‌గా వచ్చే అవకాశం ఉంటుంది. కానీ వారి రక్తంలో వైరస్ ఉంటుంది. అటువంటి రక్తాన్ని ఇతరులకు ఎక్కించినప్పుడు వారికి వ్యాధి సంక్రమిస్తుంది. ప్రస్తుతం కఠినమైన స్క్రీనింగ్ ప్రోటోకాల్స్ ఉన్నప్పటికీ ప్రారంభ "విండో పీరియడ్"లో ఇన్ఫెక్షన్లను గుర్తించలేకపోవచ్చని జర్నల్ ప్రచురించింది.

### లోప భూయిష్ట పరీక్షలు :

బ్లడ్ బ్యాంకులలో రక్తాన్ని సరిగ్గా పరీక్షించకపోవడం లేదా సిబ్బంది నిర్లక్ష్యం వల్ల కలుషిత రక్తం సరఫరా అయ్యే అవకాశం ఉంది.

కలుషిత సూదులు : రక్తమార్పిడి సమయంలో వాడే సూదులు లేదా ఇతర పరికరాలు హెచ్ఐవీ సోకిన రక్తంతో కలుషితమై ఉంటే, వాటి ద్వారా కూడా వైరస్ వ్యాప్తి చెందుతుందని

# తాగి డ్రైవింగ్ వద్దుడ ఉచిత రైడ్ వినియోగించుకోండి...

## ప్రమాదాల నివారణకు టీజీపీడబ్ల్యూయూ కీలక నిర్ణయం...

## రాత్రి 11 నుంచి 1 వరకు 500 వాహనాలతో ఉచిత రైడ్లు...

## మందుబాబులకు గిగ్ వర్కర్స్ యూనియన్ ఉచిత రవాణా సేవలు...

హైదరాబాద్, **ఆకాంక్ష డిసెంబర్ 31:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ టీజీపీడబ్ల్యూయూ వినూత్న నిర్ణయం తీసుకుంది. న్యూఇయర్ పార్టీల్లో మద్యం తాగిన వారు సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకునేలా ఉచిత రవాణా సేవలను అందిస్తున్నట్లు యూనియన్ అధికారికంగా ప్రకటించింది.డిసెంబర్ 31 రాత్రి 11 గంటల నుంచి అర్ధరాత్రి 1 గంట వరకు ఈ ఉచిత రవాణా సేవలు అందుబాటులో ఉంటాయని యూనియన్ ప్రతినిధులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ట్రై కమిషనరేట్ల పరిధి అయిన హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్లలో ఎక్కడి నుంచైనా ఈ సేవలను వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.నగర వ్యాప్తంగా ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు ప్రత్యేకంగా 500 వాహనాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఇందులో క్యాబ్‌లు, ఆటోలు, ఎలక్ట్రిక్ బైక్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. పార్టీల అనంతరం మద్యం మత్తులో వాహనాలు నడపకుండా, భద్రంగా ఇంటికి చేరేందుకు ఈ ఉచిత రైడ్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని యూనియన్ అభిప్రాయపడింది. ఉచిత రవాణా సేవలను పొందాలనుకునే వారు 8977009804 నంబర్‌ను సంప్రదించాలని యూనియన్ సూచించింది. ప్రజల ప్రాణ భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, మద్యం మత్తులో డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలను నివారించడానికే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని టీజీపీడబ్ల్యూయూ స్పష్టం చేసింది.నగరవాసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, సురక్షితంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని యూనియన్ ఆకాంక్షించింది. తాగిన మైకంలో వాహనాలు నడపకుండా, తమ ఉచిత రవాణా సేవలను వినియోగించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# పాలెం సెంట్రల్ డ్రగ్ స్టోర్‌లో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ...

## ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరతకు తావులేదు...

## డా. రవి కుమార్ నాయక్ స్పష్టం



నాగర్‌కర్నూల్, **ఆకాంక్ష డిసెంబర్ 31:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు అవసరమైన ఔషధాలు నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని, మందుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డీఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్ నాయక్ గారు స్పష్టం చేశారు. బుధవారం పాలెంలోని జిల్లా కేంద్ర ఔషధ నిల్వ కేంద్రం (సెంట్రల్ డ్రగ్ స్టోర్)ను ఆయన ఆకస్మికంగా సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా డ్రగ్ స్టోర్‌లో ఉన్న వివిధ రకాల మందుల నిల్వలను, వాటికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను డీఎంహెచ్ఓ నిశితంగా పరిశీలించారు. మందుల సరఫరా వినియోగం, నిల్వల నిర్వహణ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారమే జరగాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రిలోనూ మందుల కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో సరఫరా కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 'ఈ-ఔషధి' పోర్టల్‌లో మందుల వివరాల నమోదు విధానాన్ని పరిశీలించిన డా. రవి కుమార్ నాయక్ గారు, ఆన్‌లైన్‌లో నమోదైన నిల్వలకు భౌతికంగా ఉన్న నిల్వలకు మధ్య ఎలాంటి వ్యత్యాసం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. రికార్డుల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, చిన్న తప్పిదాలకైనా అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మందుల గడువు తేదీలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించిన డీఎంహెచ్ఓ, గడువు ముగిసిన లేదా ముగియబోయే మందులను సకాలంలో గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.నాణ్యత లేని మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉండే ప్రసక్తే లేదని, ప్రజారోగ్యం విషయంలో రాజీ పడే ప్రశ్నే లేదని ఆయన కఠినంగా హెచ్చరించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన మందులు సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది బాధ్యతగా పని చేయాలని మందుల పంపిణీ వ్యవస్థ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని డా. రవి కుమార్ నాయక్ గారు పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ పని చేస్తోందని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, ఎంపీఎచ్ఈఓ రాజేష్, డ్రగ్ స్టోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీలకుంట యువతకు చదువు వెలుగు

## గ్రంథాలయ మంజూరుకు అడుగు ముందుకు

ఓదెల,**డిసెంబర్ 31(ఆకాంక్ష)** : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామానికి గ్రంథాలయ సౌకర్యం కల్పించాలనే డిమాండ్‌కు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సానుకూల హామీ ఇచ్చారు. జీలకుంట గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యుడు వేణు బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.గ్రామంలోని యువత, విద్యార్థులకు చదువులో మరింత ప్రోత్సాహం అందించడంతో పాటు విద్యాభివృద్ధికి గ్రంథాలయం ఎంతో అవసరమని వారు ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు గ్రంథాలయ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పుస్తకాలు, దినపత్రికలు, పోటీ పరీక్షల కోసం అవసరమైన సమాచారంతో కూడిన గ్రంథాలయం ఏర్పాటైతే గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయబడుతుందని తెలిపారు. ఈ విజ్ఞప్తికి స్పందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ జీలకుంట గ్రామానికి గ్రంథాలయ సౌకర్యం కల్పించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. త్వరలోనే సంబంధిత అధికారులతో చర్చించి ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు.చైర్మన్ హామీపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రంథాలయం ఏర్పాటుతో గ్రామంలోని విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని, యువతకు సరైన మార్గనిర్దేశం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జీలకుంట గ్రామ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# యాషెస్?లో ఆస్ట్రేలియా 'హ్యాట్రిక్' విక్టరీ- ఇంగ్లాండ్ వరుసగా మూడో ఓటమి

## 2025 యాషెస్?లో ఆస్ట్రేలియా ఆధిపత్యం- మూడో టెస్టులోనూ ఇంగ్లాండ్ ఓటమి- రెండు మ్యాచ్?లు మిగిలుండగానే సిరీస్ కైవసం చేసుకున్న ఆసీస్

యాషెస్ సిరీస్? 2025లో ఆతిథ్య ఆస్ట్రేలియా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ వరుసగా మూడో టెస్టులోనూ విజయం సాధించింది. అడిలైడ్ వేదికగా జరిగిన మూడో మ్యాచ్?లో ఇంగ్లాండ్?పై ఆసీస్ 82 పరుగుల తేడాతో నెగ్గింది. 435 పరుగుల భారీ టార్గెట్?తో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 352 పరుగులకే ఆలౌటైంది. జాక్ క్రాలీ (85 పరుగులు), జెమీ స్మిత్ (60 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో విల్ జాక్స్ (41 పరుగులు), బ్రెండన్ కార్స్ (39 పరుగులు) పోరాడినా ఫలితం దక్కలేదు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, నాథన్ లైయన్ తలో 3, స్కాట్ బోలాండ్ ఒక వికెట్ పడగొట్టారు. 435 పరుగుల భారీ లక్ష్యంతో దిగిన ఇంగ్లాండ్ ప్రారంభంలోనే బెన్ డకెట్ (4) వికెట్ కోల్పోయింది. ఆ తర్వత ఒలీ పోప్ (17) కూడా నిరాశ పర్చాడు. అయితే జో రూట్ (39 పరుగులు, 63 బంతులు) కాస్త కుదురుకున్నట్లే కనిపించినా, అతడిని కమిన్స్? పెవిలియన్?కు పంపాడు. హ్యారీ బ్రూక్ (30), బెన్ స్టోక్స్ (5) స్వల్ప స్కోర్లకే వెనుదిరగడంతో ఇంగ్లాండ్ కష్టాల్లో పడింది. ఈ సమయంలో జెమీ స్మిత్, విల్ జాక్స్ క్రీజులో నిలబడ్డారు. దీంతో ఇంగ్లాండ్ విజయంపై ఆశలు కలిగాయి. కానీ చివర్లో మళ్లీ పట్టు బిగించిన ఆసీస్ వరుస వికెట్లు కూల్చి విజయం సాధించింది.

### కేరీ, హెడ్ భారీ ఇన్నింగ్స్?లు

తొలి ఇన్నింగ్స్?లో సెంచరీ (107 పరుగులు), రెండో ఇన్నింగ్స్?లో హాఫ్ సెంచరీ (72 పరుగులు)తో రాణించిన అలెక్స్ కేరీకి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. రెండో ఇన్నింగ్స్?లో ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (170 పరుగులు) భారీ సెంచరీతో అదరగొట్టడడంతో ఆసీస్? ప్రత్యర్థి ముంగిట భారీ లక్ష్యాన్ని ఉంచగలిగింది.

### మిచెల్ స్టార్క్ ఏ50

2025లో టెస్టు మ్యాచ్?ల్లో ఆస్ట్రేలియా స్టార్ పేసర్ అత్యుత్తమ ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఈ ఏడాది స్టార్క్ ఇప్పటిదాకా 10 మ్యాచ్?లు ఆడగా, మొత్తం 51 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మూడుసార్లు 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. తాజా విజయంతో ఐదు టెస్టుల సిరీస్?ను మరో రెండు మ్యాచ్?లు మిగిలుండగానే ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. గతేడాది కూడా నెగ్గిన ఆస్ట్రేలియా ఇప్పుడు సిరీస్?ను మరోసారి రిటైన్ చేసున్నట్లైంది. అటు ఇంగ్లాండ్ వరుసగా మూడో ఓటమి మూటగట్టుకొని యాషెస్?ను చేజార్చుకుంది. మిగిలిన టెస్టుల్లోనైనా నెగ్గి పరువు దక్కించుకోవాలని స్టోక్స్ సేన భావిస్తోంది. కాగా, నవంబర్ 21న ప్రారంభమైన ఈ సిరీస్?లో ఆసీస్? వరుసగా మూడో విజయం నమోదు చేసింది.పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్?లో 8 వికెట్లతో, బ్రిస్బేన్ టెస్టులోనూ 8 వికెట్లతో విజయం సాధించిన ఆసీస్, తాజా మ్యాచ్?లో 82 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో ప్రతిష్టాత్మక యాషెస్?ను దక్కించుకుంది. ఇక ఇరుజట్ల మధ్య నాలుగో టెస్టు డిసెంబర్ 26న ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్?కు మెల్?బోర్న్ వేదిక కానుంది.సంక్షిప్త స్కోర్లు ఆస్ట్రేలియా- 371 349 ఇంగ్లాండ్

# గ్లోబల్ క్యాప్టివ్ సెంటర్ల మ్యాప్‌లో భాగ్యనగరం.. ఇక ఉద్యోగాల జాతరే!




గ్లోబల్ క్యాప్టివ్ సెంటర్ల లీజింగ్ రేసులో హైదరాబాద్ మహానగరం దూకుడు పెంచుతోంది. దేశవ్యాప్తంగా గ్లోబల్ సెంటర్ల ఆకర్షణలో భాగ్యనగరం కీలక స్థానాన్ని దక్కించుకుంది. తాజా సర్వేల్లో హైదరాబాద్ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. సావిల్స్ ఇండియా విడుదల చేసిన తాజా అధ్యయనంలో ఈ స్థానం దక్కింది. గ్లోబల్ క్యాప్టివ్ సెంటర్ల లీజింగ్ రేసులో హైదరాబాద్ మహానగరం దూకుడు పెంచుతోంది. దేశవ్యాప్తంగా గ్లోబల్ సెంటర్ల ఆకర్షణలో భాగ్యనగరం కీలక స్థానాన్ని దక్కించుకుంది. తాజా సర్వేల్లో హైదరాబాద్ దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. సావిల్స్ ఇండియా విడుదల చేసిన తాజా అధ్యయనంలో ఈ గౌరవం దక్కింది. 2020 నుంచి 2024 మధ్యకాలంలో హైదరాబాద్‌లో జీసీసీలు తమ కార్యకలాపాల కోసం మొత్తం 1.86 కోట్ల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ క్యాప్టివ్ సెంటర్లు (%+జజం%) ఏర్పాటు చేసే నగరాల్లో హైదరాబాద్ కీలక స్థానాన్ని సంపాదించుకుంది. దేశవ్యాప్తంగా జీసీసీల లీజింగ్‌లో హైదరాబాద్ 17 శాతం వాటాతో రెండో స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో బెంగళూరు 38 శాతం వాటాతో మొదటి స్థానంలో ఉండగా, పుణె 14 శాతం, చెన్నై 11 శాతం, ఢిల్లీ ఎన్సీఆర్ 11 శాతం, ముంబై 8 శాతంతో తదుపరి స్థానాల్లో ఉన్నాయి. మొత్తం లీజింగ్‌లో తొలి మూడు నగరాలే 86 శాతం వాటాను కలిగి ఉండటం గమనార్హం..! సావిల్స్ నివేదిక ప్రకారం, 2020%-%24 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా వాణిజ్య సంస్థలు 262 మిలియన్ చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకోగా, అందులో జీసీసీల వాటా 112 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైంది. అంటే మొత్తం లీజింగ్‌లో జీసీసీల వాటా 43 శాతంగా ఉంది. భవిష్యత్తులో కూడా జీసీసీల విస్తరణ కొనసాగుతుందని నివేదిక అంచనా వేస్తోంది. 2025 నుంచి 2030 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా జీసీసీలు సుమారు 3 కోట్ల చదరపు అడుగుల కొత్త కార్యాలయ స్థలాన్ని లీజుకు తీసుకునే అవకాశం ఉందని సావిల్స్ ఇండియా విశ్లేషించింది. హెల్త్ కేర్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ జీసీసీలకు ముఖ్య కేంద్రంగా మారిందని నివేదిక పేర్కొంది. టెక్నాలజీ, హెల్త్ కేర్, ఫార్మా, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాలకు చెందిన సంస్థలు తమ గ్లోబల్ సెంటర్ల ఏర్పాటుకు హైదరాబాద్‌ను ప్రాధాన్యతగా ఎంచుకుంటున్నాయి. నైపుణ్యం కలిగిన యువత లభ్యత, అంతర్జాతీయ నగరాలతో పోలిస్తే తక్కువ జీవన వ్యయం, సరసమైన కార్యాలయ అద్దెలు, హైబ్రిడ్ వర్క్ మోడళ్లకు అనుకూల వాతావరణం వంటి అంశాలు జీసీసీలను ఆకర్షిస్తున్న ప్రధాన కారణాలుగా సావిల్స్ నివేదిక పేర్కొంది. అలాగే పర్యావరణ అనుకూల కార్యాలయాలపై పెరుగుతున్న దృష్టి కూడా నగరానికి అదనపు ఆకర్షణగా మారింది. ప్రస్తుతం దేశంలో సుమారు 1,800 జీసీసీలు పనిచేస్తుండగా, వీటిలో దాదాపు 19 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. 2030 నాటికి దేశవ్యాప్తంగా జీసీసీల సంఖ్య 2,200కు చేరి, ఉపాధి అవకాశాలు 28 లక్షలకు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. ఈ వృద్ధిలో హైదరాబాద్ కీలక నగరంగా కొనసాగనుందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# కారు లోన్ తీసుకుంటున్నారా..?

# ఏ బ్యాంకుల్లో తక్కువ వడ్డీ ఉందంటే..?



కారు లోన్ చాలామంది బ్యాంకుల నుంచి తీసుకుంటూ ఉంటారు. ఏ బ్యాంక్ నుంచి కారు లోన్ తీసుకుంటే మంచిదని ఆలోచించి తీసుకుంటారు. తక్కువ వడ్డీ, తక్కువ ప్రాసెసింగ్ ఫీజులు ఉండే బ్యాంకుల కోసం చూస్తారు. ప్రస్తుతం మార్కెట్‌లో కారు లోన్‌పై బ్యాంకులు వడ్డీలు ఇలా వసూలు చేస్తున్నాయి.

కుటుంబ అవసరాల కోసం కొత్త కారు కొనాలనే కోరిక చాలామందికి ఉంటుంది. కానీ ఆర్థిక స్తోమత వల్ల కొనుగోలు చేయలేరు. కారు కొనాలంటే లక్షలు ఖర్చు అవుతుంది. సామాన్య, మధ్యతరగతి ప్రజలు కూడబెట్టుకున్న సొమ్ము అందుకు సరిపోదు. దీంతో కొంతమంది వ్యక్తుల నుంచి అప్పు తీసుకుని కారు కొనుగోలు చేస్తే.. మరికొంతమంది బ్యాంక్ నుంచి కారు లోన్ తీసుకుంటూ ఉంటారు.



**1 / 5**

దాదాపు అన్ని బ్యాంకులు కారు లోన్ మంజూరు చేస్తున్నాయి. సిబిల్ స్కోర్‌ను బట్టి వడ్డీని నిర్ణయిస్తున్నాయి. మీ క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువ ఉంటే తక్కువ వడ్డీకే కారు లోన్ పొందవచ్చు. గరిష్ఠంగా 7 సంవత్సరాల్లో మీరు తీసుకున్న కారు లోన్ తిరిగి ఈఎంఐ రూపంలో చెల్లించే అవకాశం కల్పిస్తున్నాయి. కొన్ని బ్యాంకులు కారు ధరపై 100 శాతం ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తుండగా.. మరికొన్ని బ్యాంకులు 80 శాతం వరకు ఇస్తున్నాయి

**2 / 5**

కారు లోన్ తీసుకోవాలంటే ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర ఛార్జీలు చాలానే ఉంటాయి. ఇక వడ్డీ రేటు కూడా బ్యాంకులను బట్టి మారుతూ ఉంటుంది. అందుకే మీకు తక్కువ వడ్డీ రేటు ఆఫర్ చేసే బ్యాంకులను ఎంచుకోవడం ఉత్తమం. ప్రస్తుతం బ్యాంకులు కారు రుణంపై 7 శాతం నుంచి 12 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి.

**3 / 5**

ఎస్‌బీఐలో 8.85 శాతం నుంచి వడ్డీ రేట్లు మొదలవుతుండగా.. హెచ్‌డీఎఫ్‌సీ 9 శాతం, ఐసీఐసీఐ 9.15 శాతం, యూనియన్






బ్యాంక్ 7.80 శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 7.85 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 8.60 శాతం, యాక్సిస్ బ్యాంక్ 8.90 శాతం, ఐడీఎఫ్‌సీ 9.99 శాతం నుంచి వడ్డీ రేట్లు మొదలవుతున్నాయి. మీ సిబిల్ స్కోర్‌ను బట్టి వడ్డీ రేట్లు నిర్ణయిస్తారు.

**4 / 5**

ఇక ఫెడరల్ బ్యాంక్ 10 శాతం, కరూర్ వైశ్యా బ్యాంక్ 9 శాతం, కర్ణాటక బ్యాంక్ 8 శాతం, ఐడీబీఐ 7.95 శాతం, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 7.80 శాతం, టాటా క్యాపిటల్ 70.75 శాతం, కెనరా బ్యాంక్ 7.70 శాతం నుంచి కార్ల లోన్లపై వడ్డీ రేట్లు వసూలు చేస్తోంది.

# వారెవ్వా.. ఈపీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్ అంటే ఇదికదా..

# ఇక డబ్బు విత్‌డ్రా చాలా ఈజీ..!

ఏటీఎం లేదా యూపీఐ ద్వారా పీఎఫ్ డబ్బులను విత్ డ్రా చేసుకునే అవకాశాన్ని కల్పిస్తామని కేంద్ర ప్రభుత్వం ఎప్పటినుంచో చెబుతోంది. గత కొద్ది నెలల క్రితమే ఈ నిర్ణయం ప్రకటించగా.. ఎప్పటినుంచి అమల్లోకి తెస్తారనే దానిపై స్పష్టత లేకపోవడంతో ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఈపీఎఫ్ వినియోగదారులకు సులువుగా సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త రూల్స్ తీసుకొస్తుంది. పీఎఫ్ అకౌంట్లోని డబ్బులను ఈజీగా తీసుకునే వెసులుబాటు కల్పించేందుకు టెక్నాలజీని ఉపయోగించుకుని కొత్త పద్ధతులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా ఏటీఎం, యూపీఐ ద్వారా తమ పీఎఫ్ ఖాతాలోని డబ్బులను తీసుకునేలా ఏర్పాట్లు చేస్తోంది. ఈ నిర్ణయం ప్రకటించి చాలా రోజులైనా ఎప్పటినుంచి అమలు చేస్తారనే దానిపై ఎటువంటి క్లారిటీ రాలేదు. దీంతో ఉద్యోగులు ఈ సదుపాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఆ విషయంపై కేంద్ర ప్రభుత్వం ఫుల్ క్లారిటీ ఇచ్చింది. ఎప్పటినుంచి అమలు చేస్తామనేది ముహూర్తం ఖరారు చేసింది.

**అమల్లోకి ఎప్పటినుంచంటే..?**

పీఎఫ్ అకౌంట్లోని సొమ్మును ఏటీఎం, యూపీఐ ప్లాట్‌ఫామ్స్ సహాయంతో విత్ డ్రా చేసుకునే సౌకర్యాన్ని 2026 మార్చిలోపు




అమల్లోకి తీసుకొస్తామని కేంద్ర కార్మికశాఖ మంత్రి మాన్‌సుఖ్ మాండవీయ ప్రకటించారు. ఈ మేరకు దీనికి సంబంధించి కొత్త టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి డాక్యుమెంట్స్ చూపించకుండా ఇక నుంచి పీఎఫ్ ఖాతాదారులు తమ అకౌంట్లోని 75 శాతం సొమ్మును విత్ డ్రా చేసుకోవచ్చని తెలిపారు. డబ్బులు నిమిషాల్లోనే తీసుకునేందుకు ఏటీఎం, యూపీఐ సౌకర్యం అందుబాటులోకి తెచ్చే ప్రక్రియ కొనసాగుతోందని, దీని కోసం సరికొత్త టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. 2026 మార్చిలోగానే ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని మాండవీయ పేర్కొన్నారు.

**ఏటీఎం ద్వారా ఎలా అంటే..?**

పీఎఫ్ అకౌంట్‌ను బ్యాంక్ అకౌంట్‌తో లింక్ చేయడం ద్వారా ఖాతాదారులు డెబిట్ కార్డుతో పీఎఫ్ అకౌంట్లోని డబ్బులను సులువుగా విత్ డ్రా చేసుకోవచ్చని కేంద్రమంత్రి వివరించారు. ఈ ప్రక్రియ ఇప్పటికే చేపడుతున్నట్లు చెప్పారు. ఇక ఇప్పటికే యూఏఎన్ నెంబర్‌తో ఆధార్ లింక్ చేయడం పూర్తయిందని, ఇకపై బ్యాంక్ అకౌంట్‌తో పీఎఫ్ అకౌంట్‌ను లింక్ చేసే ప్రక్రియ చేపడుతున్నట్లు వివరించారు. ఇక నుంచి అకౌంట్లోని డబ్బులను ఉపంసహరించుకోవడానికి ఎలాంటి ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదని, నిమిషాల్లోనే డెబిట్ కార్డు, యూపీఐ విధానం ద్వారా ఉపసంహరించుకోవచ్చని మాండవీయ తెలిపారు.

**25 శాతం మినహాయించి**

గతంలో పీఎఫ్ డబ్బులు విత్ డ్రా చేసుకోవాలంటే కఠిన నిబంధనలు అమల్లో ఉండేవి. ఎందుకు విత్ డ్రా చేసుకుంటారనేది ఆధారాలతో సహా డాక్యుమెంట్స్ సమర్పించాల్సి వచ్చేది. ఆధారాలను ఈపీఎఫ్‌వో అధికారులు పరిశీలించి డబ్బులు అకౌంట్లో జమచేసేవారు. దీనికి రెండు లేదా మూడు రోజుల సమయం పట్టేది. ఇక పీఎఫ్ అకౌంట్‌లోని మొత్తం డబ్బులను విత్ డ్రా చేసుకోవడానికి వీలు పడేది కాదు.

# టాటా సియెర్రా బుకింగ్స్ ప్రారంభం..

# ధర, ఫీచర్స్ గురించి తెలుసా?



టాటా సియెర్రా ప్రీమియం క్యాబిన్‌ను కలిగి ఉంది. డ్యాష్‌బోర్డ్‌లో మూడు స్క్రీన్‌లు ఉన్నాయి. ఒకటి డ్రైవర్ కోసం, రెండు ఇన్ఫోటైన్‌మెంట్ కోసం. కంటెంట్‌ను సులభంగా పంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. టాటా కర్వ్‌ను కలిగి ఉన్న ఫోర్-స్పోక్ స్టీరింగ్ వీల్, ప్రకాశవంతమైన టాటా లోగో.. టాటా మోటార్స్ నవంబర్ 2025లో సియెర్రా ని భారత మార్కెట్లో విడుదల చేసింది. లాంచ్ సమయంలో ప్రారంభ ధర రూ.11.49 లక్షలు (ఎక్స్-షోరూమ్). మిగిలిన వేరియంట్‌ల ధరలు ఇటీవల ప్రకటించింది కంపెనీ. ఇప్పుడు కంపెనీ అన్ని వేరియంట్‌ల ధరలను వెల్లడించిన తర్వాత బుకింగ్‌లు కూడా ప్రారంభమయ్యాయి. ఆసక్తిగల కస్టమర్‌లు రూ.21,000 టోకెన్ మొత్తంతో దీన్ని బుక్ చేసుకోవచ్చు. కంపెనీ త్వరలో %ాఖఎ% డెలివరీలను ప్రారంభిస్తుంది టాటా సియెర్రా ప్రీమియం క్యాబిన్‌ను కలిగి ఉంది. డ్యాష్‌బోర్డ్‌లో మూడు స్క్రీన్‌లు ఉన్నాయి. ఒకటి డ్రైవర్ కోసం, రెండు ఇన్ఫోటైన్‌మెంట్ కోసం. కంటెంట్‌ను సులభంగా పంచుకోవడానికి వీలు కల్పిస్తుంది. టాటా కర్వ్‌ను కలిగి ఉన్న ఫోర్-స్పోక్ స్టీరింగ్ వీల్, ప్రకాశవంతమైన టాటా లోగో, టచ్ కంట్రోల్‌లను కలిగి ఉంది. ఇంకా %ాఖఎ%లో 12-స్పీకర్ %జీదీూ% సౌండ్ సిస్టమ్, సెగ్మెంట్-ఫస్ట్ సోనిక్‌షాఫ్ట్ సౌండ్‌బార్, డ్యూయల్-జోన్ క్లైమేట్ కంట్రోల్, భారతదేశపు అతిపెద్ద పనోరమిక్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఛార్జింగ్, వెనుక సన్‌షేడ్‌లు, వెంటిలేటెడ్, పవర్డ్ ఫ్రంట్ సీట్లు ఉన్నాయి. మెరుగైన సౌకర్యం కోసం క్యాబిన్ సాఫ్ట్-టచ్ మెటీరియల్స్, ఫ్లోటింగ్ ఆర్మ్‌రెస్ట్‌ను కలిగి ఉంది. ఇది ఆధునిక, విలాసవంతమైన రూపాన్ని ఇస్తుంది. లుక్, డిజైన్: టాటా సియెర్రా డిజైన్ పాత మోడల్ నుండి ప్రేరణ పొందిన బాక్సీ ఆకారాన్ని కలిగి ఉంది. కానీ అనేక కొత్త, ఆధునిక అంశాలను కలిగి ఉంది. ఈ నిటారుగా, బలమైన వైఖరిని కలిగి ఉంది. ముందు భాగంలో %ాజుణ% హెడ్‌లైట్లు, %ణ=ా%లు, బ్రాండ్ లోగో, సియెర్రా బ్యాడ్జింగ్‌తో సహా గ్లోస్-బ్లాక్ యాక్సెంట్‌లు ఉన్నాయి. ముందు బంపర్‌లో స్కిడ్ ప్లేట్, డ్యూయల్ ఫాగ్ లైట్లు కూడా ఉన్నాయి. భద్రతా లక్షణాలు: భద్రత పరంగా టాటా సియెర్రా లెవల్ 2 ని కలిగి ఉంది. ఇందులో ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, 360-డిగ్రీ కెమెరా, డ్యూయల్ బ్లైండ్ స్పాట్ మానిటరింగ్, 21-ఫంక్షన్ (ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్) ఉన్నాయి. అదనంగా ఎస్‌యూవీ ఆరు ఎయిర్‌బ్యాగులు, సీట్‌బెల్ట్ ప్రిటెన్షనర్లు, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్‌లు, అన్ని ప్రయాణికులకు 3-పాయింట్ సీట్ బెల్టులు వంటి ముఖ్యమైన భద్రతా లక్షణాలను కూడా అందిస్తుంది. ఇంజిన్, పవర్‌ట్రెయిన్: టాటా సియెర్రా పెట్రోల్ వేరియంట్ కంపెనీ కొత్త 1.5-లీటర్, 4-సిలిండర్, డైరెక్ట్ ఇంజెక్షన్ టర్బో ఇంజిన్‌తో వస్తుంది. ఇది 160%, 255 టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది నుండి 6-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో జత చేసింది. అదనంగా సహజంగా ఆశించిన పెట్రోల్ ఇంజిన్ అందుబాటులో ఉంది. ఇది 106 , 145 చీఎ% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది మెరుగైన ఇంధన సామర్థ్యం కోసం అట్కిన్సన్ సైకిల్‌పై పనిచేస్తుంది. అలాగే 6-స్పీడ్ మాన్యువల్ లేదా 7-స్పీడ్ డ్యూయల్-క్లచ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్‌తో ఉంటుంది. డీజిల్ వేరియంట్ సియెర్రా సుపరిచితమైన 1.5-లీటర్ ఇంజిన్‌ను కలిగి ఉంది. ఇది 118 ని ఉత్పత్తి చేస్తుంది. 6-స్పీడ్ మాన్యువల్ (260 టార్క్), 6-స్పీడ్ ఆటోమేటిక్ (280 % టార్క్) గేర్‌బాక్స్ ఎంపికలతో లభిస్తుంది.

# కస్టమర్లకు గుడ్‌న్యూస్..

# అబ్బురపరిచే ఫీచర్లతో యోనో 2.0 యాప్..




దేశంలోనే ఎక్కువ కస్టమర్లు కలిగి ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిటల్ సేవలను మరింతగా విస్తరిస్తోంది. ఇందుకోసం మొబైల్ బ్యాంకింగ్ యాప్ యోనో ఉండగా.. ఇప్పుడు దానికి సరికొత్త ఫీచర్లతో అప్‌గ్రేడ్ చేసింది. మంగళవారం యోనో 2.0 వెర్షన్ యాప్‌ను రిలీజ్ చేసింది. దీని ప్రత్యేకతలు ఇవే.. దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో అగ్రగామిగా ఉన్న ఎస్బీఐ తమ కస్టమర్ల కోసం ఎప్పటికప్పుడు కొత్త కొత్త సౌకర్యాలను అందుబాటులోకి తెస్తోంది. వినియోగదారులు సులువుగా బ్యాంక్ సేవలు ఉపయోగించుకునేలా సరికొత్త టెక్నాలజీని ప్రవేశపెడుతోంది. బ్యాంక్ బ్రాంచ్‌ను విజట్ చేయకుండానే ఇంట్లోనే ఉండి మొబైల్ ద్వారా అన్నీ సేవలు పొందేలా డిజిటల్ సేవలను విస్తరిస్తోంది. డిజిటల్ సేవలు పొందేందుకు ఎస్బీఐ కస్టమర్లకు యోనో యాప్ అందుబాటులో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ యాప్‌ను అప్‌గ్రేడ్ చేస్తూ సరికొత్త ఫీచర్లతో యోనో 2.0 వెర్షన్‌ను ఎస్‌బీఐ మంగళవారం లాంచ్ చేసింది. ఈ యాప్‌లో కొత్తగా ఎలాంటి సేవలు అందుబాటులోకి వచ్చాయనేది తెలుసుకుందాం.

**మరింత వేగంగా పేమెంట్స్**

కొత్త వెర్షన్‌లో మరింత వేగంగా డిజిటల్ ప్రాసెస్ జరిగేలా రూపొందించారు. బ్యాలెన్స్ చెక్ చేసుకోవాలన్నా, డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయాలన్నా లేదా బిల్లుల చెల్లింపు, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(%ఖూ×%) సేవలు మరింత వేగంగా, సరళంగా ఈ కొత్త వెర్షన్‌లో ఉపయోగించుకోవచ్చు. యూపీఐ యాప్స్ ఫోన్ పే, గూగుల్ పేకు పోటీగా వేగంగా బ్యాంకింగ్ సేవలు అందించేలా ఎస్బీఐ అప్‌గ్రేడ్ వెర్షన్ లాంచ్ చేసింది. అలాగే ఇందులో భద్రతా ఫీచర్లను కూడా మరింతగా జోడించారు. ఏవైనా లావాదేవీలు చేసేటప్పుడు వన్ టైమ్ పాస్‌వర్డ్ ప్రక్రియ జోడించింది. దీని వల్ల కస్టమర్లకు అదనపు భద్రత ఉండనుంది. ఇక వేగంగా లావాదేవీలు జరిగేలా యాప్‌ను అప్‌డేట్ చేయడం ద్వారా లావాదేవీలు ఫెయిల్ అయ్యే ఛాన్స్ చాలా తక్కువగా ఉంటుంది.

**టార్గెట్ 20 కోట్లు**

ప్రస్తుతం యోనో యాప్‌ను 9 నుంచి 10 కోట్ల మంది కస్టమర్లు వాడుతున్నట్లు ఎస్‌బీఐ తెలిపింది. ఈ సంఖ్యను 20 కోట్లకు తీసుకెళ్లేలా లక్ష్యం పెట్టుకుంది. మరింత మంది కస్టమర్లను డిజిటల్ సేవలు పొందేలా చేయాలని అనుకుంటోంది. డిజిటల్ సేవల్లో సహాయం చేసేందుకు డిజిటల్ సపోర్ట్ సిబ్బందిని కూడా ఎస్‌బీఐ పెంచనుంది. రాబోయే ఎనిమిది నెలల్లో దాదాపు 6,500 మంది డిజిటల్ సపోర్ట్ సిబ్బందిని బ్రాంచుల్లో నియమించుకోవాలని అనుకుంటోంది. అలాగే యోనో యాప్‌లో డిజిటల్ సేవలకు సర్వీస్ ఛార్జీలను తగ్గించనుంది. దీంతో రానున్న రోజుల్లో ఎస్బీఐ కస్టమర్లు డిజిటల్ బ్యాంకింగ్‌లో సరికొత్త అనుభూతిని పొందనున్నారు.




# జియో 90 రోజుల ప్లాన్ గురించి మీకు తెలుసా?

# తక్కువ ధరల్లో ఎక్కువ బెనిఫిట్స్!

ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో చేర్చిన ఇతర ప్రయోజనాలలో జియో %ూ×% క్లౌడ్, జియో టీవీకి ఉచిత యాక్సెస్ ఉన్నాయి. జియో క్లౌడ్ 50% ఉచిత నిల్వను అందిస్తుంది. కంపెనీ ఇటీవల గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం.. జియో తన చౌక రీఛార్జ్ ప్లాన్‌ల కారణంగా వినియోగదారులకు ఇష్టమైనదిగా మారింది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో వివిధ రకాల ప్రయోజనాలను అందించే అనేక చౌక రీఛార్జ్ ప్లాన్‌లు ఉన్నాయి. రిలయన్స్ జియో 90 రోజుల చెల్లుబాటుతో ఇలాంటి చౌక ప్లాన్‌ను అందిస్తుంది. ఇది అపరిమిత కాలింగ్, డేటా, ఇతర ప్రయోజనాలను అందిస్తోంది. వినియోగదారులు రోజుకు కేవలం రూ.10 ఖర్చు చేస్తే రూ.35,100 వరకు విలువైన ప్రయోజనాలను పొందుతారు. రిలయన్స్ జియో నుండి వచ్చిన ఈ 90 రోజుల తక్కువ ధర రీఛార్జ్ ప్లాన్ ధర రూ.899. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌తో కంపెనీ భారతదేశం అంతటా అపరిమిత ఉచిత కాలింగ్‌ను అందిస్తోంది. అదనంగా వినియోగదారులు ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని కూడా పొందుతారు. ఈ ప్లాన్ 2%+దీ% రోజువారీ హై-స్పీడ్ డేటా, 100 ఉచిత లతో వస్తుంది. అదనంగా కంపెనీ 20%+దీ% అదనపు డేటాను అందిస్తోంది. అదనంగా ఈ ప్లాన్ వినియోగదారులకు అపరిమిత 5% డేటాను అందిస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో చేర్చిన ఇతర ప్రయోజనాలలో జియో క్లౌడ్, జియో టీవీకి ఉచిత యాక్సెస్ ఉన్నాయి. జియో క్లౌడ్ 50% ఉచిత నిల్వను అందిస్తుంది. కంపెనీ ఇటీవల గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం వినియోగదారులకు రూ.35,100 ధరకు జెమిని ప్రో సభ్యత్వాన్ని కూడా అందిస్తుంది. జియో 84 రోజుల చౌకైన ప్లాన్‌ను కూడా కలిగి ఉంది. ఇది వినియోగదారులకు భారతదేశం అంతటా అపరిమిత ఉచిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్, రోజుకు 2 % హై-స్పీడ్ డేటా, 100 ఉచిత %ామీ%లను అందిస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్ రూ. 859 కు వస్తుంది.

## ఐపీఎల్ మినీ వేలంలో సంచలనం.. అన్ క్యాప్డ్ ప్లేయర్‌గా వచ్చి కోట్లు కొల్లగొట్టిన యువ ఆటగాళ్లు



ఐపీఎల్ 2026 కి సంబంధించిన మినీ వేలం ఉత్కంఠగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా మూడో రౌండ్ లో జరిగిన అన్ క్యాప్డ్ ప్లేయర్లే వేలంలో యువ ప్లేయర్లు ఆకిబ్ దార్, ప్రశాంత్ వీర్ సంచలనం సృష్టించారు. ఎవరూ ఊహించిన విధంగా 30 లక్షల బేస్ ప్రైజ్ పై వేలం లోకి వచ్చిన యువ ప్లేయర్లను ఆయా జట్లు కోట్లు పెట్టి కొనుగోలు చేసింది. వారిలో ప్రశాంత్ వీర్ అన్‌క్యాప్డ్ ఆటగాడిగా వేలంలోకి రాగా అతని కోసం చెన్నై, ఫ్రాంచైజీల మధ్య హోరాహోరీగా వేలం సాగింది. ఒక దశలో అతని ప్రస్తుత బిడ్ 14.20 కోట్లకు చేరింది. చివరికి ఈ యువ ప్లేయర్ ని చెన్నై జట్టు 14.20 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే జమ్మూకశ్మీర్‌కు చెందిన యువ పేస్ ఆల్‌రౌండర్ ఆకిబ్ దార్ కూడా భారీ ధర పలికాడు. అతడిని ఢిల్లీ క్యాపిటల్స్‌జట్టు 8.40 కోట్లకు దక్కించుకుని తమ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసుకుంది. ఇతను కూడా అన్ క్యాప్డ్ ప్లేయర్ గా కేవలం 30 లక్షల బేస్ ప్రైజ్ తో వచ్చి ఏకంగా 8.40 కోట్ల ధర పలికాడు. మరోపక్క గతంలో వివిధ జట్లకు ఆడిన సీనియర్ ప్లేయర్లు ఏ జట్టు కనీసం బేస్ ప్రైజ్ పై కోనుగోలు చేయకపోవడం ఆశ్చర్యంగా నిలిచింది. ఇదిలా ఉంటే మరో యువ ప్లేయర్ అయిన కార్తీక్ శర్మ కూడా భారీ ధరకు అమ్ముడు పోయాడు. 30 లక్షల బేస్ ధరతో వేలంలో నిలిచిన అతన్ని కొనుగోలు చేసేందుకు చెన్నై, కేకేఆర్, హైదరాబాద్ జట్లు పోటీ పడ్డాయి. దీంతో యువ ఆటగాడు ఎవరూ ఊహించని విధంగా మినీ వేలంలో 14.20 కోట్లకు బ్యాటర్ కమ్, వికెట్ కీపర్ అయిన కార్తీక్ శర్మను చెన్నై జట్టు సొంతం చేసుకుంది. దీంతో అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో అత్యధిక ధర పలికిన ప్లేయర్ గా కార్తీక్ శర్మ నిలిచాడు.

## వింటర్‌లో కర్డ్ తింటున్నారా..? అయితే ఈ విషయం తెలుసుకోవాల్సిందే..!



శీతాకాలంలో చాలా మంది పెరుగు తింటుంటారు. అయితే చాలా మందికి వింటర్‌లో కర్డ్ తినోచ్చా తింటే ఏమైనా ప్రాబ్లం ఉంటుందా అని చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తుంటారు. మరి శీతాకాలంలో పెరుగు తీసుకోవచ్చో లేదో ఇప్పుడు మనం చూద్దాం.. బేసిక్‌గా ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే పెరుగును తీసుకోవడం మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయితే దీనిని శీతాకాలంలో తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు సమస్యలను కలిగిస్తుందని చాలా మంది భయపడుతుంటారు. కానీ, సీజన్‌తో పనిలేకుండా పెరుగు తినడం ఆరోగ్యానికి మంచిది. అయితే చలికాలంలో తప్పు సమయంలో తింటే ఇబ్బంది కలగవచ్చు. సాధారణంగా పెరుగు తీసుకోవడం వల్ల జీర్ణశక్తిని, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కానీ సరిగ్గా తీసుకోకపోతే సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. పెరుగును సాధారణ ఉష్ణోగ్రత వద్ద మాత్రమే తినాలని గుర్తుంచుకోండి. ఉదయం పూట పెరుగు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రోటీన్, కాల్షియం, రిబోఫ్లేవిన్, విటమిన్ బి6, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలతో కర్డ్ నిండి ఉంది. ఈ పోషకాలు రోజువారీ శరీర విధులకు సహాయపడతాయి. జీవక్రియను మెరుగుపరుస్తాయి. మొత్తం ఆరోగ్యాన్ని బలపరుస్తాయి. పెరుగు పోషక విలువలు మెరుగైన రోగనిరోధక శక్తికి, జీర్ణ ఆరోగ్యానికి తోడ్పడతాయి. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పేగుల సమతుల్యతను కాపాడటం ద్వారా, శరీర సహజ రక్షణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం ద్వారా అనేక సాధారణ సమస్యలను తగ్గించవచ్చు.అయితే చలికాలంలో పోషకాహార నిపుణులు పెరుగును పగటిపూట తినమని చెబుతున్నారు. ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో తీసుకోవడం వల్ల శరీరం దాన్ని సులభంగా జీర్ణం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. చల్లబరిచే, పోషక లక్షణాలను పూర్తిగా ఉపయోగించుకోవచ్చు.పెరుగులో కాల్షియం, ఫాస్పరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల బలాన్ని కాపాడటానికి అవసరమైన రెండు ముఖ్యమైన ఖనిజాలు. రోజూ పగటిపూట తీసుకోవడం వల్ల ఎముకల సాంద్రత, మొత్తం అస్థిపంజర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పెరుగు తక్కువగా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. మృత కణాలను తొలగిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల పొడిబారడం, మందగించటానికి పేరుగాంచిన శీతాకాలంలో స్పష్టమైన, ఆరోగ్యకరమైన చర్మం కనిపించడానికి సహాయపడుతుంది. ఇక రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు తగ్గుతాయి కాబట్టి.. రాత్రిపూట పెరుగు తినడం జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తుంది. అలాగే కొంతమందిలో శ్వాసకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. చల్లదనం కారణంగా చలి, దగ్గు, గొంతు నొప్పి లేదా సైనస్ సమస్యలు వంటి లక్షణాలు తీవ్రమవుతాయి. కాబట్టి ఉదయం, మధ్యాహ్నం మాత్రమే పెరుగు తినండి.

## బేస్ ప్రైజ్ కే హసరంగాను దక్కించుకున్న లక్నో.. ప్లాన్ అదుర్స్



ఐపీఎల్ 2026 సీజన్ కు సంభందించిన మినీ వేలం ఈ రోజు ప్రారంభం అయింది. ఈ మినీ వేలంలో కెమరూన్ గ్రీన్ 25.20 కోట్లకు అమ్ముడు పోయి చరిత్రలో నిలిచాడు. ఇదిలా ఉంటే పలు కీలక ప్లేయర్లను బెస్ ధరకు కూడా కొనడానికి ఏ జట్టు ముందుకు రాలేదు. ఈ జాబీతాలో భారత జట్టులోని యువ ప్లేయర్ పృథ్వీ షా ఉన్నాడు. ఇదిలా ఉంటే లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ఈ ఐపీఎల్ వేలంలో ఊహించని జాక్‌పాట్ తగిలింది. శ్రీలంక స్టార్ లెగ్-స్పిన్నర్ వనిందు హసరంగాను కేవలం రూ. 2 కోట్ల కనీస ధరకు లక్నో సొంతం చేసుకుంది. స్పిన్ ఆల్‌రౌండర్‌గా ప్రపంచవ్యాప్తంగా పేరున్న హసరంగా, గత సీజన్లలో రూ. 10 కోట్లకు పైగా ధర పలికిన అనుభవం ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత ప్రమాదకరమైన స్పిన్నర్లలో ఒకడైన హసరంగా, ఈ వేలంలో కూడా భారీ ధర పలికే అవకాశం ఉంటుందని అంచనా వేశారు. కానీ, ఏ ఫ్రాంచైజీ కూడా పోటీ పడకపోవడంతో లక్నో సూపర్ జెయింట్స్ తమ బేస్ ప్రైస్‌కు అతన్ని సొంతం చేసుకుని బిగ్ డీల్‌ను దక్కించుకుంది. లక్నో యాజమాన్యం తమ పర్స్‌లో డబ్బును ఆదా చేసుకుంటూనే, జట్టుకు అత్యంత అవసరమైన క్లాస్ స్పిన్ ఆల్‌రౌండర్‌ను అతి తక్కువ ధరకు తీసుకోవడంలో సఫలమైంది. హసరంగా రాకతో, కెప్టెన్ కేఎల్ రాహుల్ నాయకత్వంలోని లక్నో జట్టు, రవి బిష్ణోయ్‌తో కలిసి బలమైన స్పిన్ ద్వయాన్ని ఏర్పాటు చేసుకోనుంది. పొదుపుగా బౌలింగ్ చేస్తూ, కీలక వికెట్లు తీయగల సామర్థ్యం హసరంగా సొంతం. అంతేకాకుండా, లోయర్ ఆర్డర్‌లో అతను మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడగలడు. కేవలం రూ. 2 కోట్లకే దొరకడం %జూ+%కి ఒక మెగా విజయం అనే చెప్పాలి. ఈ కొనుగోలుతో లక్నో ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవు!

## ఐపీఎల్ మినీవేలం 2026: టీమిండియా ఓపెనర్‌పై ఆసక్తి చూపని ఫ్రాంచైజీలు



కికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐపీఎల్-2026 మినీ వేలం ప్రారంభమైంది. తమ జట్లను బలోపేతం చేసుకోవడం కోసం ఫ్రాంఛైజీలు గట్టిగా పోటీపడుతున్నాయి. విదేశీ ఆటగాళ్లను కోట్లు పెట్టి కొనుగోలు చేస్తున్న ఫ్రాంచైజీలు భారత ఆటగాళ్లపై మాత్రం మొగ్గు చూపడం లేదు. భారత ఆటగాడు, ఓపెనర్ పృద్వీ షాను కొనుగోలు చేసేందుకు ఏ జట్టూ ఆసక్తి చూపడం లేదు. ఈ వేలంలో మొత్తం 77 మంది క్రీడాకారులు ఉన్నారు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను రూ.25 కోట్లకు కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు కొనుగోలు చేసింది. మరోవైపు.. సౌతాఫ్రికా స్టార్ డేవిడ్ మిల్లర్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. అబుదాబీ వేదికగా ఈ మినీ వేలం జరుగుతోంది. పది ఫ్రాంఛైజీల్లో రూ.2.75 కోట్ల పర్స్‌తో ముంబయి ఇండియన్స్ చివరిస్థానంలో ఉంది. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద అత్యధికంగా రూ.64.30 కోట్లు ఉన్నాయి.

## కొత్త సంవత్సరంలో కొంగ్రొత్తగా.. వీటిని వదిలేద్దాం.. హ్యాపీగా గడిపేద్దాం.. !


కాలం పరుగెడుతూనే ఉంది. చూస్తుండగానే డిసెంబర్ వచ్చేసింది. మరికొన్ని రోజుల్లో కొత్త సంవత్సరం(2026)లోకి అడుగు పెడతాం. అయితే ఏంటి అనుకుంటున్నారా? చాలా మందికి తాము ఏం సాధించామో మరోసారి వెనక్కి తిరిగి చూసుకునే సందర్భమిదే. గతేడాది పెట్టుకున్న లక్ష్యాలు, అనుకున్న పనులు ఎంత వరకు నెరవేరాయో నెమరు వేసుకునే తరుణమూ ఇదే. అట్లనే కొంగ్రొత్త ఆలోచనలతో, లక్ష్యాలతో కొత్త సంవత్సరంలో తాము మారాలనుకేనేవారికి కూడా ఇది సందర్భమే. అందుకే చాలా మంది జరిగిందేదో జరిగింది. గతమంతా ఏదోలా గడిచింది. ఈ కొత్త సంవత్సరం నుంచైనా సంతోషంగా ఉండాలని భావించే వారు కొన్ని విషయాల్లో మారాలని, కొన్ని ఆలోచనలను వదులుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అవేమిటో చూద్దాం. అతి ఆలోచనలు వద్దే వద్దు ! మీరు పుట్టి పెరిగిన వాతావరణం, చుట్టు పక్కల సామాజిక పరిస్థితులు, ఆపదలు, ఆటంకాలు, సంతోషాలు, సరదాలు ఇలా ప్రతీ అనుభవం మీకు ఏదో ఒకటి నేర్పి ఉంటుంది. అవన్నీ మీలో కొన్ని ఆలోచనలు స్థిరపడేలా, వ్యక్తిత్వం రూపు దిద్దుకునేలా కూడా సహాయపడి ఉండవచ్చు. అయితే అవన్నీ మీకు మేలు చేసేవి అయినప్పుడు సమస్యలేమీ ఉండవు. కానీ కొన్ని ఆలోచనలు కాలంతోపాటు మిమ్మల్ని మారనివ్వకుండా వెంటాడుతుంటాయి. మరి కొన్ని మీ అభివృద్ధికి ఆటంకంగా మారవచ్చు. అలాంటి వాటిలో ఓవర్ థింకింగ్ ఒకటి. ప్రస్తుతం ఈ అతి ఆలోచనా ధోరణే చాలా మంది యువతీ యువకులకు మనశ్శాంతి లేకుండా చేస్తోందని నిపుణులు చెబుతున్నారు. చదువు, ఉద్యోగం, జీవితం, రోజువారీ కార్యకలాపాలు ఇలా ప్రతీ విషయంలోనూ మంచీ చెడూ, పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. ఈ క్రమంలో నెగెటివ్‌ను ఎక్కువగా స్వీకరించడం, ఆలోచించడం వల్ల కలిగే ప్రతికూల ధోరణుల్లో ఓవర్ థింకింగ్ కూడా ఒకటి. ఇది మీలో నిరాశా నిస్పృహ, ఆందోళన, ఒత్తిడికి కారణం అవుతుంది. ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. సక్సెస్ సాధించడానికి ఆటంకంగా మారుతుంది. కొత్త సంవత్సరంలో మీరు ఇలాంటి అడ్డంకులేవీ ఉండకూడదనుకుంటున్నారా? అయితే మీరు చేయాల్సిన అత్యంత ముఖ్యమైన పని ఏంటంటే... ఓవర్ థింకింగ్ వదిలేయండి. స్వీయ సంరక్షణ ముఖ్యం లైఫ్‌లో సంతోషంగా ఉండాలంటే సెల్ఫ్ కేర్ చాలా ముఖ్యం. అయితే ఉరుకులూ పరుగుల జీవితంలో కొందరు దీనిపై శ్రద్ధ చూపరు. సమయానికి తినకపోవడం, నిద్రను త్యాగం చేయడం, అనారోగ్యాలు వచ్చినప్పుడు కూడా తర్వాత చూద్దాం లే అనుకొని కేర్ తీసుకోకపోవడం వంటి నిర్లక్ష్యాలు అలా జరిగిపోతూనే ఉంటాయి. కానీ అవే తర్వాత సమస్యలుగా మారుతాయని గుర్తుంచుకోండి. అందుకే ఎంత బిజీగా ఉన్నా.. సమయానికి తిండి, సరైన నిద్ర, మెరుగైన ఆరోగ్యం ముఖ్యమని గుర్తుంచుకోండి. ఇవి మీలో ఒత్తిడిని తగ్గిస్తాయి. మానసిక దృఢత్వాన్ని పెంచుతాయి. గతాన్ని వదిలేద్దాం ప్రతి ఒక్కరికీ గత అనుభవాలు ఉంటాయి. అవి మీలో ఆనందాన్ని కలిగించేవిగానో, బాధన మిగిల్చినవిగానో ఉండవచ్చు. అయితే వాటిచుట్టే మీ ఆలోచనలు తిరుగుతుంటే భవిష్యత్‌లో మార్పు సాధ్యం కాదు. కాబట్టి కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టే ఈ తరుణంలో గత విషాదాలను, అనుభవాలను జ్ఞాపకాల డైరీలో భద్ర పరచండి. ఎందుకంటే మీరు వర్తమానంలో ఎదగాలంటే వాటిపై ఎక్కువగా ఫోకస్ చేయవద్దు అంటున్నారు నిపుణులు. పైగా అలా చేస్తే సమయం వృథా అవుతుంది. అంతేకాకుండా గత పొరపాట్లకు




చింతిస్తూ కూర్చోవడం, మధురమైన పాతరోజుల కోసం ఆరాట పడుతూ బాధపడటం, వర్తమానాన్ని పట్టించుకోవడం మీ ఎదుగుదలకు అడ్డంకిగా మారుతుంది. కాబట్టి గతాన్ని ఒక జ్ఞాపకంగా ఉండనివ్వండి. వర్తమానంలో జీవించండి. అప్పుడే మీరు దృఢంగా తయారవుతారు. సంతోషంగా ఉంటారు. సమస్యలకు భయపడకండి జీవితం ఎల్లప్పుడూ కంఫర్ట్‌గానే ఉండాలని భావిస్తుంటారు చాలా మంది. కానీ అది ఎవరికీ సాధ్యం కాదు. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక సందర్భంలో, ఏదో విషయంలో సమస్యలు, సవాళ్లు ఎదురవుతుంటాయి. కొందరు వీటికి భయపడి అవకాశాలను కోల్పోతుంటారు. లక్ష్యాలను విస్మరిస్తుంటారు. ఇంకొందరైతే సవాళ్లను స్వీకరించకముందే భయంతో వాటిని నిరోధించే ప్రయత్నం చేస్తుంటారు. కానీ వృత్తిపరమైన, చదువుపరమైన సవాళ్లను అలా నిరోధించడం కరెక్ట్ కాదంటున్నారు నిపుణులు. వాటిని స్వీకరిస్తేనే మీలో ధైర్యం, ఆత్మ స్థైర్యం పెరుగుతాయి. కాబట్టి వదిలేయాల్సింది సమస్యలనో, సవాళ్లనో కాదు, వాటిని స్వీకరించలేని, ఎదుర్కోలేని భయాన్ని వదిలేయండి. సామాజిక సంబంధాలు ముఖ్యం మనకు చాలా తెలిసి ఉండవచ్చు. కానీ అన్నీ తెలుసు అనుకోవడం మాత్రం మూర?త్వం. ఎందుకంటే.. ఏ వ్యక్తి కూడా సర్వస్వం తెలిసిన వారిగా ఉండటం సాధ్యం కాదు. అనుభవాలు, అవగాహన, ప్రవర్తన, సమస్యలు, సవాళ్లు, ఆటంకాలు ఇలా రకరకాల సందర్భాల్లో నేర్చుకుంటూ ముందుకు సాగాల్సిందే. అయితే ఇలాంటి మానసిక బలం, ధైర్యం, ఆత్మ స్థైర్యం వంటివి ఒంటరిగా వృద్ధి చెందేవి కావు. సామాజిక సంబంధాలతో, అధ్యయనాలతో, పరిశీలనతో డెవలప్ అవుతాయి. కాబట్టి మీరు సామాజిక సంబంధాలను ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం చేయవద్దు. 2026లో మీరు సక్సెస్ ఫుల్ పర్సన్ కావాలంటే సమగ్ర అధ్యయనం, సామాజిక పరిశీలన, సోషల్ కనెక్షన్స్ ముఖ్యమని గుర్తించండి. పగ, ప్రతీకారం, జెలసీ అసలైన శత్రువులు జీవితంలో మీకు నష్టం చేసే విషయాల్లో పగ, ప్రతీకారం, జెలసీ వంటివి కూడా ఉన్నాయి. నిజానికి ఇవి ఇతరులను నష్టపరిచేందుకు కొందరు ఉపయోగించుకునే చెడు అలవాట్లు లేదా ప్రవర్తనగా నిపుణులు పేర్కొంటారు. అంతేకాదు వీటిని కలిగి ఉన్నవారు ఇతరులకు జరిగే నష్టంకంటే, తాము పొందే స్వీయ నష్టం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నచ్చని విషయాలను మనసులో పెట్టుకోవడం, నచ్చని వారికి నష్టం చేయడమే లక్ష్యంగా నడుచుకునే క్రమంలో తమ పని, తమ అభివృద్ధి, తమ కుటుంబం వంటి విషయాలపై తక్కువ ఫోకస్ చేస్తారు. చివరికి స్వీయ అపరాధ భావనకు గురౌతారు. పైగా పగ, ప్రతీకారం, జెలసీ వంటివి పరిపూర్ణ వ్యక్తిత్వానికి ప్రతిబింబం కావు. పిరికి మనస్తత్వానికి నిదర్శనంగా నిపుణులు పేర్కొంటున్నారు. కాబట్టి కొత్త సంవత్సరంలో మీరు వదిలేయాల్సిన అత్యంత ముఖ్యమైన విషయాలు పగ, ప్రతీకారం, జెలసీ కూడా అనేది గుర్తుంచుకోండి. మార్పు పట్ల భయం వద్దు చాలా మంది చేసే పొరపాటు ఏంటంటే.. మార్పును వెంటనే స్వీకరించరు. ఎందుకంటే సహజంగానే మనంరొటీన్‌కు అలవాటు పడిపోతుంటాం. అందుకే మార్పు అంటే వెంటనే రుచించదు. దానివల్ల కలిగే సానుకూల అంశాలకంటే.. ప్రతికూలతలే ఎక్కువగా వెతుకుతుంటాం. అయితే మార్పు అనేది మీకు నష్టం చేసేది అయినప్పుడు మారాల్సిన అవసరం లేదు. కానీ మీ జీవితానికి మేలు చేసేదైతే ఎందుకు ఆహ్వానించకూడదు అంటున్నారు నిపుణులు. కాలంతోపాటు మీరు మారనంత వరకు సమస్యల సుడిగుండంలో పడి కొట్టు మిట్టాడుతూనే ఉంటారు. అందుకే మార్పును గుడ్డిగా వ్యతిరేకించకండి. మీరు దృఢత్వమైన మనస్తత్వం గల మనుషులుగా తయారు కావాలంటే మంచి కోసం మారే అవకాశాలను చేజార్చుకోవద్దు. 2026లో కూడా అలా ఉండాలని గట్టిగా డిసైడ్ అయిపోండిక.

## టెస్టులకు రిటైర్మెంట్ ఇస్తాడా?.. అదే తెలివైన నిర్ణయం!

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు ఆస్ట్రేలియా పేసర్ జోష్ హాజిల్‌వుడ్. గాయం కారణంగా మరికొన్ని వారాల పాటు ఆటకు దూరం కానున్నాడు. 34 ఏళ్ల ఈ ఆసీస్ ఫాస్ట్‌బౌలర్.. స్వదేశంలో జరిగిన గత 25 మ్యాచ్‌లలో 15 గాయాల వల్ల మిస్సయ్యాడు. ఇప్పుడు తాజాగా ఇంగ్లండ్‌తో యాషెస్ టెస్టులకూ హాజిల్‌వుడ్ అందుబాటులో లేకుండా పోయాడు. తన కెరీర్‌లో ఇప్పటికి 76 టెస్టులు ఆడిన హాజిల్‌వుడ్.. 295 వికెట్లు కూల్చాడు. అయితే, మూడు వందల వికెట్ల అరుదైన క్లబ్‌లో ఇప్పట్లో చేరడం కాస్త కష్టంగానే కనిపిస్తోంది. వేధిస్తున్న గాయాలు కెరీర్ ఆరంభం నుంచి అద్భుతంగా ఆకట్టుకున్న హాజిల్‌వుడ్.. స్వదేశంలో, విదేశాల్లో తనదైన శైలిలో రాణించాడు. అయితే, ముందుగా చెప్పినట్లు గత కొన్నాళ్లుగా అతడి టెస్టుల్లో రోజుల తరబడి బౌలింగ్ చేసేందుకు సహకరించడం లేదు. పక్కటెముకల నొప్పులు, వెన్నునొప్పి, తొడ కండరాల గాయాలు తరచూ అతడిని వేధిస్తున్నాయి. తాజాగా చీలమండ వెనుక భాగం నొప్పి తీవ్రం కావడంతో హాజిల్‌వుడ్ యాషెస్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. రేసులో వారంతాగత ఐదు వేసవి సీజన్లలో ఆసీస్ ఆడిన ఇరవై టెస్టుల్లో హాజిల్‌వుడ్ పది మాత్రమే ఆడాడు. నైపుణ్యాల పరంగా రోజురోజుకీ మరింత మెరుగుపడుతున్నప్పటికీ గాయాల బెడద వల్ల అతడి టెస్టు కెరీర్ ముందుగానే ముగింపు దశకు చేరుకునేలా ఉంది. హాజిల్‌వుడ్ స్థాయిలో కాకపోయినా.. స్కాట్ బోలాండ్, మైఖేల్ నెసర్, బ్రెండన్ డాగట్, జేవియర్ బార్ట్‌లెల్, సీన్ అబాట్ వంటి పేసర్లు సత్తా చాటుతూ తమను తాము నిరూపించుకుంటున్నారు. టెస్టులకు రిటైర్మెంట్ ఇస్తాడా? ఇలాంటి తరుణంలో గాయాల వల్ల హాజిల్‌వుడ్ తరచూ జట్టుకు దూరం కావడం.. అతడి కెరీర్‌పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. టెస్టుల సంగతి పక్కనపెడితే.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో హాజిల్‌వుడ్‌కు తిరుగులేదన్నది వాస్తవం. ప్రపంచస్థాయి టీ20 అత్యుత్తమ బౌలర్లలో ఒకడిగా అతడు కొనసాగుతున్నాడు. ఆసీస్ 2021లో తొలిసారి టీ20 ప్రపంచకప్ గెలవడంలో హాజిల్‌వుడ్‌దీ కీలక పాత్ర. వన్డేల్లోనూ అతడికి మంచి రికార్డు ఉంది. వన్డే వరల్డ్‌కప్-2027లో డిఫెండింగ్



చాంపియన్‌గా బరిలోకి దిగే ఆస్ట్రేలియాకు అతడి సేవలు అత్యంత ముఖ్యం. తెలివైన నిర్ణయం తీసుకుంటేనే ఈ పరిణామాలను బట్టి ఫిట్‌నెస్, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ దృష్ట్యా హాజిల్‌వుడ్ టెస్టులకు వీడ్కోలు పలికి.. మిగిలిన రెండు ఫార్మాట్లలో కొనసాగితే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంప్రదాయ ఫార్మాట్‌కు స్వస్తి పలికి టీ20, వన్డేలలో పూర్తిస్థాయిలో సేవలు అందిస్తేనే కెరీర్‌కు మరికొన్నాళ్లపాటు ఢోకా ఉండదని విశ్లేషకులు అంటున్నారు. అయితే, పూర్తిగా టెస్టులకు వీడ్కోలు పలకపోయినా.. కొన్నాళ్ల పాటు ఆ ఫార్మాట్‌కు దూరంగా ఉంటే పరిస్థితి చక్కబడవచ్చని మరికొందరు పేర్కొంటున్నారు. ఏదేమైనా ఇప్పటికే టెస్టుల్లో తానేంటో నిరూపించుకున్న హాజిల్‌వుడ్.. కెరీర్ కొనసాగింపులో భాగంగా ఈ దశలో తెలివైన నిర్ణయం తీసుకుంటేనే అంతా సజావుగా సాగిపోతుందని మెజారిటీ మంది అభిప్రాయం. అయితే, హాజిల్‌వుడ్ మాత్రం తనలో ఇంకా మూడు ఫార్మాట్లు ఆడే సత్తా ఉందని పేర్కొనడం కొసమెరుపు.

## బిజీ లైఫ్‌లో సంతోషంగా ఉండాలంటే..? ఈ టిప్స్ ఫాలో కావాల్సిందే!!

మార్నింగ్ నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే దాకా బిజీ బిజీగా గడిపేస్తుంటారు చాలామంది. ఇటు కుటుంబ బాధ్యతలు, అటు కెరీర్ పరంగా ఎదురయ్యే సవాళ్ల నడుమ సతమతం అవుతుంటారు. కొన్ని ప్రాబ్లమ్స్ కామనే అయినప్పటికీ కొందరు మరీ భూతద్దంలో పెట్టి చూస్తుంటారు. దీనివల్ల నిరుత్సాహం, నిరాశ ఎదురవుతుంటాయి. క్రమంగా ఫిజికల్ హెల్త్‌పై కూడా ఎఫెక్ట్ చూపుతుంటాయి. అయితే ఇలాంటి పరిస్థితుల నుంచి బయటపడేసి మిమ్మల్ని ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండేలా సహాయపడే టిప్స్ కొన్ని ఉన్నాయంటున్నారు నిపుణులు. అవేమిటో చూద్దాం. ఫిజికల్ యాక్టివిటీస్ క్రమం తప్పకుండా వ్యాయామాలు లేదా ఏదో ఒకరకమైన ఫిజికల్ యాక్టివిటీస్ కలిగి ఉండటం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. తద్వారా ఆనందంగా, ఉత్సాహంగా ఉండగలుగుతారని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. జిమ్‌లో చేసే వర్కౌట్స్ మాత్రమే కాకుండా వాకింగ్, రన్నింగ్, స్విమ్మింగ్, మెడిటేషన్ వంటివి డైలీ అరగంట ప్రాక్టీస్ చేస్తే బీజీ లైఫ్ నుంచి బిగ్ రిలీఫ్ పొందుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఎమోషనల్ కంట్రోలింగ్ భావోద్వేగాలను నియంత్రించుకోలేకపోవడం అనేక సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా కోపం, ఆవేశం, అతి ఆలోచనలు, ప్రతికూల ఆలోచనలు అధికం అవుతాయి. వాటిని అధిగమించి మీరు ఉత్సాహంగా ఉండటంలో యోగా అద్భుతంగా సహాయపడుతుందని ఫిట్‌నెస్ నిపుణులు అంటున్నారు. ప్రతి రోజూ కొంతసేపు ప్రాక్టీస్ చేస్తే మీలోని ప్రతికూల భావాలు తగ్గుతాయి. భావోద్వేగాలు నియంత్రణలో ఉంటాయి. కాసేపు ఒంటరిగా.. ఒంటరి తనం వేరు.. ఒంటరిగా కాసేపు గడపడం వేరు. ఒంటరి తనం మానసిక సమస్యలకు దారితీయవచ్చు. కానీ అప్పుడప్పుడు ఎవరూలేని ఏకాంత ప్రదేశంలో కాసేపు ఒంటరిగా కూర్చొని రిలాక్స్ అవ్వడం మీకు మేలు చేస్తుంది. అలా నిశ్శబ్ద వాతావరణంలో మీకు మీరు మనసులో ప్రశ్నించుకోవడం, మాట్లాడుకోవడం, లోతుగా ఆలోచించడం చేస్తారు. దీనివల్ల మీరు ఎదర్కొనే సమస్యకు పరిష్కారాలు కూడా లభిస్తాయి. ఒత్తిడి,



ఆందోళనలు వంటివి దూరం అవుతాయి. కాబట్టి రోజంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలంటే రోజూ ఉదయం లేదా సాయంకాలం కాసేపు మీకంటూ సమయం కేటాయించుకోండి. ఉదయమో, సాంయత్రమో నిశ్శబ్దంగా ప్రకృతిని ఆస్వాదించండి. నాణ్యమైన నిద్ర : చాలా సమస్యలు నిద్రలేమితో ముడిపడి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే సరిగ్గా నిద్రపోకపోతే మరుసటి రోజు మీ పనిలో దాని ప్రభావం కనిపిస్తుంది. ప్రొడక్టివిటీ తగ్గవచ్చు. దీర్ఘకాలంపాటు నిద్రలేమిని ఎదుర్కొనేవారు మానసిక, శారీరక అనారోగ్యాల బారిన పడే అవకాశం ఎక్కువ. కాబట్టి మీరు ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండాలంటే మీరు ఏ సమయంలో నిద్రపోయినా అది నాణ్యమైనదిగా ఉండే వాతావరణం క్రియేట్ చేసుకోవడం బెటర్. పాజిటివ్ థింకింగ్ మీ ఆలోచన ఎలా ఉంటే చాలా విషయాలు అందుకు అనుగుణంగానే జరిగే అకాశం ఉంటుంది అంటారు నిపుణులు. కాబట్టి వీలైనంత వరకు ప్రతీ విషయంలో సానుకూలంగా ఉండేలా చూసుకోండి. సానుకూల ఆలోచనలు మీలో ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయి. ప్రతి కూల ఆలోచనలు ఎక్కువైతే నిరాశ, నిస్పృహలకు దారితీస్తాయి. కాబట్టి పాజిటివ్‌గా ఆలోచించడం, పాజిటివ్‌గా అలవాటు చేసుకుంటే మీ జీవితం కూడా ఎక్కువగా అదే మార్గంలో సాగే చాన్స్ ఉంటుందని సైకాలజిస్టులు అంటున్నారు.

కృతజ్ఞతగా ఉండటం.. మనం హ్యాపీగా ఉంటున్నామంటే అందుకు బయటి పరిస్థితులు, వ్యక్తులు, ప్రకృతి, వనరులు ఇలా అనేక కారణాలు ఉంటాయి. అందుకే మీరు వాటన్నింటిపట్ల కృతజ్ఞతా భావంతో ఉండాలంటారు నిపుణులు. ఇలా ఉండటం మీలో స్వీయ ఆనందానికి దారితీస్తుంది. మీకు మేలు చేసిన వ్యక్తులను, పరిసరాలను, పరిస్థితులను సందర్భం వచ్చినప్పుడు గుర్తు చేసుకోవడం, కృతజ్ఞతగా ఫీలవడం మీలో హ్యాపీ హార్మోన్ల విడుదలకు కారణం అవుతుంది. మీలో రెట్టింపు ఉత్సాహాన్ని నింపుతుంది.



# బ్లాక్ డ్రెస్?లో శోభిత.. మోడ్రన్ లుక్?లో స్టన్నింగ్!



గూఢచారి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరై, ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు శోభిత ధూళిపాళ. కేవలం సినిమాలతోనే కాకుండా, తన యూనిక్ ఫ్యాషన్ సెన్స్?తో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. లేటెస్ట్ గా ఈ బ్యూటీ ఇన్?స్టాగ్రామ్?లో షేర్ చేసిన కొత్త ఫొటోలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్?గా మారాయి. ఈ లేటెస్ట్ ఫొటోషూట్?లో శోభిత నలుపు రంగు స్టైలిష్ డ్రెస్?లో మెరిసిపోతున్నారు. స్లీవ్?లెస్?గా, హై నెక్?తో డిజైన్ చేసిన ఈ అవుట్?ఫిట్ ఆమె పర్ఫెక్ట్ గ్లామర్ ?ను ఎలివేట్ చేస్తోంది. నడుము భాగంలో వచ్చిన కట్?అవుట్స్, అక్కడ మెరుస్తున్న సన్నని సిల్వర్ చైన్ డీటైలింగ్ ఈ డ్రెస్?కు మరో హైలెట్. సింపుల్?గా కనిపిస్తూనే ఎంతో స్టైలిష్?గా ఉన్న ఈ లుక్ ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంటోంది. జాంబీ కథలో రణ్‌వీర్.. ముందుంది ముసళ్ల పండగ! "ప్రతి సీజన్?కు మోడ్రన్ పాలిష్" అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ ఆమె అప్పియరెన్స్?కు సరిగ్గా సరిపోయింది. హెవీ మేకప్ జోలికి వెళ్లకుండా, స్టన్నింగ్ లుక్?తో చాలా క్లాసీగా కనిపిస్తున్నారు. చెవులకు పెద్ద క్రిస్టల్ ఇయర్ రింగ్స్ మినహా వేరే ఆభరణాలు ఏమీ లేకుండానే ఇంత గ్రాండ్?గా కనిపించడం ఒక్క శోభితకే సాధ్యం అనిపిస్తోంది. అక్కినేని నాగచైతన్యతో పెళ్లి తర్వాత శోభిత క్రేజ్ మరింత పెరిగింది. కెరీర్ పరంగానూ ఫుల్ బిజీగా గడుపుతున్నారు. 'మంకీ మ్యాన్'తో హాలీవుడ్?లోనూ సత్తా చాటిన ఆమె, ఎప్పుడూ వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సాధారణంగా బ్లాక్ డ్రెస్ అంటేనే ఒక ప్రత్యేకమైన ఆకర్షణ ఉంటుంది. అందులోనూ శోభిత వంటి ఫ్యాషబ్ గర్ల్ ధరిస్తే ఆ లుక్ నెక్స్ట్ లెవెల్?లో ఉంటుంది. గోడకు ఆనుకుని ఆమె ఇచ్చిన ఫోజులు, ఆ లుక్స్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. రాబోయే రోజుల్లో వెండితెరపై ఆమె ఇంకా ఎలాంటి గ్లామర్ తో ఆకట్టుకుంటారో చూడాలి.

# జాంబీ కథలో రణ్‌వీర్.. ముందుంది ముసళ్ల పండగ!



దాదాపు అరడజను పైగా ఫ్లాపులు ఎదుర్కొన్న తర్వాత రణ్ వీర్ సింగ్ తన కెరీర్ బెస్ట్ హిట్ చిత్రంలో నటించాడు. దాదాపు అరడజను పైగా ఫ్లాపులు ఎదుర్కొన్న తర్వాత రణ్ వీర్ సింగ్ తన కెరీర్ బెస్ట్ హిట్ చిత్రంలో నటించాడు. %-%దురంధర్%-% అతడి ఫేట్‌ని మార్చేసింది. ఈ సినిమా పాన్ ఇండియాలో బిగ్గెస్ట్ హిట్ కొట్టి చిత్రబృందంలో గొప్ప ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యంగా రణ్ వీర్ కి కెరీర్ పరంగా బిగ్ బూస్ట్ ఇచ్చిందని చెప్పాలి. అందుకే ఇప్పుడు రణ్ వీర్ సింగ్ కొత్త జానర్లతో ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. అతడు ఈసారి రొటీన్ సినిమాలో నటించడు. సాహసోపేతమైన ఒక విభిన్నమైన జానర్ ని ఎంపిక చేసుకున్నాడు. ఈ సినిమా కథాంశం చాలా ఎగ్జయిట్ చేస్తుందని చెబుతున్నారు. కథాంశం ప్రకారం.. ఇది పోస్ట్-అపోకలిప్టిక్ జోంబీ థ్రిల్లర్. ప్రస్తుతం %-%డాన్ 3%-% చిత్రీకరణలో బిజీగా ఉన్న రణ్ వీర్ తదుపరి జోంబీ మూవీ కోసం కాల్షీట్లు కేటాయిస్తారు. 2026 ఆగస్టుకు ముందు ఈ చిత్రం సెట్స్ పైకి వెళ్లే ఛాన్సుంది. 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా? నిజానికి భారతదేశంలో జోంబి కథలకు ఆదరణ దక్కుతుందా? అంటే.. ఇది కచ్చితంగా పెద్ద దుస్సాహసమనే అంగీకరించాలి. ఇప్పటి వరకూ జాంబి కథలతో రూపొందించిన ఏ భారతీయ సినిమా ఆశించిన విజయాలను అందుకోలేదు. విమర్శకులు కంటెంట్ బావుంది అని చెప్పినా కానీ, ఇలాంటి సినిమాలకు జనం థియేటర్లకు క్యూ కట్టలేదు. అయితే ఏ నటుడు అయినా ప్రయోగాలు చేసినప్పుడే అతడిలోని అసలైన ఎనర్జీ, ప్రతిభ బయటపడుతుంది. ప్రస్తుతం రణ్ వీర్ రొటీన్ కి భిన్నంగా ఆలోచిస్తున్నాడు. తీవ్రవాదం, దేశభక్తి, రాజకీయాల నేపథ్యంలో రూపొందించిన దురంధర్ విజయం అతడికి బిగ్ బూస్ట్ ఇచ్చింది. ఇకపై మరిన్నిప్రయోగాలకు శ్రీకారం చుట్టేందుకు ఇది ఆరంభం మాత్రమే. దురంధర్‌లో డార్క్ షేడ్ ఉన్న స్పై పాత్రలో నటించిన రణ్ వీర్ తదుపరి సినిమాలో అందుకు పూర్తి భిన్నంగా కనిపించనున్నాడు. త్రయం.. మాటల్లేవ్ మాట్లాడుకోడాల్లేవ్!? ఎంపిక చేసుకున్న జాంబీ కథాంశం ప్రకారం..ముంబై నేపథ్యంలో పోస్ట్ అపోకలిప్టిక్ ఎరాను క్రియేట్ చేయబోతున్నారని, దీనికోసం భారీ సెట్లు నిర్మిస్తున్నారని కూడా కథనాలొస్తున్నాయి. కృత్రిమ మేథస్సు (ఏఐ)ను ఉపయోగించి కూడా విజువల్స్ ని సృష్టిస్తారు. నిర్జనంగా ఎప్పుడో దశాబ్దాల క్రిత ఖాళీ చేసి వెళ్లిపోయిన పాత కాలపు ముంబైని సెట్లలో నిర్మించాల్సి ఉంది. ఈ నగరంలో జోంబీలతో ఒంటరి పోరాటం సాగించేవాడిగా రణ్ వీర్ సింగ్ కనిపిస్తాడు. జాంబీలు గుంపులుగా వెంటాడుతుంటే వాటిని తప్పించుకుని తిరిగే శక్తివంతమైన యువకుడిగా అతడు కనిపిస్తాడు. అయితే ఇలాంటి సినిమాల్లో కథానాయకుడిగా నటించేందుకు స్కోప్ ఎక్కువగా ఉంటుంది. అలాగే భిన్నమైన భావోద్వేగాలను పలికించవచ్చు. అయితే నిర్జన ప్రదేశంలో జాంబీలతో పోరాడే యువకుడి కథతో దశాబ్ధాల క్రితమే %-%ఐ యామ్ లెజెండ్%-% విడుదలైంది. విల్ స్మిత్ నటించిన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. ఆ సినిమా ఇప్పటికీ ఒక అద్భుతం. కానీ ఇప్పుడు రణ్ వీర్ అంతకుమించి చేసి చూపించాల్సి ఉంటుంది.

# జైలర్ ఆధిపత్యానికి దురంధర్ బ్రేకులు?



రెండు పెద్ద సినిమాలు ఒకే తేదీకి విడుదలైతే ఆ రెండిటి రచ్చ మామూలుగా ఉండదు. అగ్ర హీరోల సినిమాలు క్లాష్ అయితే ఆ రెండిటికీ నష్టం తప్పదు. ఓపెనింగులు ఘోరంగా పడిపోతాయి. ఆ తర్వాత నెగెటివ్ టాక్ వచ్చిన సినిమా పూర్తిగా నాశనమవుతుంది. అందుకే ఎవరూ సాహసించి వేరొకరితో పోటీపడి బరిలో దిగాలని అనుకోరు. కానీ ఇప్పుడు సూపర్‌స్టార్ రజనీకాంత్ సినిమా అలాంటి అనూహ్య పరిస్థితిని ఎదుర్కోనుంది. రజనీకి తమిళనాడు, తెలుగు రాష్ట్రాలలో ఎవరూ పోటీ కాదు. కానీ ఉత్తరాదిన రజనీ నటించిన సినిమాకు గట్టి పోటీ ఎదురవ్వనుంది. మరింత డీటెయిల్డ్ గా వివరాల్లోకి వెళితే.. 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా? రజనీ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించనున్న జైలర్ 2 ని 2026 ఆగస్టు 14న విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. జైలర్ బ్లాక్ బస్టర్ విజయం సాధించిన నేపథ్యంలో జైలర్ 2 ని కూడా అంతే ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తున్న నిర్మాతలు భారీగా రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. అయితే జైలర్ దూకుడుకు దురంధర్ బ్రేక్ వేస్తాడని భావిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్యాధర్ తెరకెక్కించిన దురంధర్ గ్రాండ్ సక్సెస్ సాధించిన నేపథ్యంలో ఈ సినిమా సీక్వెల్ ని అత్యంత భారీగా తెరకెక్కించాలని నిర్మాతలు భావిస్తున్నారు. దీంతో మార్చిలో రిలీజ్ కావాల్సిన దురంధర్ 2 ఆగస్టులో స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా విడుదలకు వెళుతోంది. దురంధర్ అనూహ్యమైన విజయం సాధించింది. ఇది రెండో వారంలోను స్థిరమైన వసూళ్లను సాధిస్తూ ఆశలు రేకెత్తించింది. ఇప్పటికే 300 కోట్లు అధిగమించి 500 కోట్ల క్లబ్ దిశగా సాగుతోందని ట్రేడ్ విశ్లేషిస్తోంది. దురంధర్ విజయం నేపథ్యంలో రెండో భాగాన్ని అత్యంత భారీగా రూపొందించాలని దర్శకనిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. పుష్ప విజయం తర్వాత పుష్ప 2 కోసం ఎలాంటి మార్పులు చేయాలనుకున్నారో, అలాంటి ప్రయత్నమే ఇప్పుడు %-%దురంధర్ 2%-% విషయంలోను జరగనుంది. త్రయం.. మాటల్లేవ్ మాట్లాడుకోడాల్లేవ్!? అయితే దీనికోసం మేకర్స్ కి అదనపు సమయం కావాలి. అందుకే మార్చి నుంచి ఆగస్టుకు రిలీజ్ తేదీని వాయిదా వేసారని గుసగుసలు వినిపిస్తున్నాయి. కొత్త డేట్ వస్తే, అదనంగా మరో 4 నెలల సమయం అందుబాటులో ఉంటుంది. థియేట్రికల్ గా ఘనవిజయం సాధించిన ఈ సినిమాని ఓటీటీల్లోను పోటీపడి వీక్షిస్తారని కూడా అంచనా వేస్తున్నారు. ఓవరాల్ గా దురంధర్ పార్ట్ 2 పై మరింత ఆసక్తి పెరుగనుంది. ఈ ఏడాది ఆగస్టులో వార్ 2, కూలీ విడుదల కాగా కూలీ బాక్సాఫీస్ వద్ద హవా సాగించింది. %-%వార్ 2%-% రకరకాల కారణాలతో కాస్ట్ ఫెయిల్యూర్ గా మారింది.

**అయితే దీనికోసం మేకర్స్ కి అదనపు సమయం కావాలి. అందుకే మార్చి నుంచి ఆగస్టుకు రిలీజ్ తేదీని వాయిదా వేసారని గుసగుసలు వినిపిస్తున్నాయి.**

# మంచు మనోజ్‌కు రామ్ చరణ్ ఓకే చెబుతాడా?



ఒకప్పుడు టాలీవుడ్ బిజీ హీరోల్లో ఒకడిగా ఉండేవాడు మంచు మనోజ్. అప్పుడప్పుడు హిట్లు కూడా కొడుతుండేవాడు. మంచు కుటుంబంలో అత్యధిక సక్సెస్‌లు సాధించింది కూడా అతనే. కానీ ఉన్నట్లుండి తన కెరీర్లో బాగా గ్యాప్ వచ్చేసింది. వరుస ఫ్లాపులు, వ్యక్తిగత జీవితంలో ఒడుదొడుకుల వల్ల ఐదారేళ్ల పాటు తన నుంచి సినిమానే రాలేదు. అసలు సినిమాల్లో నటించకుండా ఇండస్ట్రీకే దూరం అయిపోయినట్లు కనిపించాడు. కానీ గత ఏడాది అతను మళ్లీ ముఖానికి రంగేసుకున్నాడు. ఈ ఏడాది మనోజ్ సినిమాలు రెండు రిలీజయ్యాయి. తన రీఎంట్రీ మూవీ భైరవం ఫ్లాప్ అయినప్పటికీ.. మిరాయ్ మాత్రం బ్లాక్ బస్టర్ అయింది. ఈ రెండు చిత్రాల్లోనూ అతను చేసింది విలన్ పాత్రలే కావడం విశేషం. ముఖ్యంగా మిరాయ్‌లో ఫుల్ లెంగ్త్ నెగెటివ్ రోల్ చేసి మెప్పించాడు. దీంతో టాలీవుడ్‌కు సరైన విలన్ దొరికాడనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలా అని మనోజ్ నెగెటివ్ రోల్స్‌కే పరిమితం కావట్లేదు. 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా? డేవిడ్ రెడ్డి పేరుతో హీరోగా ఒక సినిమాను మనోజ్ అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఐతే ఇంకా ఈ మూవీ షూటింగ్ మొదలు కాలేదు. త్వరలోనే సెట్స్ మీదికి వెళ్లనున్న ఈ చిత్రంలో రెండు స్పెషల్ క్యామియో రోల్స్ ఉన్నాయట. అందులో ఒకటి మంచు మనోజ్ క్లోజ్ ఫ్రెండ్ అయిన తమిళ స్టార్ హీరో శింబు చేయనున్నాడట. ఇంకో పాత్ర కోసం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌ను అడుగుతున్నట్లు సమాచారం. చరణ్‌తో మనోజ్‌కు మంచి స్నేహమే ఉంది. కానీ పాన్ ఇండియా స్థాయిలో పెద్ద స్టార్‌గా ఎదిగిన చరణ్.. కెరీర్లో ఈ దశలో మనోజ్ సినిమాలో క్యామియో రోల్ చేస్తాడా అన్నది సందేహం. పాత్ర చాలా బాగుంటే, తన ఇమేజ్‌ను దెబ్బ తీయదనుకుంటే.. మనోజ్ కెరీర్‌కు ఈ సినిమా బాగా ఉపయోగపడుతుందంటే ఆలోచించవచ్చు. డేవిడ్ రెడ్డి ఒక పీరియడ్ ఫిలిం. ఇది బ్రిటిష్ వాళ్ల మీద పోరాడిన ఒక యోధుడి కథ ఇదట. హనుమరెడ్డి యక్కంటి అనే కొత్త దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న ఈ చిత్రానికి పేరున్న టెక్నీషియన్లు పని చేయనున్నారు.

# 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా?

**బాహుబలి ఆర్ ఆర్ ఆర్ పుష్ప కల్కి 2898 లాంటి చిత్రాలు 1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంతో? ఇండియన్ బాక్సాఫీస్ వద్ద టాలీవుడ్ యావరేజ్ టార్గెట్ 2000 కోట్లగా మారింది.**


1000 కోట్ల క్లబ్ అన్నది టాలీవుడ్ కి ఇప్పుడు కామన్ గా మారిన పదం. బాహుబలి ఆర్ ఆర్ ఆర్ పుష్ప కల్కి 2898 లాంటి చిత్రాలు 1000 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంతో? ఇండియన్ బాక్సాఫీస్ వద్ద టాలీవుడ్ యావరేజ్ టార్గెట్ 2000 కోట్లగా మారింది. ఎస్ ఎస్ ఎంబీ 29 వారణాసి బన్నీ 26వ చిత్రాలైతే? అంతకు మించే హైప్ తీసుకొ స్తున్నాయి. రెండు సినిమాల టార్గెట్ 3000 కోట్ల టార్గెట్ గా బరిలోకి దిగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. త్రయం.. మాటల్లేవ్ మాట్లాడుకోడాల్లేవ్!? ఆ సంగతి పక్కన బెడితే? 2025 లో మాత్రం టాలీవుడ్ నుంచి 1000 కోట్ల వసూళ్ల సినిమా ఒకటీ లేదు. సంక్రాంతి తర్వాత అన్నీ చప్పగానే రామ్ చరణ్ నటించిన %-%గేమ్ ఛేంజర్%-% భారీ అంచనాల మధ్య పాన్ ఇండియాలో రిలీజ్ అయినా? ఆశించిన ఫలితాలు రాలేదు. ఆ తర్వాత మరే చిత్రం కూడా ఆ రేంజ్ లో రిలీజ్ అవ్వలేదు. చాలా సినిమాలు రీజనల్ మార్కెట్ కే పరిమితమయ్యాయి. వీటిలో పెద్ద విజయం సాధించిన చిత్రమేది? అంటే %-%సంక్రాంతికి వస్తున్నాం%-% ఒకటి కనిపిస్తుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 300 కోట్ల వసూళ్లను సాధించింది. ఇదేమీ పాన్ ఇండియా రిలీజ్ కాదు. రీజనల్ మార్కెట్ కే పరిమితమైన చిత్రం. అయినా వెంకీ ఇమేజ్ అనీల్ మార్క్ ఎంటర్ టైనర్ కావడంతో? కనెక్ట్ అయింది. పూరి తర్వాత ఆ రికార్డు అనీల్ దే! ప్రభాస్ రెండు సినిమాలతో: మరి 2026 లో టాలీవుడ్ నుంచి 1000 కోట్లు సాధించే సత్తా ఉన్న చిత్రాలేంటి? అంటే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తోన్న %-%పెద్ది%-%పై అంచనాలున్నాయి. మార్చిలో ఈ సినిమా పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. అంతకు ముం దే? డార్లింగ్ ప్రభాస్ నటిస్తోన్న %-%ది రాజాసాబ్%-% సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతుంది. మారుతి దర్శకత్వం వహిస్తోన్న సస్పెన్స్ కామెడీ థ్రిల్లర్ ఇది. ప్రభాస్ ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకుని పాన్ ఇండియాలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే ప్రచారం పనులు కూడా మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. లిరిసిస్ట్ నుంచి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వరకు.. పెద్ది, ఫౌజీపై అంచనాలు: మరి ఈ సినిమా 1000 కోట్ల పోటీ బరిలో ఉందా? అంటే ఇప్పుడే చెప్పలేం. నార్త్ ఆడియన్స్ కు కంటెంట్ కనెక్ట్ అవ్వడాన్ని బట్టి ఉంటుంది. %-%పుష్ప%-%లా కనెక్ట్ అయిందంటే? మాత్రం వసూళ్లతో బాక్సాఫీస్ మోతెక్కడం ఖాయం. అదే ఏడాది ప్రభాస్ నటిస్తోన్న %-%ఫౌజీ%-% కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తో న్న చిత్రమిది. ఇదోక పీరియాడిక్ యాక్షన్ చిత్రం కావడంతో? ఇండియా వైడ్ అంచనాలైతే భారీగా ఉన్నాయి.%-%పెద్ది%-%ని మించిన అంచనాలు ఫౌజీ పై ఉన్నాయి. %శాశ్రీంశీ =ముం% - వర్కింగ్ అవర్స్ విషయంలో దీపికాకు వ్యతిరేకంగా రణ్‌వీర్ గత గణాంకాలు ఆధారంగా: యూనివర్శల్ కాన్సెప్ట్ కావడంతో? బజ్ నెలకొంది. భారీ వార్ కథలోనే ఓ బ్యూటీఫుల్ లవ్ స్టోరీని కూడా తీసుకు న్నాడు. %-%సీతారామం%-% లాంటి పాన్ ఇండియా సక్సెస్ కూడా హను ఖాతాలో ఉన్న నేపథ్యంలో అంచనాలు రెట్టింపు అవుతు న్నాయి. అయితే టాలీవుడ్ నుంచి రిలీజ్ అవుతోన్న ఏ పాన్ ఇండియా సినిమా అయినా? నార్త్ బెల్ట్ నుంచి కచ్చితంగా 200 కోట్లకు పైగా వసూళ్లను రాబడితే? 1000 కోట్ల క్లబ్ అన్నది సాధ్యమని గత సినిమా గణాంకాలు చెబుతున్నాయి.



# కష్టాల్లో ఆ హీరోయిన్ సెకండ్ ఇన్నింగ్స్

అయితే ఎంత ఫోకస్ చేసినా వారికి అవకాశాలు తగ్గడమనేది మామూలే. ఒకప్పుడున్న క్రేజ్ ఇప్పుడు రావాలంటే రాదు.

హీరోయిన్లు అందరికీ సిల్వర్ స్క్రీన్ పై సెకండ్ ఇన్నింగ్స్ పెద్దగా వర్కవుట్ కాదు. ఒకవేళ మళ్లీ స్క్రీన్ పై కనిపించాలనుకున్నా, బిజీగా మారాలనుకున్నా సపోర్టింగ్ రోల్స్ తోనే సరిపెట్టుకోవాలి తప్పించి మళ్లీ ఒకప్పటిలా హీరోయిన్ పాత్రలే అంటే ఆ అవకాశం రాదు. కానీ చాలామంది మాత్రం రీఎంట్రీ టైమ్ లో కూడా హీరోయిన్ పాత్రలపైనే ఎక్కువ ఫోకస్ చేస్తుంటారు. అయితే ఎంత ఫోకస్ చేసినా వారికి అవకాశాలు తగ్గడమనేది మామూలే. ఒకప్పుడున్న క్రేజ్ ఇప్పుడు రావాలంటే రాదు. ఒకసారి గ్యాప్ వచ్చిందంటే ఆ గ్యాప్ అలానే ఉండిపోతుంది తప్పించి ఆ గ్యాప్ తగ్గిపోయి మళ్లీ బిజీ అవడం చాలా తక్కువ మంది విషయంలోనే జరుగుతుంది. ఇక అసలు విషయానికొస్తే టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ ఒకప్పుడు ఏ స్థాయి స్టార్‌డమ్ ను అందుకున్నారో తెలిసిందే. 2026 లో 1000 కోట్ల తెలుగు సినిమా? అనుకోకుండా కెరీర్లో గ్యాప్ తీసుకున్న కాజల్ పెళ్లి, ప్రెగ్నెన్సీ కారణంతో సిల్వర్ స్క్రీన్ నుంచి కెరీర్లో కాస్త గ్యాప్ తీసుకున్న కాజల్ కు అప్పటికే ఫామ్ తగ్గడంతో రీఎంట్రీ తర్వాత కూడా పెద్దగా అవకాశాలు రాలేదు. ఇంకా చెప్పాలంటే ఒకప్పుడు కమర్షియల్ హీరోయిన్ గా పరిగణించిన కాజల్ కు రీఎంట్రీ తర్వాత అసలు అలాంటి పాత్రలే రాలేదు. ఫలితంగా గత కొన్నేళ్లలో కాజల్ కెరీర్లో ఒక్క సాలిడ్ హిట్ కూడా లేదు. త్రయం.. మాటల్లేవ్ మాట్లాడుకోడాల్లేవ్!? దీంతో సెకండ్ ఇన్నింగ్స్ లో కాజల్ అగర్వాల్ కెరీర్ కష్టాల్లో పడిపోయింది. సీనియర్ హీరోలతో సినిమాలు చేసినా అమ్మడికి మంచి ఆఫర్లు రాలేదు. ప్రస్తుతం బాలీవుడ్ లో నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న రామాయణలో మండోదరి పాత్రలో నటిస్తున్న కాజల్ అగర్వాల్, ఇప్పుడు విశాఖ అనే వెబ్‌సిరీస్ లో ముగ్గురు పిల్లల తల్లి పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. హీరోయిన్ గా సరైన అవకాశాలు రాకనే సెకండ్ ఇన్నింగ్స్ లో కాజల్ ఇలాంటి సపోర్టింగ్ రోల్స్ తో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. మరి ఇలాగైనా కాజల్ బిజీగా మారుతారేమో చూడాలి.



Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com